మన సమగ్ర ప్రజావాణి

RNI NO:TGTEL/25/A5443

తెలుగు డైలీ

MANA SAMAGRA PRAJAVANI TELUGU DAILY



Wanted Reporters

తెలుగు రాష్ట్రాలలో దిగ్విజయంగా నడుపబడుతున్న ప్రజావాణి దిన పత్రిక మరియు మన ప్రజావాణి NEWS TV చానల్ నందు పనిచేయుటకు జిల్లాలు మరియు మండలాల వారీగా

విలేఖరులు కావలెను

( కొత్తవారికి అవకాశం, అనుభవం కల వారికి ప్రాధాన్యత )

Ph:9440032006



| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| రాజన్న సిరిసిల్ల | ఆదివారం | 07.06.2026 | సంపుటి : 01 | సంచిక : 152 | పేజీలు : 12 | వెల : 2/- |
| RAJANNA SIRICILLA | SUNDAY | 07.06.2026 | Volume : 01 | Issue : 152 | Pages : 12 | Cost : 2/- |


# వ్యవసాయాన్ని పండగ చేయడమే మా లక్ష్యం

- అష్టదరిద్రులు అడ్డంపడ్డా అభివృద్ధి ఆగదు
- ఎవరెంత ఏడ్చినా.. ఆర్ఆర్ఆర్ నిర్మిస్తాం
- వరి వేస్తే ఉరి అనే రోజులు పోయాయి
- కాళేశ్వరం లేకున్నా లక్ష టన్నుల ధాన్యం పండింది
- ఇంతకాలం ఎక్కడ నీళ్లున్నా కాళేశ్వరం అంటూ ప్రచారం
- ధాన్యం కొనకుంటే మోడీ సంగతి తేలుస్తాం
- అభివృద్ధి నిరోధకంగా బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు
- కోహెడ పండ్ల మార్కెట్‌కు శంకుస్థాపనలో సిఎం రేవంత్ రెడ్డి



**రంగారెడ్డి,జూన్ 6 :** రంగారెడ్డి జిల్లాలోని కోహెడలో నిర్మించనున్న సమీకృత పండ్ల మార్కెట్ మనకు అంతర్జాతీయస్థాయి గుర్తింపు తీసుకొ స్తుందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. స్థానికంగా పండ్ల మార్కెట్‌తో పాటు ఇంటిగ్రేటెడ్ సబ్‌రిజిస్ట్రార్ కాంప్లెక్స్ కు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భ ంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రసంగించారు. నగరంలోని పండ్ల మార్కెట్‌ను కోహెడకు తరలించిన



ప్పుడు తాత్కాలిక టెంట్లు వేశారు. గాలివాన వచ్చినప్పుడు రైతులకు గాయాలయ్యాయి. ఇంటిగ్రేటెడ్ పండ్ల మార్కెట్ నిర్మిస్తానని నాడు ఎంపీగా ఉన్నప్పుడు హామీ ఇచ్చాను. పండ్లు, కూరగాయలు అన్నీ లభించేలా ఈ మార్కెట్‌ను నిర్మిస్తున్నాం అన్నారు. రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో దారుణమైన పరిస్థితులు ఉన్నాయి. తాగేందుకు నీళ్లు ఉండవు.. కూర్చునేందుకు స్థలం ఉండదు. అందుకే అన్ని మిగతా2లో...

# పశ్చిమాసియా ఘర్షణల నేపథ్యం

## - ఆర్థిక సలహా మండలితో ప్రధాని సమావేశం



**న్యూఢిల్లీ,జూన్ 6 :** పశ్చిమాసియా ఘర్షణల నేపథ్యంలో ప్రధాని నరేంద్రమోదీ కీలక భేటీకి అధ్యక్షత వహించారు. శనివారం పీఎం-ఆర్థిక సలహా మండలితో సమావేశయ్యారు. యుద్ధం ముగింపుపై అనిశ్చితి నెలకొన్న నేపథ్యంలో యుద్ధ ప్రభావాన్ని తగ్గించే చర్యలపై చర్చించినట్లు సమాచారం. ఆర్థికవృద్ధిని బలోపేతం చేయడం, బయటి నుంచి వచ్చే ఒడుదొడుకులను తట్టుకునే మిగతా2లో...

# వర్షాకాలం వస్తోంది జాగ్రత్త

- ముందస్తు చర్యలకు సిద్ధం కండి
- ధాన్యం కొనుగోళ్లు, సిఎం పర్యటనలపై జాగ్రత్తలు
- కలెక్టర్లకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సిఎస్ ఆదేశాలు

**హైదరాబాద్,జూన్ 6 :** తెలంగాణలో వర్షాల హెచ్చ రికల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాని, ముందస్తు చర్యలకు దిగాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా వర్షాల పరిస్థితులు, వరి కొనుగోళ్లు, ముఖ్యమంత్రి జిల్లాల పర్యటనల ఏర్పాట్లపై

మిగతా2లో...






# మలేషియాలో తెలంగాణ ఆవిర్భావ వేడుకలు.. పాల్గొన్న కేటీఆర్

**కౌలాలంపూర్,జూన్ 6:** బీఆర్ఎస్ మలేషియా శాఖ , మలేషియా తెలంగాణ అసోసియేషన్ (మైటా) ఆధ్వర్యంలో నిర్వహించిన తెలంగాణ ఆవిర్భావ వేడుకల్లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొన్నారు. బీఆర్ఎస్ ఎన్ఆర్ఐ గ్లోబల్ కోఆర్డినేటర్ మహేశ్ బిగాలా కౌలాలంపూర్ నగరంలోని ఎంఈసీసీకన్వెన్షన్ సెంటర్‌లో నిర్వహించిన ఈ వేడుకలకు కేటీఆర్‌తోపాటు మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి, ఎమ్మెల్యే కేపీ వివేకానంద, మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ ఇతర నాయకులు మిగతా2లో...

# ప్రభుత్వ భూములను పెద్దలకు దోచిపెడుతున్న రేవంత్

- భూదందాలో సిఎం కుటుంబ సభ్యులు, కాంగ్రెస్ ప్రముఖులు
- తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆరోపణలు



**హైదరాబాద్,జూన్ 6 :** రూ.లక్ష కోట్ల ప్రభుత్వ భూమిని రేవంత్ రెడ్డి సర్కార్ పెద్దలకు అప్పగిస్తోందని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత వ్యాఖ్యానించారు. శనివారం నాడు మీడియాతో మాట్లాడుతూ.. సీఎం కుటుంబ సభ్యులు, ప్రభుత్వ పెద్దలు, కాంగ్రెస్ ఎంపీలు, ఎమ్మెల్యేలు భూదందాలో చురుకుగా ఉన్నారని ఆరోపించారు. అయితే ఈ ప్రభుత్వ భూములను సుప్రీంకోర్టు వరకు వెళ్లి తాము కాపాడుతామని స్పష్టం చేశారు. హైడ్రా..పేదల కాలనీల్లో దాడులు చేసి ఆ భూములను పెద్దలకు అప్పగిస్తోందని మండిపడ్డారు. శ్రీఆదిత్య కంపెనీ రివర్ బెడ్‌పైన ప్రాజెక్టు కడుతోందని.. ఆ కంపెనీ వెనుక ఓ ఎంపీ ఉన్నారన్నారు. శ్రీ ఆదిత్య కంపెనీకి బీఆర్ఎస్ హయాంలోనే పర్మిషన్ ఇచ్చారని.. దాన్ని ముట్టుకునే దమ్ము ప్రభుత్వానికి ఉందా మిగతా2లో...



# సెమీ కండక్టర్ పరిశ్రమల ఏర్పాటుకు అనుకూలం

## మలేషియా ప్రతినిధి బృందంతో మంత్రి శ్రీధర్ బాబు

**హైదరాబాద్,జూన్ 6 :** తెలంగాణలో సెమీ కండక్టర్ పరిశ్రమల ఏర్పాటుకు పూర్తి అనుకూల పరిస్థితులు ఉన్నాయని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. మలేషియా కంపెనీలు తెలంగాణలో భారీగా పెట్టుబడులు పెట్టేలా ముందుకు రావాలని సూచించారు.

మిగతా2లో...

# సింగరేణిలో 26.51 లక్షల టన్నుల బొగ్గు నిల్వలు

- సగటున 50 లక్షల టన్నులు ఉండాల్సింది
- కొన్ని ప్రాజెక్టుల్లో పనులు ఆగిపోవడంతో తగ్గిన ఉత్పత్తి
- సింగరేణి సంస్థ వివరణ



**హైదరాబాద్,జూన్ 6 :** తెలంగాణకు చెందిన సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ ప్రస్తుతం బొగ్గు నిల్వలు, టెండర్ విధానాలు, ఆరోపణలపై వివరణ ఇచ్చింది. ప్రస్తుతం 26.51 లక్షల టన్నుల బొగ్గు మాత్రమే అందుబాటులో ఉందని సంస్థ తెలిపింది. గత 10 సంవత్సరాల్లో ఇదే అత్యల్ప స్థాయి స్టాక్‌గా నమోదు అయినట్లు స్పష్టం చేసింది. 2014-2024 మధ్య సగటు బొగ్గు నిల్వలు సుమారు మిగతా2లో...

# ఇసుక అక్రమ రవాణ నిరోధానికి చర్యలు

- అధికారునుద ఆదేశించిన మంత్రి వివేక్

2లో



# సత్వరంగా మహిళా సమాఖ్య భవన నిర్మాణాలు

## అధికారులను ఆదేశించిన మంత్రి సీతక్క

**హైదరాబాద్,జూన్ 6 :** మహిళా సమాఖ్య భవనాల నిర్మాణాలు వేగవంతం చేయాలని మంత్రి సీతక్క సూచించారు. 8 వేల గ్రామాల్లో మహిళా భవనాల నిర్మాణంపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని ఆదేశించారు. ఇవి మహిళల ఆత్మగౌరవ భవనాలని మంత్రి సీతక్క అభివర్ణించారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, సర్ అధికారులతో మంత్రి సీతక్క శనివారం సచివాలయంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. మహిళా భవనాల నిర్మాణ పురోగతిని రోజూ మిగతా2లో...

## వైట్ కాలర్ జాబ్స్‌కు ప్రత్యామ్నాయం...

# బ్లూకలర్ జాబ్స్

- పరిస్తితులకు అనుగుణంగా యువత్ స్కిల్ అలవర్చుకోవాలి
- జలవనరులను కాపాడేందుకే హైడ్రా ఏర్పాటు
- డ్రగ్స్ నివారణకు ఈగిల్ ఫోర్టస్ ఏర్పాటు: సిఎం రేవంత్ రెడ్డి వెల్లడి




2లో

# నీట్ రీ-ఎగ్జామ్ పేపర్ లీక్ కాలేదు

## - తప్పుడు ప్రచారంపై ఎన్‌టీఏ సీరియస్

వివరాలు 2లో

# వ్యవసాయాన్ని పండగ చేయడమే మా లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

వసతులతో కూడిన ఇంటిగ్రేటెడ్ సబ్‌రిజిస్ట్రార్ ఆఫీసులు నిర్మిస్తున్నాం. అంతర్జాతీయ సదుపాయాలు కల్పించుకుంటేనే.. మనది అంతర్జాతీయ నగరం అవుతుంది. ఎవరెంత ఏడ్చినా.. ఆర్‌ఆర్‌ఆర్ ఆగదు. అభివృద్ధి కూడా ఆగదు. వ్యవసాయం దండగ కాదు.. పండగ అని నిరూపిస్తున్నాం. కాళేశ్వరం కూలేశ్వరం అయినా.. దేశంలోనే అత్యధిక వరి పండిస్తున్నాం. వరి వేస్తే.. ఉరే అని చెప్పిన రోజులు కావు ఇవి. వరి రైతులకు క్వింటాల్‌కు రూ.500 బోనస్ ఇస్తున్నాం అని గుర్తు చేశారు. ఈ సందర్భంగా బీజేపీ, బీఆర్‌ఎస్ పార్టీలపై రేవంత్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అభివృద్ధికి అష్టదరిద్రులు అడ్డం పడుతున్నారని ధ్వజమెత్తారు. కాళ్లలో కట్టెలు పెట్టినా.. మూసీలో పడి దొర్లినా వాళ్లను పట్టించుకోమని విమర్శించారు. అసూయ పడేవాళ్లు, అజీర్ణం చేసుకునేవాళ్లు ఎప్పుడూ ఉంటారని ఎద్దేవా చేశారు. రూ.2,284 కోట్లతో 239 ఎకరాల్లో ఫ్రూట్ మార్కెట్ నిర్మిస్తున్నారు. చుక్కనీరు ఎత్తిపోయకుండా లక్షల మెట్రిక్ టన్నుల పంట పండలేదా? అని ప్రశ్నించారు. రాష్ట్రంలో ఎక్కడ నీళు న్నా కాళేశ్వరం నీళ్లు అనేవారని ఎద్దేవా చేశారు. కాళేశ్వరం కడితే కూలేశ్వరం అయిందని విమర్శించారు. కేసీఆర్ హయాంలో కాళేశ్వరాన్ని రూ.లక్ష కోట్లు వెచ్చిస్తే గోదావరి పాలయ్యాయని మండిపడ్డారు. కేసీఆర్ హయాంలో విధ్వంసం చేస్తే.. మేం వికాసం వైపు నడిపిస్తున్నామని తెలిపారు. బీఆర్‌ఎస్, బీజేపీ నేతలు అసూయ, పగ తమపై చూపండని.. కానీ ప్రజలపై కాదని చెప్పారు. సమస్యలు వస్తే పారిపోమని.. నిలబడి కొట్లాడి పరిష్కరించుకుంటామని అన్నారు. ఫామ్‌హౌస్ కేడీతోనైనా, ఢిల్లీలో మోదీతోనైనా కొట్లాడేందుకు సిద్ధమని వ్యాఖ్యానించారు. చేతకాకపోతే దిగిపొమ్మంటున్నారని.. తాము అల్లాటప్పాగా రాలేదని చెప్పారు. కిషన్‌రెడ్డి, బండి సంజయ్ సంగతి చెబుతామని హెచ్చరించారు. మర్యాద తప్పితే.. పొలిమేరలు కూడా దాటనివ్వమని వార్నింగ్ ఇచ్చారు. మోదీని చూపి భయపెట్టాలనుకుంటే.. ఇక్కడెవరూ భయపడేవారు లేరని చెప్పుకొచ్చారు ఈనెల 15 తర్వాత వడ్లు కొనకపోతే కేంద్రం సంగతి చూస్తామని హెచ్చరించారు. మాకు మాటలే కాదని.. చేతలు కూడా తెలుసునని అన్నారు. కేంద్రం నుంచి నిధులు ఎలా తెచ్చుకోవాలో తమకు తెలుసునని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. హైదరాబాద్ నగరం వేగంగా విస్తరిస్తోందని వ్యాఖ్యానించారు. భూముల ధరలు బాగా పెరిగాయని పేర్కొన్నారు. రియల్ ఎస్టేట్ పెరగడంతో వ్యవసాయం కుంటుపడిందని చెప్పుకొచ్చారు. హైదరాబాద్‌లో 1.34 కోట్ల మంది నివసిస్తున్నారని తెలిపారు. ఒకప్పుడు హైదరాబాద్ చుట్టూ కూరగాయలు పండేవని వెల్లడించారు. గడ్డిఅన్నారం నుంచి ఫ్రూట్ మార్కెట్‌ని ఇక్కడికి తరలించారని ప్రస్తావించారు. రేకుల షెడ్లు వేస్తే.. అవి గాలి దుమారానికి ఎగిరిపోయాయని అన్నారు. అంతర్జాతీయ స్థాయిలో మార్కెట్ నిర్మిస్తామని హామీ ఇచ్చామని చెప్పారు. పండ్ల మార్కెట్ కోసం మనం చేసిన ప్రయత్నాన్ని అడ్డుకోవాలని చూశారని ధ్వజమెత్తారు. అందరి అవసరాలు తీర్చేలా మార్కెట్ నిర్మాణం చేయబోతున్నామని స్పష్టం చేశారు. ఇంటిగ్రేటెడ్ మార్కెట్‌తో ఏటా రూ.8 వేల కోట్ల ఆదాయం వస్తుందని తెలిపారు. మన ప్రాంతంలో రైతులు అన్ని రకాల పండ్లు పండించాలని ఆకాంక్షించారు. ఫార్మా సిటీ వద్దని ఫ్యూచర్ సిటీ నిర్మాణం చేయబోతున్నామని వ్యాఖ్యానించారు. అంతర్జాతీయ స్థాయి కంపెనీలను ఇక్కడికి తీసుకురాబోతున్నామని వివరించారు. కాలుష్యం లేని పరిశ్రమలే ఈ ప్రాంతానికి వస్తాయని వెల్లడించారు. ఫ్యూచర్ సిటీ, మార్కెట్, ఆర్‌ఆర్‌ఆర్ వద్దంటూ అడ్డం పడుతున్నారని చెప్పుకొచ్చారు. వరంగల్ ఎయిర్‌పోర్టు వద్దని అడ్డుకుంటోందని ఆగ్రహించారు. గతంలో కావాలని మనం పోరాడితే.. ఇప్పుడు అష్టదరిద్రులు అడ్డం పడుతున్నారని దుయ్యబట్టారు. అభివృద్ధి చేద్దామంటే అడ్డుపడుతున్నారు.. ధర్నాలు చేస్తున్నారని ఫైర్ అయ్యారు. 2034 వరకు ప్రజాపాలన ఉంటుందని స్పష్టం చేశారు.

# వర్షాకాలం వస్తోంది జాగ్రత్త

(మొదటి పేజీ తరువాయి)

అధికారులకు పలు సూచనలు చేశారు. శనివారం సచివాలయంలో జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు కీలక అంశాలపై దిశానిర్దేశర చేశారు. ఈ సమావేశంలో ఈ సమావేశంలో వర్షాల ప్రభావంపై ప్రత్యేకంగా చర్చించిన సీఎస్, అన్ని జిల్లాల యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. లోతట్టు ప్రాంతాలు, వరద ముప్పు ఉన్న ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని కలెక్టర్లకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. రైతులు తమ ధాన్యాన్ని సులభంగా విక్రయించేలా అవసరమైన సదుపాయాలు కల్పించాలని సూచించారు. పెండింగ్‌లో ఉన్న వరి కొనుగోళ్లను వేగవంతం చేసి, రైతులకు సకాలంలో చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు మార్గనిర్దేశర చేశారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా సమన్వయంతో పనిచేయాలని జిల్లా యంత్రాంగానికి సీఎస్ సూచించారు. వర్షాల పరిస్థితులపై నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. అత్యవసర పరిస్థితులు ఎదురైతే వెంటనే స్పందించేలా అన్ని శాఖలు సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. వర్షాల హెచ్చరికలు, వరి కొనుగోళ్లు, సీఎం పర్యటనల నేపథ్యంలో జిల్లా అధికార యంత్రాంగం మరింత అప్రమత్తంగా పనిచేయాలని సూచించారు. రైతులకు, ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా అన్ని చర్యలు చేపట్టాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జిల్లాల పర్యటనల ఏర్పాట్లపైనా సీఎస్ అధికారులతో చర్చించారు. సీఎం పర్యటనలు విజయవంతంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలని సూచించారు. భద్రతా ఏర్పాట్లు, ప్రజాసభల నిర్వహణ, రవాణా సౌకర్యాలు, వసతి ఏర్పాట్లలో ఎలాంటి లోపాలు ఉండకూడదని స్పష్టం చేశారు.

# వైట్ కాలర్ జాబ్స్‌కు ప్రత్యామ్నాయం...బ్లూకలర్ జాబ్స్

**హైదరాబాద్,జూన్ 6:** ఉపాధి విషయంలో.. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా యువత ప్రత్యామ్నాయాలపై దృష్టి సారించాలని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఆయా రంగాల్లో స్కిల్స్ పెంచుకుంటే అవకాశాలను అందిపుచ్చుకోవచ్చన్నారు. ఏఐ కారణంగా వైట్ కాలర్ జాబ్‌లు పోతున్నాయని అందరూ ఆందోళన చెందుతున్నారు. వైట్ కాలర్ జాబ్‌లకు ప్రత్యామ్నాయం బ్లూ కాలర్ జాబ్స్. యువతరం వాటిపై దృష్టి సారించాలి. అందుకు అవసరమైన స్కిల్స్ పెంచుకోవాలని సీఎం తెలిపారు. జలవనరుల కబ్జాను అడ్డుకునేందుకే హైడ్రాను ఏర్పాటు చేసినట్లు సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. నేడు ఎవరైనా చెరువులు, కుంటల వంటివాటి జోలికి వెళ్లాలంటే భయపడుతున్నారని చెప్పారు. బెంగళూరులో ఓ సదస్సులో పాల్గొన్న సీఎం.. హైడ్రా, ఈగల్ ఫోర్స్‌పై మాట్లాడారు. ధనికులు విలాస భవనాలు, ఫామ్ హౌస్‌ల కోసం చెరువులను ఆక్రమిస్తున్నారు. అంతేకాకుండా తమ భవనాల వ్యర్థాలను చెరువుల్లో కలుపుతున్నారు. ఈ కబ్జాలను అరికట్టేందుకే సీనియర్ ఐపీఎస్ నేతృత్వంలో 3 వేలమందితో హైడ్రా ఏర్పాటు చేశాం. ఇవాళ ఎవరు ఆక్రమణలకు పాల్పడినా.. ఆ కట్టడాలను నేలమట్టం చేస్తున్నాం. డ్రగ్స్ నివారణకు ఏర్పాటు చేసిన ఈగల్ ఫోర్స్ దేశంలోనే ఉత్తమమైనది. హైడ్రా, ఈగల్ ఫోర్స్‌లను దేశమంతా ఆసక్తిగా చూస్తోందన్నారు. తనను మభ్యపెట్టడం అంత ఈజీ కాదని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. పరిపాలనలో కామన్ సెన్స్ అనేదే ముఖ్యమని.. కామన్ సెన్స్‌తో సమస్యలు పరిష్కారం చేసేవే ఎక్కువ అని తెలిపారు. తాను కేసీఆర్ మీడియా పీపుల్స్‌ను కూడా మీడియా సమావేశానికి పిలుస్తానన్నారు. వాళ్ళ మైండ్ సెంట్ ఏంటో తెలుసుకుంటానని చెప్పారు. తనకు వేరే ఏ పని లేదని.. 16 నుంచి 18 గంటలు పని చేస్తానన్నారు. తాను ఫుట్‌బాల్ ఆడతానని.. అందుకే మెస్సీని తీసుకువచ్చినట్లు తెలిపారు. యువతను క్రీడల వైపు మళ్లించాలనేది తన లక్ష్యమని చెప్పారు.

తాను కొద్ది మంది జర్నలిస్ట్‌లతో రాత్రి సమయంలో మాట్లాడతానని, పాలనపై ఫీడ్ బ్యాక్ తీసుకుంటా అన్నారు. తనకు వ్యతిరేకంగా వార్తలు రాసినా చూస్తానని, దాని నుంచి కూడా కొంత సమాచారం వస్తుందన్నారు.

పేదలు చెరువు పరిసరాలు ఆక్రమి ంచుకున్నారు అంటే అర్థం చేసుకుంటానని.. కానీ పెద్ద వాళ్ళు కూడా చెరువులను అక్రమిస్తే ఎట్లా? అని ప్రశ్నించారు. హైడ్రా వచ్చాక.. ఎవరైనా ఇప్పుడు ధైర్యం చేస్తారా అడగండి. చెరువు కబ్జా చేయడానికి ఆలోచన చేస్తారేమో అని నిలదీశారు.

ఓ వైపు క్యాస్టిజం వద్దంటం. మరో వైపు.. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు వేరే హాస్టల్స్ పెడుతుంటామని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. అందుకే యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ పెడు తున్న. అందరూ అందులో చదువుకోవాలి. సుప్రీం కోర్టు ఇచ్చిన ఎస్సీ వర్గీకరణ అమలు చేసింది మేమే. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో అమలు చేయలేదు. ఓబీసీ జనాభా లెక్కలు కూడా లేవు. తెలంగాణలో ఆ లెక్కలు కూడా తేల్చేశాం. వెనకబాటు తనం, ఆర్థిక పరమైన అంశమే కాదు. విద్యా, సామాజిక అంశాలు. మేము పేద విద్యార్థులు చదువుకునే పాఠశాలల్లో బ్రేక్ ఫాస్ట్ కూడా ఏర్పాటు చేస్తున్నాం. మేము పిల్లని ఇంటి నుంచి స్కూల్ వరకు వాహనాలు కూడా ఏర్పాటు చేస్తాం. ఈ ఏడాది ప్రభుత్వం స్కూల్స్‌లో లక్ష మంది విద్యార్థుల సంఖ్య పెరిగింది. ట్రాన్స్పోర్టేషన్, బ్రేక్ఫాస్ట్, ఏర్పాటు చేస్తున్నాం. మా నాన్న రైతు. అందుకే మేము గోచి కడతాం పంచెలు, దోతీలు కూడా కడతాం. మా ఆహార్యం అలాగే ఉంటుంది. ఫ్రెండ్లీ మ్యాచ్ లాగే.. నా పొరుగు రాష్ట్రాలతో ఉంటా. హైడ్రా లాంటి ఆలోచన అన్ని రాష్ట్రాలకు అవసరం లేదు. మెట్రో పాలిటన్ సిటీలకు అవసరం. మహిళా రిజర్వేషన్‌కి మేం హక్కు దారులం. మహిళను రాష్ట్రపతి, ముఖ్యమంత్రులను చేసింది మేమే. సోనియా గాంధీ మహిళలకు రిజర్వేషన్ కోసం ప్రయత్నం చేశారు. మోడీ పొలిటికల్ ఫార్ములా వాడుతున్నారు. మేము నియోజకవర్గాల పెంపు, మహిళా రిజర్వేషన్‌లకు వ్యతిరేకం కాదు. మోడీ చేస్తున్న ఆలోచనకి వ్యతిరేకం. తెలంగాణ, కర్ణాటకలో కూడా బీజేపీ ఎంపీలు గెలిచారు. కానీ కేంద్ర కేబినెట్‌లో ప్రధాన కేంద్ర మంత్రి పదవులు లేవు. ఢిల్లీలో దక్షణాది ఎంపీలు సెకండ్ గ్రేడ్ పీపుల్స్ లాగా చూడొద్దు అంటున్నాం.' అని సీఎం వ్యాఖ్యానించారు.

# ఇసుక అక్రమ రవాణ నిరోధానికి చర్యలు

**• అధికారును**

**ఆదేశించిన మంత్రి వివేక్**



**హైదరాబాద్,జూన్ 6 :** రాష్ట్రంలో అక్రమ ఇసుక తవ్వకాలు, రవాణాపై మంత్రి వివేక్ వెంకటస్వామి సీరియస్ అయ్యారు. అక్రమ ఇసుక రవాణాను అరికట్టేందుకు నిఘా వ్యవస్థ బలోపేతం చేయాలని ఆదేశాలు జారీ చేశారు. లారీల కదలికలపై నిరంతరం పర్యవేక్షించాలని హుకుం జారీ చేశారు. ఇసుక ఆదాయం పెంపుపై టీజీఎండీసీ అధికారులతో మంత్రి వివేక్ వెంకటస్వామి శనివారం సచివాల యంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. ఇసుక నిర్వహణలో పూర్తి పారదర్శకత పాటించాలని దిశానిర్దేశర చేశారు. అలాగే, సాండ్ బజార్ల పనితీరుపై మంత్రి వివేక్ సమీక్షా సమావేశం నిర్వహించారు. కీలక ఖనిజాల అన్వేషణ వేగవంతం చేయాలని ఆదేశించారు. ఖనిజ వనరుల సమర్థ నిర్వహణకు అమలు వ్యవస్థ పటిష్ఠం చేయాలని సూచించారు. అక్రమ మైనింగ్ నియంత్రణ చర్యలను మంత్రికి.. టీజీఎండీసీ అధికారులు వివరించారు. రాష్ట్ర ఖనిజ రంగంలో ఆదాయ వృద్ధిపై ప్రత్యేక దృష్టిపెట్టామని మంత్రి వివేక్ వెంకటస్వామి పేర్కొన్నారు.

# పశ్చిమాసియా ఘర్షణల నేపథ్యం

(మొదటి పేజీ తరువాయి)

సామర్థ్యాన్ని పెంచడం, వ్యాపారాలకు మరింత అనువైన వాతావరణాన్ని కల్పించేలా సంస్కరణలు వేగవంతం చేయడం వంటి అంశాలపై దృష్టిసారించినట్లు తెలుస్తోంది.

# మలేషియాలో తెలంగాణ ఆవిర్భావ వేడుకలు.. పాల్గొన్న కేటీఆర్

(మొదటి పేజీ తరువాయి)

హాజరయ్యారు. కేటీఆర్ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రసంగించారు. అంతకుముందు కేటీఆర్‌కు అక్కడి ప్రవాస తెలంగాణ వాసులు, బీఆర్ఎస్ శ్రేణులు, తెలుగు సంఘాల ప్రతినిధులు ఘన స్వాగతం పలికారు. కేటీఆర్ రాకతో మలేషియాలోని తెలంగాణ సమాజంలో సరికొత్త ఉత్సాహం నెలకొంది.

# ప్రభుత్వ భూములను పెద్దలకు దోచిపెడుతున్న రేవంత్

(మొదటి పేజీ తరువాయి)

అని ప్రశ్నించారు. సీఎం రేవంత్ రెడ్డికి నీళ్లపై అవగాహన లేదని కవిత విమర్శించారు. మహారాష్ట్ర సీఎం అపాయింట్‌మెంట్ ఇవ్వకపోతే ఏపీ సీఎం ఇవ్వరా? అని ప్రశ్నించారు. ఏపీ సీఎంతో మాట్లాడి 200 టీఎంసీల నీళ్లు తెచ్చి ఆ తర్వాత బనకచర్ల గురించి మాట్లాడాలన్నారు. అప్పుడు కేటీఆర్ పాలన నడిచిందని.. ఇప్పుడు కూడా కేటీఆర్ పాలనే నడుస్తోందన్నారు. అప్పుడు కేటీఆర్ అంటే కేసీఆర్, తన్నీరు హరీష్ రావు, రామారావు.. ఇప్పుడు కేటీఆర్ అంటే కొండల్ రెడ్డి, తిరుపతి రెడ్డి, రేవంత్ రెడ్డి అని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్, బీజేపీ పరస్పర సవాళ్లతో ఒరిగేదేమీ లేదని కవిత విమర్శించారు. తెలంగాణ బరాబర్ ప్రజల జాగీరే అని.. పవన్ కల్యాణ్ జాగీర్ కాదని కవిత స్పష్టం చేశారు. ఆంధ్రా విషకోరల నుంచి తెలంగాణను కాపాడుకున్నామన్నారు. ఇక్కడకు వచ్చి రాజకీయం చేస్తామంటే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. పవన్‌కు మద్దతు ఇస్తే నాలుగు ఓట్లు వస్తాయని బీజేపీ భావిస్తోందని.. వచ్చే ఎన్నికల్లో బీజేపీకి ఉన్న 8 సీట్లు పోతాయన్నారు. పవన్ కల్యాణ్ 10 ఎకరాలు శిఖం భూమిని కొనుగోలు చేశారని.. కోడికుంట సర్వే నంబర్ 706లో శిఖం భూమి ఉందన్నారు. రిజిస్ట్రేషన్ సమయంలో అనేక తప్పులు జరిగాయని.. ఆ భూమిని పవన్ తిరిగి ఇచ్చేయాలన్నారు. శిఖం భూమిలో వేసిన కంచెను పవన్ తొలగించాలని కవిత డిమాండ్ చేశారు.

# సెమీ కండక్టర్ పరిశ్రమల ఏర్పాటుకు అనుకూలం

(మొదటి పేజీ తరువాయి)

ప్రపంచ స్థాయి 'సెమీ కండక్టర్ ఎకోసిస్టం' అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా పని చేస్తోందని వెల్లడించారు. హైదరాబాద్‌ను చిప్ డిజైన్, ఎలక్ట్రానిక్స్, అధునాతన సాంకేతిక రంగాల్లో అంతర్జాతీయ కేంద్రంగా తీర్చిదిద్దుతున్నామని పేర్కొన్నారు. సెమీ కండక్టర్, ఏఐ, ఇన్నోవేషన్, లైఫ్ సైన్సెస్, బయోటెక్నాలజీ, ఏరోస్పేస్ వంటి రంగాల్లో అపార అవకాశాలు ఉన్నాయని మంత్రి శ్రీధర్ బాబు వివరించారు. తెలంగాణను 'గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ డెస్టినేషన్'గా మార్చేందుకు అంతర్జాతీయ భాగస్వామ్యాలకు ప్రాధాన్యం ఇస్తున్నామని తెలిపారు. పెనాంగ్‌కు ఉన్న సెమీ కండక్టర్ అసెంబ్లీ, టెస్టింగ్, ప్యాకేజింగ్ అనుభవం తెలంగాణకు ఉపయోగపడు తుందని మంత్రి శ్రీధర్ బాబు అభిప్రాయం వ్యక్తం చేశారు. తెలంగాణ- మలేషియా మధ్య సాంకేతిక, పెట్టుబడి సహకారాన్ని బలోపేతం చేయాలని ఇరుపక్షాలు అంగీకరించాయి. మలేషియా ప్రతినిధి వైబీ జగదీప్ సింగ్ దియో తెలంగాణతో కలిసి పనిచేయడానికి ఆసక్తి వ్యక్తం చేశారు.

# సింగరేణిలో 26.51 లక్షల టన్నుల బొగ్గు నిల్వలు

(మొదటి పేజీ తరువాయి)

సర్టిఫికెట్‌ను తప్పనిసరి చేసినట్లు సింగరేణి స్పష్టం చేసింది. సైట్‌ను ప్రత్యక్షంగా పరిశీలించకుండా కాంట్రాక్టర్లు పనులు ఆలస్యం చేయడం, మధ్యలో నిలిపివేయడం వంటి సమస్యలు ఎదురవుతున్నందున ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొంది. శ్రీరాంపూర్ -2 సహా కొన్ని ప్రాజెక్టుల్లో పనులు మధ్యలో ఆగిపోవడం వల్ల సంస్థకు నష్టం వాటిల్లిందని వివరించింది. ఈ కారణంగా మే 2025 నుంచి సైట్ విజిట్ సర్టిఫికేట్ విధానం అమల్లోకి తీసుకొచ్చినట్లు తెలిపింది. మెడికల్ బోర్డు నియామకాల్లో అక్రమాల ఆరోపణలపై అవినీతి నిరోధక శాఖ విచారణ కొనసాగుతోందని సంస్థ తెలిపింది. ఈ కేసులో ఇప్పటికే ఇద్దరు అరెస్టులు జరిగినట్లు, సంబంధిత అధికారులపై శాఖాపరమైన చర్యలు తీసుకున్నట్లు వెల్లడించింది. అలాగే విజిలెన్స్ విభాగం కూడా అంతర్గత విచారణను కొనసాగిస్తున్నట్లు సింగరేణి యాజమాన్యం పేర్కొంది. మొత్తం వ్యవహారంపై పూర్తి పారదర్శకతతో చర్యలు తీసుకుంటున్నామని సంస్థ స్పష్టం చేసింది.

# సత్వరంగా మహిళా సమాఖ్య భవన నిర్మాణాలు

(మొదటి పేజీ తరువాయి)

పరిశీలిస్తామని తెలిపారు. ఈ నిర్మాణ పనుల్లో నిర్లక్ష్యం సహించ బోమని హెచ్చరించారు. ఎంపీడీవోలు ఈ పనులను సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. నాణ్యత, పురోగతిపై ఇంజినీరింగ్ అధికారులు నిరంతర పర్యవేక్షించాలని దిశానిర్దేశర చేశారు. ఉపాధి హామీ పనుల అమలుపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని సూచించారు. గ్రామీణాభివృద్ధి పనుల్లో లక్ష్యాల సాధించాలని అధికారులకు.. మంత్రి సీతక్క ఆదేశాలు జారీ చేశారు.

# నీట్ రీ-ఎగ్జామ్ పేపర్ లీక్ కాలేదు

**- తప్పుడు ప్రచారంపై ఎన్‌టీఏ సీరియస్**




**న్యూఢిల్లీ,జూన్ 6 :** నీట్-యూజీ 2026 రీ-ఎగ్జామినేషన్ ప్రశ్న పత్రం లీక్ అయిందనీ లేదా అమ్ముడుపోయిందని సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారాన్ని నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ(ఎన్‌టీఏ) శనివారంతోసిపుచ్చింది. ఈ ప్రచారాన్ని అసత్యం, మోసపూరితంగా ఎన్‌టీఏ కొట్టి వేసింది. అలాంటి ప్రచారాన్ని వ్యాప్తి చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎన్‌టీఏ హెచ్చరించింది. నీట్-యూజీ 2026 పునఃపరీక్ష ప్రశ్నపత్రం లీక్ అయిందని, ముందస్తుగా అందుబాటులో ఉందని లేదా అమ్మకం జరిగిందని పేర్కొంటూ వచ్చిన సందేశాలు విద్యార్థులను, తల్లిదండ్రులను తప్పు దోవ పట్టించే లక్ష్యంతో ఉన్నాయని ఎక్స్ పోస్టులో ఎన్‌టీఏ పేర్కొంది. నీట్-యూజీ 2026 రీ-ఎగ్జామినేషన్ జూన్ 21న జరగనున్నది.

# శ్రీశైలం దేవస్థానంలోని ప్రారంభమైన యోగా శిక్షణా కార్యక్రమం

**నంద్యాల జిల్లా శ్రీశైలం జూన్ 6 (ప్రజావాణి)** యోగాంధ్ర కార్యక్రమములో భాగంగా ఈ రోజు ( 06.06.2026) యోగా శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహిం చడం జరిగిందని కార్య నిర్వహణాధికారి శ్రీ యం. శ్రీనివాసరావు తెలిపారు. చంద్రవతి కల్యాణమండపంలో ఈ శిక్షణా కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.రాష్ట్రప్రభుత్వ ఉత్తర్వుల మేరకు ఈనెల 8వ తేదీన ప్రత్యేక యోగా కార్యక్రమం నిర్వహింపబడుతుందన్నారు. ఈ యోగా కార్యక్రమానికి ముందస్తుగా శిక్షణా కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.కాగా 8వ తేదీన జరిగే యోగా ప్రత్యేక కార్యక్రమాన్ని గంగాధర మండపం దగ్గర ప్రత్యేక వేదికను ఏర్పాటు చేయడం జరుగుతోందన్నారు. గంగాధర మండపం నుండి నందిమండపం వరకు ఆయా ఏర్పాట్లు చేయబడుతున్నాయన్నారు. రేపు ( 07.06.2026) కూడా ఈ శిక్షణా కార్యక్రమం కొనసాగుతుందన్నారు. అదేవిధంగా జూన్ 21వ తేదీన జరుపనున్న అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని కూడా నిర్వహించడం జరుగుతోందన్నారు. ఇందుకు ముందస్తుగా జూన్ 20వ తేదీన కూడా చంద్రవతి కల్యాణమండపంలో శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు.ఇంకా వారు మాట్లాడుతూ




యోగా శిక్షణకు మరియు యోగా కార్యక్రమాలకు ఒంగోలుకు చెందిన ప్రముఖ యోగా గురువు యోగాచార్య శ్రీ గంధవళ్ళ బాలసుబ్రహ్మణ్యం మరియు వారి బృందాన్ని ఆహ్వానించడం జరిగింద న్నారు.స్థానికులు మరియు యాత్రికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని యోగా కార్యక్రమములో పాల్గొన్నాలని అన్నారు.కాగా ఈ యోగా శిక్షణా కార్యక్రమములో ముందుగా యోగాచార్య శ్రీ గంధవళ్ళ బాలసుబ్రహ్మణ్యం, ఒంగోలువారు మాట్లాడుతూ యోగాప్రాశస్త్యాన్ని వివరించారు.అనంతరం అందరి చేత ధ్యానం చేయించారు.తరువాత అందరి చేత సూక్ష్మ వ్యాయమాన్ని చేయించడం జరిగింది.ఆ తరువాత ప్రాణాయామాలు చేయించారు.తరువాత పలు యోగాసనాలు చేయించారు. ఈనాటి శిక్షణా కార్యక్రమానికి దేవస్థానం సిబ్బందితో పాటు పలు ప్రాంతాల నుంచి వచ్చిన శివసేవకులు కూడా పాల్గొన్నారు. సుమారు 500 మంది ఈ శిక్షణా కార్యక్రమములో పాల్గొన్నారు.

# పారిగాంలో గ్రామసభ నిర్వహణ



**ప్రజావాణి జూన్ 06:** కొమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (టి) మండలం లోని పారిగాం గ్రామంలో శనివారం గ్రామసభను ఘనంగా నిర్వహించారు. గ్రామ ప్రజల సమస్యలు, గ్రామాభివృద్ధి పనులు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, మౌలిక సదుపాయాల కల్పన, విద్యుత్, తాగునీరు, పారిశుద్ధ్యం, ఉపాధి హామీ పనులు తదితర అంశాలపై ఈ సమావేశం లో విస్తృతంగా చర్చించారు. గ్రామసభకు హాజరైన ఎంపీడీఓ సత్యనారాయణ మాట్లాడుతూ, గ్రామాభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం ఎంతో కీలకమని అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజలు పూర్తి అవగాహన కలిగి వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రామంలో ఉన్న సమస్యలను సంబంధిత శాఖల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఏపీఓ చంద్రయ్య మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా చేపడుతున్న పనులు, వాటి అమలు తీరు, ప్రజలకు కలుగుతున్న ప్రయోజనాల గురించి వివరించారు. గ్రామంలో అభివృద్ధి పనులు మరింత వేగవంతంగా కొనసాగేందుకు ప్రజలు సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా ఎఎస్ఐ చంద్రశేఖర్ మాట్లాడుతూ గ్రామంలో శాంతి భద్రతల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, సైబర్ నేరాలు, మోసాల పట్ల అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. అనుమానాస్పద వ్యక్తులు లేదా సంఘటనల గురించి వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. గ్రామంలో శాంతియుత వాతావరణం నెలకొల్పేందుకు ప్రజలు పోలీసు శాఖకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. విద్యుత్ శాఖ అధికారులు గ్రామంలో విద్యుత్ సరఫరా, నిర్వహణ, విద్యుత్ పొదుపు చర్యలపై ప్రజలకు అవగాహన కల్పించారు. విద్యుత్ అధికారులు మాట్లాడుతూ,విద్యుత్‌కు సంబంధించిన సమస్యలు ఉంటే వెంటనే శాఖ అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. గ్రామ సర్పంచ్ చన్నాపురే రాజక్క మాట్లాడుతూ గ్రామాభివృద్ధి కోసం పంచాయతీ ఆధ్వర్యంలో చేపడుతున్న కార్యక్రమాలను వివరించారు. గ్రామ ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులను ప్రాధాన్యత క్రమంలో చేపడుతున్నట్లు తెలిపారు. గ్రామంలోని ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందేలా కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాజక్క, ఉపసర్పంచ్ శారద, ఆర్ఐ ప్రవీణ్, ఎఎస్ఐ చంద్రశేఖర్, గ్రామ కార్యదర్శి, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువత, రైతులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం గ్రామ ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లగా, వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని అధికారులు హామీ ఇచ్చారు.

# సర్పంచ్ అధ్యక్షతన వేపాలగడ్డ గ్రామంలో గ్రామ సభ నిర్వహణ

- గ్రామ సభను ఉద్దేశించి మాట్లాడిన ఆదివాసి , గిరిజన నాయకుడు మెండి భాస్కర్,..




**బూర్గంపహాడ్ మండలం/ప్రజావాణి/ప్రతినిధి జూన్6** ప్రభుత్వ ఆదేశానుసారం వేపలగడ్డ గ్రామపంచాయతీలో స్థానిక సర్పంచ్ బొల్లి నిరోష అధ్యక్షతన గ్రామసభ నిర్వహించడం జరిగింది. ఈ గ్రామసభను ఉద్దేశించి ఆదివాసి, గిరిజన నాయకుడు మెండి భాస్కర్ మాట్లాడుతూ గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారులు పరిష్కరించాలన్నారు. ప్రధానంగా బీటీ రోడ్డు నిర్మాణం పనులను వెంటనే చేపట్టాలని అన్నారు. ఎన్నికల సమయంలో ప్రభుత్వం,ఆదివాసి,గిరిజనులకు ఇచ్చినటువంటి ప్రతి హామీని నెరవేర్చాలన్నారు. తక్షణమే చేవెళ్ల ౹ా డిక్లరేషన్ ప్రారంభించాలన్నారు. ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఎస్టిలకు ఇచ్చినటువంటి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ హామీని 6 లక్షలకు పెంచాలన్నారు.గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచాలన్నారు. ప్రభుత్వం ఇచ్చినటువంటి 6 గ్యారంటీలను తూచా తప్పకుండా అమలు చేయాలన్నారు. ప్రభుత్వం ఆసరా పెన్షన్ పథకం ద్వారా వికలాంగులకు 6000 మరియు వృద్ధులకు4000 రూపాయల పెన్షన్ భృతిని ఎన్నికల సమయంలో ఇచ్చిన హామని నిలబెట్టుకోవాలన్నారు. రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలన్నారు. సకాలంలో రైతు ఎకౌంట్లో బోనస్ డబ్బులు పడే విధంగా చూడాలన్నారు. ప్రభుత్వం ప్రకటించిన మహాలక్ష్మి పథకం ద్వారా ప్రతి ఒక మహిళకు 2500 ఇవాళ అన్నారు. మహాలక్ష్మి పథకంద్వారా మహిళ్లకు బకాయి పడ్డ ప్రతి మహిళకు 75 వేల రూపాయలు తక్షణమే చెల్లించాలన్నారు. తులం బంగారం పథకం తక్షణమే అమలు చేయాలన్నారు. గిరిజనుల ప్రధాన సమస్య అయిన పోడు భూమికి పట్టాలు మంజూరు చేసి శాశ్వత పరిష్కారం చూపాలన్నారు. రైతుబంధు పథకాన్ని తూచా తప్పకుండా అమలు చేయాలన్నారు. ఆదివాసి గిరిజనులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలన్నారు. ప్రభుత్వం గిరిజనులకు ఇస్తున్న పథకాలను ప్రత్యక్షంగా అందే విధంగా చూడాలనారు. స్వాతంత్రం వచ్చి 78 సంవత్సరాలు అయినా కూడా గిరిజనులకు దక్కాల్సిన ఫలాలు దక్కట్లేదు అన్నారు. గిరిజనులను అడ్డుపెట్టుకొని బినామీలే రాజ్యమేలుతున్నారన్నారు. స్థానికంగా ఉన్న ఢీూా, భద్రాద్రి పవర్ ప్లాంట్, హెవీ వాటర్ ప్లాంట్ పరిశ్రమల నందు గిరిజనులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బొల్లి నిరోషా, ఉప సర్పంచ్ బుర్ర రాములమ్మ,ఆదివాసి గిరిజన యువ నాయకుడు మెండి భాస్కర్, వార్డు మెంబర్లు మడకం ప్రేమ్ కుమార్, తాటి సరోజినీ, వరస వరలక్ష్మి, కాక శ్రీనివాస్,కుంజ పార్వతమ్మ వేపలగడ్డ గ్రామపంచాయతీ ప్రజలు పాల్గొన్నారు

# తెలంగాణ అమరవీరుడు గుండా నాగరాజుకు ఘన నివాళి



**మంథని నియోజక వర్గం, జూన్ 6, ప్రజావాణి:** మంథని పట్టణానికి చెందిన తెలంగాణ అమరవీరుడు గుండా నాగరాజు 13వ వర్ధంతిని శనివారం బంధుమిత్రులు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మంథని పట్టణంలోని బస్టాండ్ ఎదురుగా గల గుండా నాగరాజు విగ్రహానికి మంథని పట్టణ ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు నల్మాసు ప్రభాకర్ ఆధ్వర్యంలో పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకుడు బెజ్జంకి డిగంబర్,మంథని పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కౌన్సిలర్ ఎల్లంకి వంశీ ,పిఏసిఎస్ డైరెక్టర్ రావికంటి సతీష్, ఓల్లాల అశోక్ లతోపాటు ఆర్యవైశ్య సంఘం పెద్దలు పాల్గొన్నారు.

# ఆరో వార్డు సమస్యలపై మున్సిపల్ చైర్మన్ మొలుగు దిలీప్ కు వినతిపత్రం అందజేసిన

- కాలనీవాసి న్యాయవాది ఏఐఎఫ్‌బీ పార్టీ యూత్ కన్వీనర్ గూడెపు వంశీకృష్ణ



**జమ్మికుంట జూన్ 6( ప్రజావాణి)** స్థానిక జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని ఆరో వార్డులో నిర్వహించిన పట్టణ ప్రగతిప్రజాపాలన కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్‌కు కాలనీవాసి న్యాయవాది ఏఐఎఫ్‌బీ పార్టీ యూత్ కన్వీనర్ గూడెపు వంశీకృష్ణ పలు సమస్యలపై వినతిపత్రాన్ని అందజేశారు.వినతిపత్రంలో ప్రధానంగా రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని హౌసింగ్ బోర్డు ప్రాంతంలోని వరద కాలువల ప్రధాన కూడళ్ల వద్ద జాలి గ్రిల్స్ ఏర్పాటు చేయాలని కోరారు దీంతో ప్లాస్టిక్ ఇతర వ్యర్థాలు కాలువల్లో చేరి నీటి ప్రవాహానికి ఆటంకం కలగకుండా నివారించవచ్చని తెలిపారుఅలాగే కాలనీలో నూతనంగా నిర్మించిన యోగా పార్కును వెంటనే ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని దానికి ఆనుకుని ఉన్న చేతిపంపును పునరుద్ధరించాలని విజ్ఞప్తి చేశారు ఆరో వార్డులో ఉన్న ఓపెన్ జిమ్‌ను 2020లో నిర్మించిన పార్కులోకి మార్చి ప్రజలు పూర్తిస్థాయిలో వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని కోరారుఓపెన్ జిమ్ సమీపంలో చెత్తతో నిండిన ఖాళీ స్థలాన్ని వెంటనే శుభ్రపరిచి, ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు చేపట్టాలని సూచించారు. అలాగే ఎటువంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా ఏర్పాటు చేసిన స్పీడ్ బ్రేకర్లను తొలగించాలని విన్నవించారు.వినతిపత్రాన్ని పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ సమస్యలపై సానుకూలంగా స్పందించి, కౌన్సిల్ సమావేశంలో చర్చించి తగిన నిర్ణయం తీసుకుంటామని హామీఇచ్చారుఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ శ్రీపతి స్వర్ణలతా నరేష్, ఏఐఎఫ్‌బీ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ జీయా ఉల్ అలీ, మున్సిపల్ సిబ్బంది, ఆరోగ్య శాఖ సిబ్బంది, అంగన్‌వాడీ టీచర్, బీజేపీ నాయకుడు మహమ్మద్ నసీరుద్దీన్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# 20వ వార్డులో వివేకానంద యూత్ ఆధ్వర్యంలో పట్లోళ్ల సురోత్తం రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా





**మన సమగ్ర ప్రజావాణి జూన్ 06 సంగారెడ్డి జిల్లా ప్రతినిధి :** అందోల్ జోగిపేట్ 20 వార్డులో పట్లోళ్ల సురోత్తం రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా యూత్ సభ్యులు నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆయనకు పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.కేక్ కట్ చేసి వేడుకలు జరిపిన అనంతరం ఆయనకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సోమిరెడ్డి కృష్ణారెడ్డి, పట్లోళ్ల ప్రవీణ్ కోరబోయిన నాగరాజు, కొషికే శేఖర్, శివకుమార్, శ్రీను తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# తాగునీటి సమస్యల పరిష్కారానికి మున్సిపాలిటీ చర్యలు

- షాద్ నగర్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్
- ఇంద్రానగర్ కాలనీలో బోర్‌మోటార్ ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్



**షాద్‌నగర్ ప్రజావాణి జూన్ 06 :** పట్టణంలోని 26వ వార్డు ఇంద్రానగర్ కాలనీలో స్థానిక ప్రజల తాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకొని కొత్తగా ఏర్పాటు చేసిన బోర్‌మోటార్‌ను మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్ ప్రారంభించారు. సాయి రాజా టాకీస్ సమీపంలో ఏర్పాటు చేసిన ఈ బోర్‌మోటార్‌ను శనివారం ఆయన చేతుల మీదుగా ప్రారంభించి ప్రజలకు అంకితం చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్ మాట్లాడుతూ, వేసవి కాలంలో ప్రజలకు తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా మున్సిపాలిటీ ప్రత్యేక చర్యలు చేపడుతోందని తెలిపారు పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో నీటి సరఫరా సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి అవసరమైన మౌలిక వసతులను మెరుగుపరుస్తున్నామని చెప్పారు. ఇంద్రానగర్ కాలనీలో ఏర్పాటు చేసిన ఈ కొత్త బోర్‌మోటార్ ద్వారా స్థానికులకు తాగునీటి సరఫరా మరింత మెరుగుపడనుందని అధికారులు తెలిపారు. ప్రజలకు నిరంతరాయంగా పరిశుభ్రమైన తాగునీరు అందించేందుకు మున్సిపాలిటీ కట్టుబడి పనిచేస్తోందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ ఎస్పీ శివ, నాగమణి,బొట్టురాజు,దాసు,ప్రకాష్,జాను,నగేష్, రామచంద్రయ్య, జ్యోతి, మున్సిపల్ సిబ్బంది, కాలనీ వాసులు పాల్గొన్నారు..

# ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం పరకాల -- సాధనపల్లి రూట్ లో వెళ్ళే బస్సు సర్వీసు ప్రారంభోత్సవం కార్యక్రమంలో ఎమ్మెల్యే జి.ఎస్.ఆర్



**ప్రజావాణి శాయంపేట :** పరకాల డిపోకు చెందిన ఆర్.టి.సి బస్సును పరకాల నుండి సాధనపల్లి వయా మందారిపేట, శాయంపేట,ప్రగతి సింగారం, నూర్జహాన్ పల్లి,కాట్రపల్లి మీదుగా నడిచే కొత్త బస్సు సర్వీసును డిపో మేనేజర్‌తో కలిసి జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ,గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని అన్నారు.మందారిపేట,శాయంపేట, ప్రగతి సింగారం,నూర్జహాన్ పల్లి, కాట్రపల్లి,సాధనపల్లి గ్రామాల ప్రజలు చాలా కాలంగా బస్సు సౌకర్యం కోసం ఎదురుచూస్తున్నారని,వారి విజ్ఞప్తి మేరకు ఈ బస్సు సర్వీసును అందుబాటులోకి తీసుకువచ్చినట్లు తెలిపారు.ఈ బస్సు సర్వీసు ప్రారంభం ద్వారా విద్యార్థులు,ఉద్యోగులు, రైతులు,వ్యాపారులు మరియు సాధారణ ప్రయాణికులకు రవాణా సౌకర్యం మరింత సులభతరం అవుతుందని పేర్కొన్నారు.గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి రోడ్లు,తాగునీరు, విద్యుత్‌తో పాటు రవాణా సదుపాయాలు కూడా కీలకమని, ప్రజల అవసరాలకు అనుగుణంగా మరిన్ని సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, ఆర్.టి.సి అధికారులు,స్థానిక ప్రజాప్రతినిధులు,గ్రామ నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ జెండా గద్దెకు పలు గ్రామాల్లోముగ్గు పోయడం జరిగినది

- మహిళా కో కన్వీనర్ బుద్ధుల వాణి మాదిగ



**జమ్మికుంట జూన్ 6 (ప్రజావాణి)** మందకృష్ణమాదిగఆదేశానుసారము గో టు విలేజ్ కార్యక్రమంలో వల్లంపాడ్ గ్రామంలో కరీంనగర్ రూరల్ మండలం మాదిగ కుల బాంధవులతో సమావేశ ఏర్పాటు చేసుకొని ఏబిసిడి వర్గీకరణ అయిన తర్వాత విద్యార్థులు అన్ని నోటిఫికేషన్లు పడ్డ తర్వాత ఉద్యోగాల వైపుచదువు వైపు దృష్టి సారించాలని చదువుకుంటేనే మాదిగల అభివృద్ధి సాధించవచ్చని సమావేశంలో కరీంనగర్ జిల్లా అధికార ప్రతినిధి ఎంఎస్పి ఎమ్మార్పీఎస్ దండు అంజయ్య మాదిగ మాట్లాడడం జరిగినది అదేవిధంగా గ్రామంలో జెండాగతే నిర్మాణం జెండా కదే నిర్మాణంలో భాగంగా ముగ్గు పోయడం జరిగినది మహిళా కో కన్వీనర్ బుద్ధుల వాణి మాదిగ పాల్గొని మహిళలు అన్ని విధాలుగా రాణించాలని కోరడం జరిగినది ఎమ్మార్పీఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా జరుపుకోవాలని పిలుపునియ్యడము జరిగినది జై మాదిగ జై మంద కృష్ణ మాదిగ ఇట్టి కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు రాజశేఖర్ రవి నరేష్ వాడ పెద్దలు యువకులు పాల్గొన్నారు

# ఫరూఖ్‌నగర్ మండలంలో ప్రీ-ప్రైమరీ తరగతులకు సిబ్బంది నియామకం

**ఫరూఖ్‌నగర్, జూన్ 6(మన ప్రజా వాణి ):** ఫరూఖ్‌నగర్ మండలంలోని పీఎస్ వెలిజర్లతో పాటు షాద్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలోని పీఎస్ రాంనగర్ కాలనీ, పీఎస్ క్రిస్టియన్ కాలనీ, పీఎస్ ఆర్టీసీ కాలనీ మరియు పీఎస్ వెంకటేశ్వర కాలనీ ప్రాథమిక పాఠశాలల్లో 2026–27 విద్యా సంవత్సరంనుంచి ప్రీ–ప్రైమరీ తరగతులు మంజూరు చేయబడినట్లు మండల విద్యాధికారి మనోహర్ తెలిపారు.ప్రీ–ప్రైమరీ తరగతుల నిర్వహణ కోసం ఇన్‌స్ట్రక్టర్ (అర్హత: ఇంటర్మీడియట్) మరియు ఆయా (అర్హత: 7వ తరగతి) పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు వెల్లడించారు. ఆసక్తి గల అభ్యర్థులు మండల విద్యా వనరుల కేంద్రం (ఎంఆర్సీ) ఫరూఖ్‌నగర్‌లో ఈ నెల 10వ తేదీ బుధవారం సాయంత్రం వరకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఆదివారం సెలవు దినంగా పరిగణించబడుతుందని పేర్కొన్నారు.టీచర్ ట్రైనింగ్ (డీఎల్ఎడ్/డీఈడ్) వంటి ఉన్నత విద్యార్హతలు కలిగిన అభ్యర్థులకు, అలాగే స్థానిక అభ్యర్థులకు ప్రాధాన్యత ఇవ్వబడుతుందని తెలిపారు. అర్హత కలిగిన అభ్యర్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.మరిన్ని వివరాల కోసం ఎంఆర్సీ ఫరూఖ్‌నగర్ కార్యాలయాన్ని 9603554546 నంబర్‌లో సంప్రదించవచ్చని తెలిపారు.

# కోహెడ రైతు మహోత్సవానికి భారీ ఏర్పాట్లు

- ఫారూక్‌నగర్ మండల రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపు

**ఫరూఖ్ నగర్, జూన్ 6:(మన ప్రజావాణి ):** రంగారెడ్డి జిల్లా అబ్దులాపుర్మెట్ మండలంలోని కోహెడ గ్రామంలో శనివారం నిర్వహించనున్న చారిత్రాత్మక రైతు మహోత్సవ కార్యక్రమానికి భారీ ఏర్పాట్లు చేసినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు, ప్రజాప్రతినిధులు, సర్పంచులు, వ్యవసాయ రంగానికి చెందిన ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు. తెలంగాణ వ్యవసాయ రంగ అభివృద్ధికి నాంది పలికే ఈ మహోత్సవంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా సుమారు 239 ఎకరాల విస్తీర్ణంలో రూ.3,300 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న దేశంలోనే అతిపెద్ద అంతర్జాతీయ సమీకృత పండ్లు, కూరగాయల మార్కెట్ నిర్మాణ పనులకు భూమిపూజ, శంకుస్థాపన కార్యక్రమాలు నిర్వహించనున్నారు.ఈ మార్కెట్ నిర్మాణం ద్వారా రైతులకు మెరుగైన మార్కెటింగ్ సౌకర్యాలు, నిల్వ వసతులు, ఎగుమతి అవకాశాలు కల్పించబడతాయని అధికారులు పేర్కొన్నారు. కార్యక్రమానికి ఫారూక్‌నగర్ మండలం నుంచి రైతులను తరలించేందుకు 15 ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఆయా రూట్లకు మండల స్థాయి అధికారులు రూట్ అధికారులుగా బాధ్యతలు నిర్వహించనున్నారని వెల్లడించారు. ఫారూక్‌నగర్ మండలంలోని గౌరవ సర్పంచులు, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, రైతు సోదర సోదరీమణులు ఈ కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని ఎంపీడీఓ మరియు మండల వ్యవసాయ అధికారి విజ్ఞప్తి చేశారు.

# గ్రామపంచాయతీ సిబ్బంది కుటుంబానికి పాలకవర్గం ఆర్థిక సహాయం



**ప్రజావాణి శాయంపేట :** మండలం పత్తిపాక గ్రామంలో గ్రామ పంచాయతీ సిబ్బంది దై నంపెల్లి రజనీకర్ కూతురు పల్లవి ఇటీవల అకాల మరణం చెందగా బాధలో ఉన్న కుటుంబానికి పాలకవర్గం అండగా నిలిచింది మృతురాలి కుటుంబానికి మనోధర్యం కల్పించేందుకు గ్రామపంచాయతీ పాలకవర్గం తరపున 10,000 ఆర్థిక సహాయం అందజేశారు ఈ సందర్భంగా సర్పంచ్ గజ్జి ఐలయ్య మాట్లాడుతూ సిబ్బంది కుటుంబంలో జరిగిన ఈ విషాదం మనందరినీ కలిచి వేసింది గ్రామపంచాయతీ పాలకవర్గం ఎల్లవేళల వారి కుటుంబానికి అండగా ఉంటుందని తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి రాజారామ్ ఉప సర్పంచ్ తుడుం రాజు వార్డ్ సభ్యులు ప్రతాప్, ప్రమీల, రాజు, లక్ష్మి, మహేందర్, రమేష్, హారతి, పద్మ, స్వప్న, ప్రవీణ్ కుమార్, స్రవంతి, చిట్టి రెడ్డి జంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ సమీకృత పండ్ల మార్కెట్ ప్రారంభోత్సవానికి తరలిన

- జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం ఆధ్వర్యంలో కోహెడలో ఏర్పాటు చేసిన పండ్ల మార్కెట్




**జమ్మికుంట జూన్ 06 (ప్రజావాణి):** కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం ఆధ్వర్యంలో కోహెడలో ఏర్పాటు చేసిన అంతర్జాతీయ సమీకృత పండ్ల మార్కెట్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి భారీ సంఖ్యలో మార్కెట్ కమిటీ ప్రతినిధులు పాలకవర్గ సభ్యులు బయలుదేరారురాష్ట్ర వ్యవసాయ, ఉద్యానవన రంగాల అభివృద్ధికి దోహదపడేలా సుమారు రూ.500 కోట్ల వ్యయంతో నిర్మించిన ఈ అంతర్జాతీయ సమీకృత పండ్ల మార్కెట్‌ను తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించనున్న నేపథ్యంలో జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రత్యేకంగా పాల్గొనడం విశేషంఈ సందర్భంగా చైర్‌పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం మాట్లాడుతూ రైతులు పండించే పండ్లకు మెరుగైన మార్కెటింగ్ అవకాశాలు కల్పించడం నిల్వ, రవాణా ఎగుమతి సౌకర్యాలను ఒకే వేదికపై అందుబాటులోకి తీసుకురావడం ఈ మార్కెట్ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు రైతులకు గిట్టుబాటు ధరలు లభించడంతో పాటు వ్యవసాయ ఉత్పత్తుల విలువ పెరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారుఈ కార్యక్రమానికి జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి, పాలకవర్గ సభ్యులు, మార్కెట్ కమిటీ అధికారులు, రైతు ప్రతినిధులు ప్రజాప్రతినిధులు పార్టీ నాయకులు హాజరయ్యారు.

# చేగుంట మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు బి.కొండాపూర్ గ్రామ సర్పంచ్ రంగయ్య గారి రాజిరెడ్డి

- గ్రామ ప్రజలతో కలిసి గ్రామ సభ నిర్వహించిన చేగుంట మండల సర్పంచ్ల ఫోరమ్ అధ్యక్షుడు,బి.కొండాపూర్ సర్పంచ్ రంగయ్యగారి రామకృష్ణారెడ్డి (రాజిరెడ్డి)



**ప్రజావాణి దుబ్బాక నియోజకవర్గం** చేగుంట మండలంలోని బి.కొండాపూర్ గ్రామ ప్రజలతో కలిసి గ్రామ సభను నిర్వహించారు.ఈ సందర్భంగా రైతులకు పంటల సాగులో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పంటల దిగుబడిని పెంచేందుకు అనుసరించాల్సిన విధానాలపై అవగాహన కల్పించారు. అలాగే తడి చెత్త,పొడి చెత్తను వేర్వేరుగా సేకరించడం వల్ల గ్రామ పరిశుభ్రత మెరుగుపడుతుందని వివరించారు .మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల జరిగే ప్రమాదాలు, ప్రాణనష్టం మరియు కుటుంబాలపై పడే ప్రభావాల గురించి ప్రజలకు అవగాహన కల్పిస్తూ ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. గ్రామాభివృద్ధి మరియు ప్రజల సంక్షేమం కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని అన్నారు.అందులో భాగంగా మన చేగుంట మండలం పోలీస్ స్టేషన్ కానిస్టేబుల్ అయిన రాజు గారు,'రాజూ రేణుక గారు,గ్రామ పంచాయతీ సెక్రటరీ కల్పన,ఫీల్డ్ అసిస్టెంట్ ప్రశాంత్ గారు పాల్గొని గ్రామ సభను విజయవంతం చేశారు.

# ఫరూక్‌నగర్‌లో అడ్వాన్స్ బ్యూటీషియన్ కోర్స్‌కు మున్సిపల్ కమిషనర్ సునీత ప్రశంసలు

**షాద్ నగర్ ప్రజా వాణి జూన్ 06:** తెలంగాణ రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కోత్వాల్ ఆధ్వర్యంలో, తెలంగాణ ప్రభుత్వ సహకారంతో ఆమోదించబడిన సెల్ఫ్ ఎంప్లాయ్మెంట్ అడ్వాన్స్ బ్యూటీషియన్ కోర్స్ షాద్ నగర్ మున్సిపల్ లో ఉన్న ఫరూక్‌నగర్‌లో గత మూడు నెలలుగా విజయవంతంగా కొనసాగుతోంది. షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చొరవతో ప్రారంభమైన ఈ శిక్షణ కార్యక్రమం ఫెమినా మహిళా సేవా మండలి అధ్యక్షురాలు ఆలియా సుల్తానా ఆధ్వర్యంలో ఫరూక్‌నగర్ మైనార్టీ కమ్యూనిటీ హాల్‌లో నిర్వహిస్తున్నారు. ఈ కోర్స్‌లో 30 మంది యువతీయులు శిక్షణ పొందుతున్నారు. ఈ సందర్భంగా షాద్‌నగర్ మున్సిపల్ కమిషనర్ వి. సునీత శిక్షణ కేంద్రాన్ని సందర్శించి, విద్యార్థినులు నేర్చుకున్న నైపుణ్యాలు, వారు నిర్వహించిన ప్రాక్టికల్ పనులు, హెయిర్ స్టైలింగ్ నమూనాలను పరిశీలించి అభినందించారు. విద్యార్థినులతో మాట్లాడిన కమిషనర్ సునీత మాట్లాడుతూ, ప్రస్తుతం బ్యూటీషియన్ రంగానికి మంచి డిమాండ్ ఉందని, ఈ రంగంలో స్వయం ఉపాధి అవకాశాలు విస్తృతంగా ఉన్నాయని తెలిపారు. శిక్షణను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా స్వావలంబన సాధించాలని




సూచించారు. నైపుణ్యాభివృద్ధితో పాటు ఉన్నత విద్యకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలని ఆమె పేర్కొన్నారు. ఉర్దూ మీడియం ప్రభుత్వ కళాశాలల్లో సీట్లు ఖాళీగా ఉన్నాయని, పదో తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థినులు పై చదువులు కొనసాగించి తమ కాళ్లపై తాము నిలబడాలని ప్రోత్సహించారు. అలాగే ఫెమినా మహిళా సేవా మండలి అధ్యక్షురాలు ఆలియా సుల్తానాను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. “గత 15 సంవత్సరాలుగా ఆలియా సుల్తానా సమాజం కోసం, ముఖ్యంగా మహిళల అభివృద్ధి కోసం ఎలాంటి ప్రతిఫలం ఆశించకుండా సేవలు అందిస్తున్నారు. మీరు కూడా ఆమెను స్ఫూర్తిగా తీసుకుని సమాజానికి మీ వంతు సహాయం అందించే దిశగా ముందుకు సాగాలి” అని కమిషనర్ సునీత అన్నారు.తన జీవితాన్ని ఉదాహరణగా చూపిస్తూ, నేను కూడా మీలో ఒకదాన్నే. నేడు షాద్‌నగర్ మున్సిపల్ కమిషనర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నాను. మీరు కూడా నైపుణ్య కోర్సులతో పాటు ఉన్నత విద్యను అభ్యసించి మంచి ఉద్యోగాలు సాధించాలి. సమాజ అభివృద్ధికి మన వంతు సేవ అందించాలి అని విద్యార్థినులకు ప్రేరణాత్మక సందేశం ఇచ్చారు. ఈ సందర్భంగా నిర్వాహకులు, శిక్షణ పొందుతున్న యువతీయులు తెలంగాణ ప్రభుత్వం, తెలంగాణ రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్, చైర్మన్ ఒబేదుల్లా కోత్వాల్, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

# గ్రామాభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

- గ్రామసభల ద్వారా ప్రజా సమస్యలకు పరిష్కారం :ఎమ్మెల్యే జారె

**దమ్మపేట,ప్రజావాణి న్యూస్ జూన్ 06:** అశ్వారావుపేట నియోజకవర్గ పరిధిలోని దమ్మపేట మండలం లింగాలపల్లి జమేదారుబంజర దమ్మపేట గ్రామపంచాయతీ కార్యాలయాలలో తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న గ్రామసభల్లో అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పాల్గొన్నారు.గ్రామాల సమగ్ర అభివృద్ధి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా విడతల వారీగా నిర్వహిస్తున్న ఈ గ్రామసభలు ప్రజాపాలనకు అద్దం పడుతున్నాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఈ సందర్భంగా ప్రభుత్వం నిర్దేశించిన ఏడు ముఖ్య అంశాలపై గ్రామస్థులతో ప్రత్యక్షంగా చర్చించి వారి సమస్యలు సూచనలు అవసరాలను తెలుసుకున్నారు.త్రాగునీటి సరఫర, వర్షాకాల సన్నద్ధత ఘనవ్యర్థాల నిర్వహణ జలసంరక్షణ మొక్కల పెంపకం వనసంరక్షణ ఓటర్లజాబితా ప్రత్యేక సమగ్ర సవరణ వరదలు మరియు విపత్తుల నిర్వహణ వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు.గ్రామాల్లో తలెత్తుతున్న సమస్యలను వెంటనే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కార చర్యలు





చేపట్టాలని పరిష్కారం కావలసిన ప్రధాన సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి నిధులు పరిపాలనా అనుమతులు సాధించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ప్రజల భాగస్వామ్యంతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమవుతుందని ప్రతి గ్రామసభను ప్రజలు సద్వినియోగం చేసుకుని తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావాలని ఆయన పిలుపునిచ్చారు. గ్రామసభలు కేవలం సమావేశాలు కాకుండా గ్రామాల భవిష్యత్ అభివృద్ధికి మార్గదర్శక వేదికలుగా నిలవాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రవీందర్ రెడ్డి, స్థానిక సర్పంచ్ పగడాల రమాదేవి, ఈశ్వరప్రగడ నాగభూషణం, ఉప సర్పంచ్ ఆంగోత్ శ్రీనివాసరావు, టౌన్ అధ్యక్షులు చిన్నశెట్టి చిట్టిబాబు,ఎలక్ట్రికల్ ఏఈ రవికిరణ్,ఇరిగేషన్ ఏఈ కృష్ణ,ఆర్డబ్ల్యూఎస్ ఏఈ సురేంద్ర, అగ్రికల్చర్ ఏఓ చంద్రశేఖర్, పంచాయతీరాజ్ ఏఈ జుంకీలాల్, వార్డుసభ్యులు ప్రజాప్రతినిధులు వివిధ శాఖల అధికారులు గ్రామపెద్దలు మహిళలు యువత గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ఇంటి వద్దకే వెళ్లి సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి







**జమ్మికుంట జూన్ 6 ( ప్రజావాణి):** హుజురాబాద్ నియోజకవర్గ ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి హుజురాబాద్ మండలశీ లబ్ధిదారుల ఇండ్లకు నేరుగా సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారుఈ సందర్భంగా హుజురాబాద్ మండలంలోని కాట్రపల్లి పెద్దపాపయ్యపల్లి కందుగుల ధర్మరాజుపల్లి జూపాక చెల్పూర్ రంగాపూర్ పోతిరెడ్డిపేట గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు సి ఎం ఆర్ ఎఫ్.చెక్కులను పంపిణీ చేశారుఈ సందర్భంగా ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ ఆపద సమయంలో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద మధ్యతరగతి కుటుంబాలకు సీఎంఆర్ ఎఫ్ ఎంతో అండగా నిలుస్తోందని అన్నారు. ప్రజలకు అవసరమైన ప్రతి సంక్షేమ పథకం అందేలా నిరంతరం కృషి చేస్తున్నామని, నియోజకవర్గ ప్రజల సంక్షేమం కోసం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని పేర్కొన్నారులబ్ధిదారులు తమకు ఆర్థిక సహాయం అందించినందుకు ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారుఈ కార్యక్రమంలో మాజీ ఎస్సీ కార్పొరేషన్ బండ శ్రీనివాస్ పిఏసిఎస్ చెర్మన్ కొండల్ రెడ్డి మాజీ ఎంపీపీ సురేందర్ రెడ్డి పార్టీ నాయకులుసర్పంచ్ ప్రజాప్రతినిధులు కార్యకర్తలు గ్రామస్థులు పాల్గొన్నారు

# గో టు విలేజ్ మాదిగ పల్లెలకు తరలండి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

- పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఇచ్చిన 40 రోజుల కార్యాచరణను అమలు చేయాలని పిలుపు
- ఎంఎస్పీ జిల్లా అధ్యక్షుడు తునికి వసంత్ మాదిగ

**జమ్మికుంట జూన్ 6(ప్రజావాణి)** పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు చేపట్టిన గో టు విలేజ్ మాదిగ పల్లెలకు తరలండ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంఎస్పీ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు తునికి వసంత్ మాదిగ పిలుపునిచ్చారు హుజురాబాద్ మండలం సిర్సపల్లి గ్రామంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎస్సీల వర్గీకరణ కోసం పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో మూడు దశాబ్దాల



పాటు సాగిన ఉద్యమ ఫలితంగా వర్గీకరణ సాధ్యమైందన్నారు. ఆ ఫలాలను మాదిగ జాతి యువత అందిపుచ్చుకునేలా వారిలో చైతన్యం తీసుకురావడం అవసరమని పేర్కొన్నారుఈ నెల 25 నుంచి జూలై 5 వరకు నిర్వహించనున్న గో టు విలేజ్ మాదిగ పల్లెలకు తరలండి కార్యక్రమంలో ఎంఆర్పీఎస్ ఎంఎస్పీ అనుబంధ సంఘాల నాయకులు గ్రామాల్లోకి వెళ్లి యువతను చైతన్యపరచాలని కోరారుఅలాగే గ్రామ స్థాయిలో నూతన కమిటీల నిర్మాణం చేపట్టాలని కమిటీలు లేని గ్రామాల్లో ఎంఆర్పీఎస్, ఎంఎస్పీ అనుబంధ సంఘాల కమిటీలను ఏర్పాటు చేయాలని సూచించారుఎంఆర్పీఎస్ గద్దెలు లేని గ్రామాల్లో కొత్త గద్దెల నిర్మాణం చేపట్టి, జూలై 7న జరగనున్న ఎంఆర్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలనిపిలుపునిచ్చారుఈ కార్యక్రమంలో సిర్సపల్లి గ్రామ కమిటీ నాయకులు తునికి భాస్కర్ మాదిగ కడారి శంకర్ మాదిగ తునికి సంజీవ్ మాదిగ తునికి సుధాకర్ మాదిగ భాస్కర్ మాదిగ తదితరులు పాల్గొన్నారు

# కోదండ రామాలయ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారం

- కోదండ రామాలయం చైర్మన్ గుగులోతు శ్రీను



**గరిడేపల్లి ప్రజావాణి జూన్ 6** గరిడేపల్లి మండల పరిధిలో ఉన్న గారకుశీట తండా గ్రామంలో శ్రీ సీతా సమేత శ్రీరామచంద్రమూర్తి కోదండ రామాలయం నూతన పాలకవర్గ కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమం గ్రామ పెద్దలు గ్రామ ప్రజల సమక్షంలో వేద బ్రాహ్మణులచే కోదండ రామాలయంలో జరిగింది రామాలయం చైర్మన్‌గా గుగులోతు శ్రీను ,సైదా వైస్ చైర్మన్ గా బానోతు సైదా పాండు ప్రధాన కార్యదర్శిగా గుగులోతు సందీప్ నాయక్ సుక్కో కోశాధికారిగా గుగులోతు కరుణాకర్ హాంజీ కార్యదర్శిగా గుగులోతు రాజు బాలు కార్యదర్శిగా ధరావత్ రవీందర్ మంగ్య మరియు గౌరవ సలహాదారులుగా గ్రామ సర్పంచ్ బానోతు అరుణ రమేష్ ఉప సర్పంచ్ గౌతమి సుధాకర్ మరియు రామాలయం అర్చకులు కొంపల్లి కృష్ణశాస్త్రి రవి శాస్త్రి లతో పూర్తి కమిటీ 9 మందితో నియమించి ఆలయ అభివృద్ధి కొరకు తోడ్పడాలని అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మీసాల సైదా లకుపతి బోనా జయరాం దివాకర్ టీచర్ సైదా యువకులు వీరేందర్ సుధాకర్ నరసింహ నాగు నాగరాజువీరు రాజు జబ్బర్లాల్ సతీష్ మహిళలు విజయ జ్యోతి సుక్కమ్మ మంగతి పూలు రోజా గ్రామ ప్రజలుఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# సెయింట్ జోసేఫ్ హై స్కూల్ చరిత్రలో సువర్ణ అక్షరాలతో లికింపదగిన విజయాలను అందుకోవడం జరిగింది

**సంగారెడ్డి మన సమగ్ర ప్రజావాణి జూన్ :6**ఈ సంవత్సరం సెయింట్ జోసేఫ్ హై స్కూల్ శాంతినగర్ సంగారెడ్డి స్కూల్ చరిత్రలో సువర్ణ అక్షరాలతో లికింపదగిన విజయాలను అందుకోవడం జరిగింది. ఆ విజయాల్లో కొన్ని ముఖ్యమైనవి ఒకటి బి బాలకృష్ణ అనే విద్యార్థికి ఝార్ఖండ్‌ఱశ్రీఖఱఖ సైనిక్ స్కూల్లో అడ్మిషన్ రావడం జరిగింది. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ వారు ప్రతి సంవత్సరం నేషనల్ సైనిక్ స్కూల్ ఎంట్రన్స్ ని కండక్ట్ చేయడం జరుగుతుంది. జీవవ మెయిన్స్ అడ్వాన్స్ కండక్ట్ చేసే ఏజెన్సీ ఈ ఎంట్రన్స్ ఎగ్జామ్ కూడా కండక్ట్ చేస్తారు నేషనల్ లెవెల్లో సైనిక్ స్కూల్ అడ్మిషన్లు 6000 .,ఈ 6000 సీట్లలో మా పాఠశాల విద్యార్థికి ఒక సీటు రావడం సంతోషంగానూ, గర్వంగానే ఉంది. ఎందుకంటే నేను గత 30 సంవత్సరాల నుండి ఎడ్యుకేషన్ ఫీల్డ్ లో పనిచేస్తున్న ఉమ్మడి మెదక్ జిల్లాలో ఎ పాఠశాలకు కూడా సైనిక్ స్కూల్లో అడ్మిషన్ వచ్చింది అనే మాట నేను వినలేదు. ఇది చాలా గొప్ప విషయంగా భావించవచ్చు దీనికి సహకరించిన మా ఉపాధ్యాయులకి, మా కరెస్పాండెంట్ సార్ గారికి, విద్యార్థుల తల్లిదండ్రులకు మా హృదయపూర్వక నమస్కారాలు. అదే మాదిరిగా ఈ సంవత్సరం మా పాఠశాల లో చదివిన జ. వంశీ అనే విద్యార్థికిస్త్ర JEE అడ్వాన్స్ లో 1758 ర్యాంకు రావడం, మా పాఠశాలలో చదివిన అర్చన అనే విద్యార్థికి NEET ఆల్ ఇండియా ర్యాంక్ 4341 ర్యాంక్ రావడం, భూటాన్ లో నిర్వహింపబడే ఆత్యపాత్య క్రీడలో అంతర్జాతీయ పోటీలకు మా పాఠశాల విద్యార్థిని బిందు సెలెక్ట్ కావడం జరిగింది 2024- 25





వ సంవత్సరంలో ఆత్యాపాత్య క్రీడలో తెలంగాణ టీం కి మా విద్యార్థి ధనుష్ కార్తీక్ కెప్టెన్ గా వ్యవహరించడం జరిగింది. స్టార్ స్పోర్ట్స్ వారు నిర్వహించిన అండర్ 12 ఏజ్ కబడ్డీ పోటీలో తెలంగాణ రాష్ట్రం తరపున పూనాలో నిర్వహించిన నేషనల్ కబడ్డీ టోర్నమెంట్ కు ఫైట్లో 15 మంది విద్యార్థులు వెళ్లడం జరిగింది ప్రతి సంవత్సరం జిల్లా, రాష్ట్ర ,జాతీయస్థాయిలో మా విద్యార్థులు వివిధ ఆట పోటీల్లో రాణించడం జరుగుతుంది .మా పాఠశాలలో కంప్యూటర్ ల్యాబ్, సైన్స్ ల్యాబ్, లైబ్రరీ,విశాలమైన గ్రౌండ్ క్వాలిఫైడ్ మరియు అనుభవం కలిగిన టీచర్లు మేనేజ్మెంట్ సహకారం తల్లిదండ్రుల సహకారం ఉండటం వల్ల మేము ఈ విజయాలు సాధిస్తున్నామని గర్వంగా చెప్తున్నాం. మా పాఠశాల 1983 సంవత్సరంలో స్థాపించడం జరిగింది ఈ పాఠశాలలో చదివిన విద్యార్థులు దేశ విదేశాల్లో డాక్టర్లుగా, ఇంజనీరింగ్లుగా ఉన్నత స్థితిలో సెటిలై ఉన్నారు. గత 15 సంవత్సరాల నుండి 10వ తరగతి ఫలితాల్లో 100% రిజల్ట్ వస్తోంది మా పాఠశాలలో BAS స్కీం కింద ప్రతి సంవత్సరం అడ్మిషన్లు జరుగుతాయి. . మా హాస్టల్ లో ప్రస్తుతం 250 మంది విద్యార్థులు చదువుతున్నారు. సుమారు 350 నుండి 400 వరకు అకామిడేట్ చేయగలిగే హాస్టల్ ఫెసిలిటీ మా దగ్గర ఉంది. మంచి భోజనం, స్టడీ అవర్స్, ఆటలు, ఎంటర్టైన్మెంట్, మోటివేషన్ క్లాసెస్, సైన్స్ డే , గణిత దినోత్సవం, తెలుగు దినోత్సవం ,హిందీ దినోత్సవం, మొదలైన కార్యక్రమాలు తప్పనిసరిగా నిర్వహించడం విద్యార్థులను వివేకవంతులుగా చేయటం, ఉన్నతమైన విలువలు నేర్పటం, విలువలతో కూడిన విద్యను అందించడం మా పాఠశాల ప్రత్యేకతలుగా చెప్పవచ్చు

# అప్పన్న హస్తం కోసం ఎదురుచూస్తున్న వృద్ధురాలు



**ప్రజావాణి జూన్ 06:** కౌటాల మండలంలోని గురుడుపేట గ్రామానికి చెందిన గుర్లే కమల అనే ఒంటరి వృద్ధ మహిళ అత్యంత దయనీయ పరిస్థితుల్లో జీవనం సాగిస్తున్నారు. ఆమెకు సొంత ఇల్లు లేకపోవడంతో పాటు ఎలాంటి ఆస్తులు కూడా లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వృద్ధాప్యంలో అండదండలు లేక నిరుపేద స్థితిలో కాలం గడుపుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న గ్రామానికి చెందిన పలువురు యువకులు, సామాజిక సేవకులు కలిసి ఆమెకు కనీసం ఒక చిన్న ఇల్లు లేదా రేకుల షెడ్డు నిర్మించి ఇవ్వాలని నిర్ణయించారు. ఇందుకోసం దాతలు, సేవాభావం కలిగిన ప్రజలు ముందుకు వచ్చి తమ వంతు సహాయ సహకారాలు అందించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రజలు అందించే ప్రతి రూపాయి వృద్ధురాలికి భద్రమైన నివాసం కల్పించడంలో ఉపయోగపడుతుందని నిర్వాహకులు తెలిపారు. మానవత్వంతో స్పందించి కమలకు అండగా నిలవాలని, దాతలు తమ విరాళాలను అందించాలని కోరారు. సహాయం అందించదలిచిన వారు ఫోన్‌పే, గూగుల్ పే ద్వారా మోర్లె పాండురంగ్ (8317507539), నీకోడే సంతోష్ (6304599730) నంబర్లకు విరాళాలు పంపవచ్చని నిర్వాహకులు తెలిపారు.

# నేత్రదానంతో ఇద్దరికి కంటి చూపు

- కుటుంబ పెద్దను కోల్పోయిన బాధలోనూ గొప్ప నిర్ణయం.
- మాజీ జెడ్పీటీసీ గంట వెంకట రమణ రెడ్డి.

**రామగిరి,మన సమగ్ర ప్రజావాణి జూన్ 06**కుటుంబ పెద్దను కోల్పోయిన తీవ్ర విషాదంలోనూ, మరికొందరి జీవితాల్లో వెలుగులు నింపాలనే ఉన్నత భావంతో ఒక కుటుంబం నేత్రదానానికి ముందుకు వచ్చి మానవత్వానికి నిదర్శనంగా నిలిచింది.రామగిరి మండలం చందనాపూర్ గ్రామానికి చెందిన పొన్నం సారయ్య గౌడ్ 55 మృతి చెందగా,ఆయన కుటుంబ సభ్యులు తమ దుఃఖాన్ని పక్కనబెట్టి నేత్రదానానికి అంగీకరించారు. వారి ఈ గొప్ప నిర్ణయంతో సేకరించిన రెండు కార్నియాల ద్వారా ఇద్దరు దృష్టి లోపం ఉన్న వ్యక్తులకు చూపు ప్రసాదించే అవకాశం లభించింది.ఈ విషయం తెలుసుకున్న లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీ కాలనీ డైరెక్టర్, మాజీ జెడ్పీటీసీ గంట వెంకటరమణ రెడ్డి వెంటనే స్పందించి,సదాశయ ఫౌండేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి లింగమూర్తి,ప్రచార కార్యదర్శి కేఎస్ వాసు, అలాగే ఎల్వీ ప్రసాద్ ఐ బ్యాంక్ టెక్నీషియన్ ప్రదీప్ నాయక్‌లను సంప్రదించి నేత్రాల సేకరణ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గంట వెంకటరమణ రెడ్డి మాట్లాడుతూ...నేత్రదానానికి అంగీకరించిన సారయ్య గౌడ్ భార్య సరోజన,కుమారులు అభిషేక్,కిషోర్,రాకేష్, కుటుంబ సభ్యులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.వారి



నిర్ణయం మరెందరికో స్ఫూర్తిగా నిలుస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో జల్లారం గ్రామ సర్పంచ్ మంజుల శ్రీనివాస్, మాజీ ఉపసర్పంచ్ సాగర్ రావు,గ్రామ పెద్దలు, గ్రామస్తులు పాల్గొని కుటుంబ సభ్యులను అభినందించారు.నేత్రదానం చేసిన కుటుంబ సభ్యులకు,ఈ కార్యక్రమాన్ని సమన్వయం చేసిన సదాశయ ఫౌండేషన్ సభ్యులకు,సహకరించిన ప్రతి ఒక్కరికీ లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీ కాలనీ అధ్యక్షుడు లయన్ మేకల మారుతి యాదవ్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అలాగే మరణానంతరం కూడా





మరొకరి జీవితంలో వెలుగు నింపే మహాదానం నేత్రదానం.ప్రతి ఒక్కరూ నేత్రదానంపై అవగాహన పెంచుకుని ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు.

# పాతర్లపల్లి గ్రామంలో సంగీతకు ఘన స్వాగతం ఏఈఓ మమతకు ఘన వీడ్కోలు సమావేశం

- సర్పంచ్ బైరెడ్డి రమణారెడ్డిగ్రామ పాలకవర్గం ఘనంగా సన్మానించారు

**జమ్మికుంట జూన్ 6 (ప్రజావాణి):** కరీంనగర్. జిల్లా ఇల్లంతకుంట మండలంలోని పాతర్లపల్లి గ్రామంలో ఏఈఓ మమతకు ఘన వీడ్కోలు సంగీతకు ఘన స్వాగతంసిరిసేడు క్లస్టర్ నుంచి బూజునూరుకు బదిలీపై వెళ్తున్న ఏఈఓ మమతను పాతర్లపల్లి సర్పంచ్ బైరెడ్డి రమణారెడ్డి,గ్రామ పాలకవర్గం ఘనంగా సన్మానించింది. ఆమె సేవలను కొనియాడుతూ వీడ్కోలు పలికారు. ఇదే కార్యక్రమంలో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఏఈఓ సంగీతను గ్రామ పాలకవర్గం శాలువాతో సత్కరించి సాదరంగా ఆహ్వానించారుఈ కార్యక్రమంలో పాలకవర్గం చల్లూరి కుమార్ కోడం నవీన్.చల్లూరి చిరంజీవి మహిపాల్ రెడ్డి అమ్మిరెడ్డి రవీందర్ రెడ్డి సమ్మయ్య రామ్ తిరుపతి పవన్ తదితరులు పాల్గొన్నారు.



# రామగుండం కమిషనరేట్ కే గర్వ కారణం

- సిపి అంబర్ కిషోర్ ఝ.



**కమాన్ పూర్, మన సమగ్ర ప్రజావాణి జూన్ 6** రామగుండం పోలీస్ కమిషనరేట్ కే మహిళా కానిస్టేబుల్ కూరపాటి శ్రీలత పేరు తేవడం గర్వకారణమని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ జ అన్నారు.జాతీయస్థాయి పోలీస్ క్రీడల్లో ఆమె బ్రాంజ్ మెడల్ సాధించగా శనివారం రోజున కమిషనరేట్లో మహిళా కానిస్టేబుల్ శ్రీలతకు పోలీస్ కమిషనర్ ఘన సన్మానం చేశారు.మూడవ ఆలిండియా పోలీస్ స్పోర్ట్స్ మీట్‌లో యోగా విభాగంలో బ్రాంజ్ మెడల్ సాధించి రామగుండం పోలీస్ కమిషనరేట్‌కు గౌరవం తీసుకువచ్చిన కమాన్ పూర్ పోలీస్ స్టేషన్ లో పనిచేస్తున్న పెద్దపల్లి జోన్‌కు చెందిన మహిళా కానిస్టేబుల్ శ్రీలతను శనివారం రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా ఘనంగా సత్కరించారు.ఇటీవల హర్యానా రాష్ట్రంలోని కర్నాల్‌లో మే 23,2026న నిర్వహించిన 3వ ఆలిండియా పోలీస్ స్పోర్ట్స్ మీట్‌లో 35 నుంచి 45 సంవత్సరాల వయో విభాగంలో జరిగిన యోగా పోటీల్లో శ్రీలత ప్రతిభ కనబర్చి బ్రాంజ్ మెడల్ కైవసం చేసుకున్నారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ ఆమెకు అభినందనలు తెలియజేసి, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి శాఖకు మరింత పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో గోదావరిఖని ఏసీపీ మడత.రమేష్, కమాన్‌పూర్ ఎస్ఐ కొట్టే ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళల భద్రత, సైబర్ నేరాల నివారణపై ప్రజలకు అవగాహన కల్పిద్దాం:

- జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్.

**కొండాపూర్, జూన్ 6(ప్రజావాణి):**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్న గ్రామ సభల్లో పోలీసు అధికారులు, సిబ్బంది చురుకుగా పాల్గొంటూ ప్రజలకు చట్టాలపై, భద్రతా అంశాలపై అవగాహన కల్పిస్తున్నట్లు జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ తెలిపారు.కొండాపూర్ మండలం గొల్లపల్లి గ్రామంలో నిర్వహించిన గ్రామ సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎస్పీ పరితోష్ పంకజ్ మాట్లాడుతూ, జిల్లాలో మహిళల భద్రతకు పోలీసు శాఖ అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. మహిళలపై జరుగుతున్న నేరాలు, పోక్సో కేసులు, అత్యాచార నిరోధక చర్యలు, భరోసా కేంద్రం సేవలు, షీ-టీమ్స్ కార్యకలాపాలు, సైబర్ నేరాల నివారణ వంటి అంశాలపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించారు.జిల్లాలో ఏర్పాటు చేసిన షీ-టీమ్ బృందాలు పాఠశాలలు, కళాశాలలు, బస్ స్టాండ్లు, ప్రజలు అధికంగా రాకపోకలు సాగించే ప్రాంతాల్లో నిరంతరం గస్తీ నిర్వహిస్తూ మహిళల భద్రతకు భరోసాగా నిలుస్తున్నాయని తెలిపారు. ఆకతాయిల చర్యలను అరికట్టడమే కాకుండా, మహిళలు మరియు బాలికలపై జరిగే నేరాల నివారణకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయని చెప్పారు.పోక్సో, అత్యాచార కేసుల్లో బాధిత మహిళలకు అవసరమైన మెడికో-లీగల్ సేవలు, కౌన్సెలింగ్, న్యాయ సహాయం వంటి అన్ని సేవలను ఒకే చోట అందించేందుకు భరోసా కేంద్రం సమర్థవంతంగా పనిచేస్తోందని ఎస్పీ పేర్కొన్నారు. బాధితుల్లో ఆత్మస్థైర్యం నింపి వారికి అండగా నిలిచేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. మహిళలు పని ప్రదేశాల్లో గానీ, ఇతర ప్రాంతాల్లో గానీ ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొన్నా వెంటనే జిల్లా షీ-టీమ్ నంబర్



8712656772, ఉమెన్ హెల్ప్‌లైన్ 181 లేదా డయల్ 100కు సమాచారం అందించాలని సూచించారు. ఫిర్యాదు చేసిన వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచుతామని భరోసా ఇచ్చారు. సైబర్ నేరాలపై మాట్లాడుతూ, తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు వస్తాయని చెప్పి సైబర్ నేరగాళ్లు ప్రజలను మోసం చేస్తున్నారని హెచ్చరించారు. మొదట కొంత లాభం వచ్చినట్లు చూపించి, తర్వాత భారీ మొత్తాల్లో పెట్టుబడులు పెట్టించేలా ప్రలోభాలకు గురిచేస్తున్నారని తెలిపారు. అపరిచితుల నుంచి వచ్చే లింకులు, ఏపీకే (ఝూఖ) ఫైళ్లను ఓపెన్ చేయవద్దని, సోషల్ మీడియా ద్వారా పరిచయమైన వ్యక్తులపై గుడ్డిగా నమ్మకం ఉంచవద్దని సూచించారు.పార్సిల్, కొరియర్, బ్యాంక్ అప్‌డేట్, కేవైసీ పేర్లతో కూడా మోసాలు జరుగుతున్నాయని, అత్యాశకు లోనై సైబర్ నేరాల బారిన పడవద్దని ప్రజలను అప్రమత్తం చేశారు. ముఖ్యంగా విద్యావంతులే ఎక్కువగా సైబర్ మోసాలకు గురవుతున్నారని, గ్రామస్థాయిలో సైబర్ భద్రతపై చైతన్యం పెంపొందించాలని కోరారు.ఈ సందర్భంగా గొల్లపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను ఎస్పీ ప్రారంభించారు. సీసీ కెమెరాలు నేరాలను ఛేదించడమే కాకుండా, నేరాలను ముందు గానే అరికట్టడంలో కూడా కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు.





గ్రామాల్లో మరిన్ని సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని గ్రామస్థులకు సూచించారు.ఇక మునిపల్లి మండలంలో నిర్వహించిన గ్రామ సభలో అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి పాల్గొని మహిళల రక్షణ కోసం ప్రభుత్వం, పోలీసు శాఖ అందిస్తున్న సేవలను వివరించారు. గ్రామస్థులు చట్టాలపై అవగాహన పెంచుకొని చట్టబద్ధంగా వ్యవహరించాలని సూచించారు.ఈ కార్యక్రమాల్లో సంగారెడ్డి డీఎస్పీ సత్యయ్య గౌడ్, స్థానిక అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామ సర్పంచ్,మహిళలు, గ్రామస్థులు మరియు పోలీసు సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉపసర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడిగా ఒడ్నాల శ్రీనివాస్.

**కమాన్ పూర్, మన సమగ్ర ప్రజావాణి జూన్ 6.** కమాన్‌పూర్ మండల ఉపసర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడిగా నాగారం గ్రామ ఉపసర్పంచ్ ఒడ్నాల శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.



తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు శనివారం కమాన్‌పూర్ మండల కేంద్రంలో నిర్వహించిన ఉపసర్పంచ్‌ల ప్రత్యేక సమావేశంలో ఈ ఎన్నిక జరిగింది.మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సయ్యద్ అన్వర్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో హాజరైన ఉపసర్పంచ్‌లు ఒడ్నాల శ్రీనివాస్ పేరును ప్రతిపాదించి ఏకగ్రీవంగా మద్దతు తెలపడంతో ఆయన అధ్యక్షుడిగా ఎంపికయ్యారు.ఒడ్నాల శ్రీనివాస్ ఎన్నిక పట్ల పలువురు ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సయ్యద్ అన్వర్ ఆయనను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఉపసర్పంచ్‌ల సమస్యల పరిష్కారం,గ్రామాల అభివృద్ధికి ఆయన నాయకత్వం దోహదపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.అధ్యక్షుడిగా ఎన్నికైన అనంతరం ఒడ్నాల శ్రీనివాస్ మాట్లాడుతూ...తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు,టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీను బాబు, తోటి ఉపసర్పంచ్ లకు,మండల కాంగ్రెస్ నాయకత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఉపసర్పంచ్‌ల హక్కుల పరిరక్షణ,గ్రామాల అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారానికి సమిష్టిగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ లు చొప్పరి శేఖర్,కొత్తపల్లి సతీష్,మహమ్మద్ రఫీక్ సోహెల్,అంబిర్ రాజేందర్,గడ్డం రాజ్ మహేందర్,ముత్తం శ్యామ్ సుందర్,ఆర్కటి సౌందర్యఅంజి,మండల కాంగ్రెస్ నాయకులు అంబిర్ శ్రీనివాస్,మల్యాల మహేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# పోనం పెల్లి రవి ని సన్మానించిన మాజీ ఎంపీపీ



**రామగిరి,మన సమగ్ర ప్రజావాణి జూన్ 06:**తెలంగాణ రాష్ట్ర హైకోర్టు అడ్వకేట్ అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ ఎన్నికల ఫలితాల్లో పెద్దపల్లి జిల్లా వాసి పొనంపెల్లి రవి విజయ ఢంకా మోగించారు.పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం రామయ్యపల్లి బుధవారంపేట గ్రామానికి చెందిన పొనంపెల్లి రవి హైకోర్టు అడ్వకేట్ అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా బుధవారం ఆయనను రామగిరి తాజా మాజీ ఎంపీపీ ఆరెల్లి దేవక్క కొమురయ్య గౌడ్ వారి నివాసంలో శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం మాజీ ఎంపీపీ దేవక్క మాట్లాడుతూ...రవి ఉన్నత పదవికి ఎన్నిక కావడం మన గ్రామానికే గర్వకారణం.గ్రామానికి అవసరమైన న్యాయ సహాయాన్ని అందించడంతో పాటు గ్రామ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు.ఈ విజయం పట్ల గ్రామస్తులు, మండల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.సన్మాన కార్యక్రమంలో పలువురు స్థానిక నాయకులు,గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# శ్రీ ఆది వరహస్వామి వద్ద అభివృద్ధి పనులు ప్రారంభం



**కమాన్ పూర్, మన సమగ్ర ప్రజావాణి జూన్ 6** కమాన్ పూర్ మండల కేంద్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ ఆదివారహ దేవస్థానం అభివృద్ధి పనులకు శనివారం శ్రీకారం చుట్టారు. కమాన్ పూర్ ఆదివారహ దేవస్థానంలో అభివృద్ధి పనులను ఆలయ చైర్మన్ ముస్త్యాల దామోదర్, డైరెక్టర్లు ప్రారంభించారు. గత పాలకవర్గ సమావేశంలో తీసుకున్న అభివృద్ధి పనులలో మొదటగా ఆలయ పైప్లైన్ నిర్మాణం మరియు భక్తులు స్నానలు చేయు ప్రదేశం, కాళ్లు కడుక్కునే ప్రదేశం నిర్మాణ పనులను ప్రారంభించారు. గుడి అభివృద్ధిలో భాగంగా ఆలయ పరిసరాలనూ జేసీబీ తో శుభ్రం చేపించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ మరియు డైరెక్టర్లు తీగల రాజయ్య, బొజ్జ సతీష్, కొంతం శ్రీనివాస్, సదయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఇన్స్ట్రక్టర్ ఆయా పోస్టులకు దరఖాస్తు చేసుకోండి



**కమాన్ పూర్, మన సమగ్ర ప్రజావాణి జూన్ 6.** కమాన్ పూర్ మండలంలోని రొంపి కుంట ప్రాథమిక పాఠశాలలో ప్రీ ప్రైమరీ ఇన్స్ట్రక్టర్ పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలని కమాన్ పూర్ మండల విద్యాధికారి ఇల్లందుల విజయకుమార్ ఒక ప్రకటనలో కోరారు. ఈ నియామకం తాత్కాలికంగా పది నెలలపాటు గౌరవ వేతనం ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఇందులో ప్రీ ప్రైమరీ ఇంట్రక్టర్ ఒకటి, ఆయా పోస్ట్ ఒకటి కలదని పేర్కొన్నారు. ప్రీ ప్రైమరీ ఇన్స్ట్రక్టర్ పోస్టుకు ఇంటర్మీడియట్ లేదా సమాన అర్హత, శిక్షణ అర్హత ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. అలాగే ఆయా ఉద్యోగానికి కనీసం ఏడో తరగతి ఉత్తీర్ణులై 18 సంవత్సరాల నుండి 44 సంవత్సరాల ఎంపిక ఉంటుందని పేర్కొన్నారు. దరఖాస్తు చేసుకునేవారు అదే జిల్లా, అదే మండలం, అదే గ్రామానికి చెందిన వారు కమాన్ పూర్ స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులకు దరఖాస్తు చేసుకోవాలని ఇతర వివరాలకు 7780760835 నెంబర్కు సంప్రదించాలని కోరారు.

## మల్లన్నపల్లి గ్రామ అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలి ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్‌కు వినతిపత్రం

- మల్లన్నపల్లి గ్రామ కాంగ్రెస్ నాయకులు



**జమ్మికుంట జూన్ 6 (ప్రజావాణి):** కరీంనగర్ జిల్లా ఇల్లంతకుంట మండలంలోని మల్లన్నపల్లి గ్రామ అభివృద్ధికి అధిక నిధులు మంజూరు చేసి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎమ్మెల్సీ, ప్రభుత్వ విప్, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ బల్మూరి వెంకట్ ను ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారుఈ సందర్భంగా గ్రామంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులు మౌలిక సదుపాయాల కల్పన ప్రజలకు అవసరమైన సౌకర్యాలపై ఎమ్మెల్సీకివివరించారుమల్లన్నపల్లి గ్రామంలో రహదారులు డ్రైనేజీ వ్యవస్థ తాగునీటి సదుపాయాలు విద్యుత్ సౌకర్యాలు కమ్యూనిటీ హాళ్లు యువతకు అవసరమైన క్రీడా వసతులు విద్యార్థుల అభివృద్ధికి అవసరమైన మౌలిక వసతులు కల్పించేందుకు ప్రత్యేక నిధులు కేటాయించాలని కోరారు గ్రామ ప్రజల సంక్షేమం గ్రామాభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపి నిధులు మంజూరు చేయాలని నాయకులు విజ్ఞప్తి చేశారు. గ్రామం అభివృద్ధి చెందితే ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడటంతో పాటు భవిష్యత్ తరాలకు మెరుగైన అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారువినతిని స్వీకరించిన ఎమ్మెల్సీ డాక్టర్ బల్మూరి వెంకట్ గ్రామ అభివృద్ధికి సంబంధించిన ప్రతిపాదనలను పరిశీలించి సంబంధిత శాఖల దృష్టికి తీసుకెళ్లడంతో పాటు గ్రామానికి అవసరమైన నిధులు మంజూరు అయ్యేలా తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు నాయకులు తెలిపారుఈ కార్యక్రమంలో మల్లన్నపల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఆకుల రాము ఎన్ఎస్‌యూఐ ఇల్లంతకుంట మండల అధ్యక్షులు పసునూటి అన్వేష్. మల్లన్నపల్లి 5వ వార్డు సభ్యులు తోటరాజు తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



**గరిడేపల్లి ప్రజావాణి జూన్ 6** గరిడేపల్లి మండల పరిధిలోని కల్మలచెరువు గ్రామం లో కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో సీఎంఆర్ఎఫ్ చెక్కు లు పంపిణీ కార్యక్రమం నిర్వహించడమైనది ఈ కార్యక్రమంలో చెక్కులు తీసుకున్నటువంటి అమ్మనబోయిన వరుణ్ తేజ్ సన్నాఫ్ నాగయ్య చల్ల అక్కమ్మ బొల్లగాని తిరపయ్య అమ్మనబోయిన రాములు సామిలేటి మనీ మూలగుండ్ల ప్రమీల వైఫ్ ఆఫ్ రవీందర్ రెడ్డి మీసాల దుర్గమ్మ వీరికి కాంగ్రెస్ పార్టీ నాయకులు సీఎంఆర్ఎఫ్ చెక్కుల్ని అందజేశారు ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు మీసాల యవాన్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆరేకృష్ణారెడ్డి మాజీ ఎంపిటిసి మూలగుండ్ల సైదిరెడ్డి ఎక్స్ ఎం పి టి సి గుండ్ల సత్యనారాయణ రెడ్డి మాజీ గ్రామ శాఖ అధ్యక్షుడు ఆది రెడ్డి ఉప సర్పంచ్ కందుకూరి కృష్ణారెడ్డి బొల్లగాని పెద్ద సైదులు బొల్లగాని నాగేష్ మాజీ వార్డ్ నెంబర్ నట్టే నరసింహారావు గట్టిగొప్పుల రామిరెడ్డి అమరవరపు ప్రేమ్ కుమార్ అమలవరపు నాగేష్ అమరవరపు రాములు గుండ్ల అనిల్ బోళ్ల సత్యనారాయణ రెడ్డి తదితరులు ముఖ్య నాయకులు పాల్గొన్నారు

# ప్రజలు అప్రమత్తంగా ఉండండి

- గరిడేపల్లి ఎస్ఐ బి. శ్రీకాంత్ గౌడ్



**గరిడేపల్లి ప్రజావాణి జూన్ 6** మండలంలోని అన్ని గ్రామాల ప్రజలకు విజ్ఞప్తిరాత్రి వేళల్లో అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలు లేదా అనుమానాస్పద కదలికలు గమనించినట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం అందించండి. ప్రజల అప్రమత్తతతోనే నేరాలను అరికట్టడం సాధ్యం. గరిడేపల్లి పోలీసులు గ్రామాల్లో నిరంతర పెట్రోలింగ్ నిర్వహిస్తున్నారు. ప్రతి గ్రామంలో రాత్రి వేళల్లో ప్రత్యేక రౌండ్లు నిర్వహిస్తూ ప్రజల భద్రత కోసం అప్రమత్తంగా పనిచేస్తున్నారు "ప్రజల సహకారం పోలీసులకు బలాన్నిస్తుంది. నేరాలను అరికట్టడంలో ప్రతి పౌరుడి బాధ్యత ఎంతో ముఖ్యమైనది. ఎలాంటి అత్యవసర పరిస్థితుల్లోనైనా భయపడకుండా వెంటనే 100కు డయల్ చేయండి. మీ భద్రత కోసం గరిడేపల్లి పోలీసులు 24 గంటలు అందుబాటులో ఉంటారు. అత్యవసర సహాయం కోసం : 100 ప్రజల సేవలో గరిడేపల్లి పోలీసులు గ్రామాల్లో నిరంతర పెట్రోలింగ్... ప్రజల భద్రతే మా ప్రాధాన్యత... సురక్షిత సమాజ నిర్మాణమే మా ధ్యేయం అని గరిడేపల్లి ఎస్ఐ బి. శ్రీకాంత్ గౌడ్ తెలియజేశారు

# ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికలో భాగంగా పెద్దపల్లిలో వార్డు సభలు

**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, జూన్ 06:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 'ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక' కార్యక్రమం చివరి దశలో భాగంగా శనివారం పెద్దపల్లి మున్సిపల్ కౌన్సిల్ ఆధ్వర్యంలో పట్టణంలోని పలు వార్డుల్లో వార్డు సభలను నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు ప్రజలకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ మాట్లాడుతూ, రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని శిథిలావస్థలో ఉన్న ఇళ్లలో నివసిస్తున్న వారు వెంటనే సురక్షిత ప్రాంతాలకు తరలిపోవాలని సూచించారు. పట్టణంలో రోడ్లపై, డ్రైనేజీల్లో చెత్త వేయకుండా పరిశుభ్రత పాటించాలని కోరారు. మున్సిపల్ చట్టం--2019 నిబంధనలను ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలతో పాటు జరిమానాలు విధిస్తామని హెచ్చరించారు. ఆర్డీవో గంగయ్య మాట్లాడుతూ, ప్రస్తుతం కొనసాగుతున్న ఎస్ఐఆర్ ఎస్ ఐ ఆర్ ప్రక్రియకు ప్రజలందరూ సహకరించి విజయవంతం చేయాలని కోరారు. టౌన్ సీఐ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ, రోడ్డు భద్రతా నియమాలను ప్రతి ఒక్కరూ పాటించాలని, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. మండల వ్యవసాయ అధికారి నాగార్జున





మాట్లాడుతూ, ఎల్‌నినో ప్రభావంతో అనావృష్టి పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉన్నందున రైతులు పంట మార్పిడి విధానాన్ని అవలంబించాలని సూచించారు. ముఖ్యంగా పామ్ ఆయిల్ సాగుపై దృష్టి సారించాలని కోరారు. కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త భాస్కరరావు మాట్లాడుతూ, రైతులు రసాయన ఎరువులు, పురుగుమందుల వినియోగాన్ని తగ్గించి సేంద్రియ ఎరువుల వినియోగాన్ని పెంచాలని సూచించారు. లాభసాటి కూరగాయల సాగుపై దృష్టి పెట్టాలని అన్నారు. మెడికల్ ఆఫీసర్ మాట్లాడుతూ, వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల నివారణకు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. బాలికల్లో హెచ్‌పీవీ హెచ్ పి వి వ్యాక్సిన్ ప్రాధాన్యంపై అవగాహన కల్పించారు. కౌన్సిలర్లు పెంజర్ల రాకేష్ యాదవ్, నాంసాని శ్రీనివాస్ యాదవ్, తోట ఫణీంద్ర భూపతి మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో గంగయ్య, మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్, కౌన్సిలర్లు, టౌన్ సీఐ ప్రవీణ్ కుమార్, ఎస్ఐ లక్ష్మణరావు, మున్సిపల్ ఏఈ సతీష్, వార్డు అధికారులు, మున్సిపల్ సిబ్బంది, స్థానిక ప్రజలు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అక్కమ్మ వీధి నాటకానికి అపూర్వస్పందన

- విధి నాటకానికి చూసేందుకు బారులు తీరిన ప్రజలు
- అంగరంగ వైభవంగా సాగిన అక్కమ్మ విధి నాటకం

**ప్రజావాణి జూన్ 6. పుల్కల్ మండల్:** పుల్కల్ మండల కేంద్రంలో గత ఆరు రోజులుగా ఆడుతున్న అక్కమ్మ విధి నాటకానికి అపూర్వ స్పందన లభించింది ఇట్టి నాటకాన్ని చూసేందుకు గ్రామస్తులు తాండోప తాండాలుగా తరలివచ్చారు దీంతో పుల్కల్ మండల కేంద్రంలో ఎక్కడ లేని విధంగా అక్కమ్మ ఆట తిలకించేందుకు చుట్టుపక్కల గ్రామస్తులు భారీ ఎత్తున తరలివచ్చి అట్టి వీధి నాటకాన్ని చూసేందుకు ఇతర ప్రాంతాల ప్రజలు భారీ ఎత్తున తరలి రావడంతో ఉల్కల్ మండల కేంద్రంలో జరిగిన అక్కమ్మ విధి నాటకాన్ని చూసేందుకు వచ్చిన ప్రజలు తీవ్ర హర్ష బావ వ్యక్తం చేశారు ఇలాంటి విధినాటకాలు పుల్కల్ మండల లో ఎక్కడ లేని విధంగా కేవలం పుల్కల్ మండల కేంద్రంలో నిర్వహించడం ఎంతో గర్వకారణం అని పలు గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు అంతేకాకుండా ఇలాంటి విధి నాటకాలు మరెన్నో జరుపుకొని తమ ఊరికి మంచి పేరు తేవాలని పలు గ్రామాల ప్రజలు కోరారు ఇట్టి ఆటలో వేషాదారులు వినుత్వ రీతిలో నృత్యం చేస్తూ ప్రజలను ఆకట్టుకున్నారు అంతేకాకుండా అక్కమ్మ జీవిత చరిత్ర గురించి వారు ప్రజలకు వివరంగా వేషాధారణపట్ల వివరించారు దీనికి ప్రాతిర్ధం వహించిన పంతులు ఈ సోజీపేటశేఖర్ ప్రత్యేక చొరవ తీసుకొని గత 15 రోజుల నుండి



ఉపవాస దీక్షలు ఉండి ప్రతి ఒక్క వేషదారునికి తగిన రీతిలో పాఠాలు భజనలు నేర్పుతూ తమ వంతు శాశక్తుల పనిచేశారు ఇలాంటి ఆటలు మరెన్నో ఆడాలని గ్రామ ప్రజలు అన్నారు అంతేకాకుండా ఇకముందు పెద్ద పెద్ద బాగోతాలను నేర్పించి ప్రజలకు అర్ధమయ్యే విధంగా చూపించాలని గ్రామ ప్రజలు వేడుకుంటున్నారు ముఖ్యంగా ఎల్లమ్మ ఆట గురించి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు ఎల్లమ్మ జీవిత చరిత్ర గురించి ఇప్పటివరకు ఎందుకు అట్టి ఆటను ఆడుతలేరని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు ఇప్పటికైనా దయచేసి అది త్వరలో ఎల్లమ్మ ఆటను ప్రజలకు అర్థమయ్యే విధంగా పలు వేషధారణలతో ప్రజలకు అర్థమయ్యే విధంగా ఆడి చూపించాలని





గ్రామస్తులు కోరుతున్నారు

# ఈవిఎం గోడౌన్ ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి :** త్రైమాసిక తనిఖీల్లో భాగంగా సమీకృత జిల్లా కలెక్టరేట్ ఆవరణలో ఉన్న ఈవిఎం గోడౌన్ ను జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి, రాజకీయ పార్టీ ప్రతినిధులతో కలిసి సోమవారం తనిఖీ చేశారు. ముందుగా ఈవిఎం గోడౌన్ సీల్ ను పరిశీలించి రాజకీయ ప్రతినిధులు, అధికారుల సమక్షంలో సీల్ తీసి లోపలికి వెళ్ళీ ఈ.వి.ఎం., వి.వి.ప్యాట్లు ఉన్న గది లోపల పరిశీలన చేసి తిరిగి సీల్ వేయించారు. తనిఖీ రిజిస్టర్ లో జిల్లా కలెక్టర్ సంతకం చేసి మాట్లాడుతూ, ఈవిఎంల భద్రత ముఖ్యమైనదని, సీసీ కెమెరాల పని తీరును ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ, నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సెక్యూరిటీ గార్డ్ కు తెలిపారు. జిల్లా కలెక్టర్ వెంట ఎన్నికల విభాగం పర్యవేక్షకులు రాజు, కలెక్టరేట్ ఎన్నికల డిటి అన్సారీ, రాజకీయ పార్టీ ప్రతినిధులు ఆమ్ ఆద్మీ పార్టీ, బహుజన్



సమాజ్ పార్టీ, బిఆర్ఎస్, బీజేపి, సిపిఐ(ఎం), ఐ.ఎన్.సి., తెలుగు దేశం పార్టీ ప్రతినిధులు ఎస్. సుబ్బారావు, వి. రామయ్య,



ఎల్.సతీష్ బాబు, వి.రాజేష్, ఎన్.వీర బాబు, ఏ.గోపాల్, పాలడుగు టి.ఆర్. కృష్ణ ప్రసాద్, సంబంధిత అధికారులు, తదితరులు ఉన్నారు.

# పెరుగుతున్న పెట్రోల్, డీజిల్ ధరలను వెంటనే తగ్గించాలి

- ఈ నెల 9న జరిగే ధర్నాను విజయవంతం చేయాలి : సీపీఎం నాయకులు

**ప్రజావాణి ప్రతినిధి కూనవరం మండలం జూన్ 6:** పోలవరం జిల్లా చింతూరు డివిజన్ కూనవరం మండలం: దేశవ్యాప్తంగా పెట్రోల్, డీజిల్ ధరలు నిరంతరం పెరుగుతుండటంతో సామాన్య ప్రజల జీవనం భారంగా మారిందని, కేంద్ర ప్రభుత్వం వెంటనే ఇంధన ధరలను తగ్గించి ప్రజలకు ఉపశమనం కల్పించాలని సీపీఎం నాయకులు డిమాండ్ చేశారు. మండలంలోని ఆవుల నాగమయ్య భవన్‌లో జిల్లా కమిటీ సభ్యులు మేకల నాగేశ్వరరావు అధ్యక్షతన సీపీఎం మండల కమిటీ సమావేశం శనివారం నిర్వహించారు.
ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పల్లపు వెంకట్ మాట్లాడుతూ, పెట్రోల్, డీజిల్ ధరలు రోజురోజుకు పెరుగుతూ ఆకాశాన్ని అంటుతున్నాయని అన్నారు. అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి చమురు ధరలు తగ్గుతున్న సందర్భాల్లో కూడా దేశంలో ఇంధన ధరలు తగ్గకపోవడం ప్రజలను ఆశ్చర్యానికి గురిచేస్తోందని పేర్కొన్నారు. పెరిగిన ఇంధన ధరల ప్రభావం రవాణా రంగంపై తీవ్రంగా పడుతోందని, దీంతో నిత్యావసర వస్తువుల రవాణా ఖర్చులు పెరిగి వాటి ధరలు కూడా అధికమవుతున్నాయని తెలిపారు. ఇంధన ధరల పెరుగుదల



కారణంగా రైతులు, ఆటో డ్రైవర్లు, లారీ యజమానులు, చిన్న వ్యాపారులు, కూలీలు, మధ్యతరగతి కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన అన్నారు. ఒకవైపు నిరుద్యోగం, మరోవైపు పెరుగుతున్న ధరలు ప్రజల ఆర్థిక పరిస్థితిని మరింత దెబ్బతీస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల ఆదాయాలు పెరగకపోయినా, నిత్యావసర వస్తువుల ధరలు, విద్యుత్ చార్జీలు, గ్యాస్ సిలిండర్ ధరలు, ఇంధన ధరలు నిరంతరం పెరుగుతుండటంతో కుటుంబాలపై అదనపు భారం పడుతోందన్నారు. 5 రాష్ట్రాలలో ఎన్నికల అనంతరం అంచలంచెలుగా కేంద్ర ప్రభుత్వం రేట్లు పెంచిందని అన్నారు. .కార్పొరేట్ కంపెనీలకు అనుకూలంగా వ్యవహరిస్తూ ప్రజలపై



పన్నుల భారం మోపడం సరైన విధానం కాదన్నారు. కృత్రిమ కొరత సృష్టించి ఇంధన ధరలను పెంచడం ద్వారా ప్రజలపై అదనపు భారం మోపుతున్నారని ఆరోపించారు. పెరుగుతున్న ధరలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు, కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈ నెల 9వ తేదీన నిర్వహించనున్న ధర్నాను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రజలు, రైతులు, కార్మికులు, యువత పెద్ద ఎత్తున పాల్గొని తమ నిరసనను తెలియజేయాలని కోరారు.
ఈ సమావేశంలో సీపీఎం మండల కార్యదర్శి బాబు బొర్రయ్య, జిల్లా కమిటీ సభ్యురాలు మడకం నాగమణి, తెల్లం తమ్మయ్య, రామారావు, కర్నాటి శ్రీనివాసరావు, మడెం బాబురావు బొగ్గా సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

# రూపిక సారమ్మ కుటుంబానికి బియ్యం పంపిణీ



**చెన్నారావుపేట జూన్ 6 ప్రజావాణి :** మండలంలోని ఎల్లాయిగూడెం గ్రామానికి చెందిన వరంగల్ జిల్లా యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ రూపిక శ్రావణ్ నాయనమ్మ రూపిక సారమ్మ (80) ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఆదివారం ఆమె దశదినకర్మ జరగనున్న నేపథ్యంలో, నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు శనివారం మాజీ పీఏసీఎస్ వైస్ చైర్మన్ తొగరు చెన్నారెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం ఎమ్మెల్యే సహకారంతో దశదినకర్మ ఖర్చుల నిమిత్తం 50 కిలోల బియ్యాన్ని మృతురాలి కుమారుడు బాబు, కుటుంబ సభ్యులకు చెన్నారెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ సాంబయ్య, ఇందిరమ్మ కమిటీ సభ్యులు నర్సయ్య, బాబు, అశోక్, అమరేష్, ఎల్లస్వామి తదితరులు పాల్గొన్నారు.

# మల్కాపూర్‌లో వీధి కుక్కల బీభత్సం

● మహిళపై దాడి చేసిన ఎర్రి కుక్క -- నాలుగు చోట్ల కరిచి తీవ్ర గాయాలు







**సంగారెడ్డి మన సమగ్ర ప్రజావాణి జూన్ 6:** సంగారెడ్డి జిల్లా కొండాపూర్ మండల్ మల్కాపూర్ గ్రామంలో వీధి కుక్కల బెడద రోజురోజుకూ పెరుగుతూ ప్రజల్లో భయాందోళనలు కలిగిస్తోంది. తాజాగా గ్రామానికి చెందిన ఓ మహిళపై ఎర్రి కుక్క దాడి చేసి తీవ్రంగా గాయపరిచిన ఘటన చోటుచేసుకుంది. ఈ ఘటనకు సంబంధించిన దృశ్యాలు కందుకూరి కృష్ణ ఇంటి వద్ద ఏర్పాటు చేసిన సీసీటీవీ కెమెరాల్లో నమోదయ్యాయి.స్థానికుల వివరాల ప్రకారం, మహిళ తన పనుల నిమిత్తం వెళ్తుండగా ఓ వీధి కుక్క అకస్మాత్తుగా ఆమెపై దాడి చేసింది. ఈ ఘటనలో మహిళ చేతిపై రెండు చోట్ల, కాలి పిక్కపై మరో రెండు చోట్ల కుక్క కరవడంతో తీవ్ర గాయాలయ్యాయి. గాయాల కారణంగా రక్తస్రావం కూడా జరిగినట్లు చుట్టుపక్కల వారు తెలిపారు.గ్రామస్తుల వాదన ప్రకారం, చుట్టుపక్కల ప్రాంతాల నుంచి కుక్కలను తీసుకొచ్చి మల్కాపూర్ వీధుల్లో వదిలేయడం వల్ల ప్రస్తుతం మూడు నుంచి నాలుగు వెర్రి కుక్కలు గ్రామంలో సంచరిస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయని ఆరోపిస్తున్నారు.దాడి అనంతరం బాధితురాలికి వెంటనే నీరు, సబ్బుతో గాయాలను శుభ్రపరిచి సమీప ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నట్లు సమాచారం. ఘటనకు సంబంధించిన వీడియోలు ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి.ఈ సంఘటనతో గ్రామంలో చిన్నారులు, మహిళలు, వృద్ధులు వీధుల్లో సంచరించేందుకు భయపడుతున్న పరిస్థితి నెలకొంది. వీధి కుక్కల సమస్యపై తక్షణమే చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. గ్రామపంచాయతీ అధికారులు, పశుసంవర్ధక శాఖ సిబ్బంది స్పందించి వీధి కుక్కల నియంత్రణకు సమర్థవంతమైన చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.ప్రజల ప్రాణ భద్రతకు ప్రాధాన్యత ఇస్తూ ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు

# నీట్ పరీక్షకు అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా నిర్వహించాలి

● జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్






**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి :**నీట్ పరీక్షకు అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా నిర్వహించాలని, కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టి అన్ని జాగ్రత్తలు పాటించాలని జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ అన్నారు.శనివారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు నీట్ పరీక్ష నిర్వహణ, ప్రభుత్వ పాఠశాల పున:ప్రారంభం కు యూనిఫామ్స్ తయారీ, వరి కొనుగోలు ప్రక్రియ, జూన్ 9న జరిగే మండల మహిళా సమాఖ్య సభ్యులకు ఆర్టీసీ బస్సుల ప్రారంభోత్సవ కార్యక్రమం, ధాన్యం కొనుగోలు పై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించగా, ఖమ్మం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. శ్రీనివాసరెడ్డి తో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ పరీక్ష కేంద్రంలో పారిశుద్ధ్య నిర్వహణకు అవసరమైన చర్యలు చేపట్టాలని, విద్యార్థులకు తాగునీరు, బెంచీలు, బల్లలు, కుర్చీలు, మూత్రశాలల సౌకర్యం వంటి అన్ని మౌళిక సదుపాయాలను సమకూర్చాలన్నారు. పోలీస్ ఎస్కార్ట్ తో ప్రభుత్వ వాహనంలో నిర్దేశించిన రూట్ లో మాత్రమే పరీక్ష పేపర్లను పరీక్ష కేంద్రాలకు తరలించాలని సంబంధిత అధికారులకు సూచించారు.పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలనీ, విద్యుత్ సరఫరా నిరంతరాయంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి పరీక్ష కేంద్రంలో ప్రాథమిక చికిత్స కిట్ లు అందుబాటులో ఉండాలని, పరీక్ష రాసే విద్యార్థుల గదుల్లో ఎలాంటి మెటీరియల్ లేకుండా తగిన జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు.ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని, ప్రతి విద్యార్థిని నిశితంగా పరిశీలించిన తర్వాతే పరీక్ష కేంద్రంలోకి అనుమతించాలని పేర్కొన్నారు. ఎక్కడా కూడా తప్పులు దొర్లకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలన్నారు. జూన్ 9వ తేదీన హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్ లో మండల మహిళా సమాఖ్యలకు ఆర్టీసీ బస్సుల పంపిణీ కార్యక్రమంలో భాగంగా జిల్లాల్లోని అన్ని బస్సులు ఆయా మండలాల నుంచి మహిళా సంఘాల సభ్యులను తీసుకొని సాయంత్రం 4 గంటల లోపల హైదరాబాద్ లోని పరేడ్ గ్రౌండ్ కి చేరుకునే విధంగా చూడాలని సూచించారు. మహిళలకు మార్గమధ్యలో భోజనాలు, తాగు నీరు,తదితర మౌలిక సదుపాయా లు కల్పించే విధంగా ప్రణాళికలు చేసుకోవాలన్నారు.ఈ సమావేశంలో డిఈఓ చైతన్యజైనీ, డిఎంహెచ్ఓ రామారావు, ఆర్టీసీ డీఎం, వివిధ శాఖల సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉద్దానములో కార్గోఎయిర్ ఫోర్ట్ ఉద్యమానికి జనశక్తి సంపూర్ణ మద్దతు..

- ఉమ్మడిగా కార్గో పోరులో నిత్యము పాల్గొనడం జరుగుతుంది..
- ఉద్యములో భాగంగా మీల గంగాడలో రైతులతో కలిసి పోరు బాటకు మద్దతు ఇచ్చాం
- అన్ని పోరాటాలకు జనశక్తి మద్దతు నిస్తోంది.
- సిపిఐ ఎంఎల్ జనశక్తి రాష్ట్ర నేత కోనేరు రమేష్





**పలాస ప్రజావాణి ప్రతినిధి** ఉద్దానం లో కూటమి సర్కారు ఏర్పాటు చేసిన కొత్తగా ఏర్పాటు చేసిన కార్గో ఎయిర్ పోర్టు ప్రాజెక్టు కు వ్యతిరేకంగా రెండేళ్ల గా ఇక్కడ రైతులు తీవ్రంగా వ్యతిరేకంగా పోరాటము చేస్తున్నారని సిపిఐ ఎంఎల్ జనశక్తి రాష్ట్ర నేత కోనేరు రమేష్ అన్నారు. ఈ మేరకు ఉద్యమ నేత కోనేరు రమేష్ ప్రజా వాణి ప్రతినిధి తో మాట్లాడరూ. ఉద్దానం,గిరిజన ప్రాంతాలలోని సమస్యలను పరిష్కారం కోసం నిత్యము పోరాటము చేస్తున్నామని గుర్తు చేశారు.మందస మండలంలోని గిరిజనులు భూములను ఆక్రమించుకొనే బడా బాబులు ఆటలు సాగకుండా గిరిజనులు సహకారముతో అడ్డు కట్ట వేశామని స్పష్టము చేశారు. ఈ సందర్భంగా మందస మండలం మీల గంగువాడ గ్రామంలో కార్గో ఎయిర్ పోర్ట్ ప్రతిపాదనను చెయ్యాలని, బలవంతపు భూ సేకరణ ఆపాలని, పోలీసులు నిర్బంధాన్ని ఎత్తి వెయ్యాలని కోరుతూ శనివారం ఛలో ఉద్దానం పేరిట నిర్వహించిన సభ పోలీసు నిర్బందాలు మధ్య విజయవంతంగా ముగిసిందనీ రమేశ తెలిపారు.. ఈ సభకి వచ్చిన వామపక్ష, ప్రజా సంఘాల నాయకులని ప్రభుత్వం, పోలీసులు నిర్బందాన్ని విధించి వాళ్ళని మాట్లాడే స్వేచ్ఛను లేకుండా చెయ్యడాన్ని కార్గో ఎయిర్ పోర్ట్ బాధిత రైతులు తరుపున తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు... సానుభూతి తెలపడానికి వచ్చిన సిపిఎం జిల్లా కార్యదర్శి డి. గోవింద్, సిపిఎంఎల్ జాయింట్ సెక్రటరీ వంకల మాధవరావు,పిఓడబ్ల్యు కార్యదర్శి కుసుమ, కోనేరు రమేష్, పౌర హక్కుల సంఘం సభ్యులు పత్తిరి దానెష్,రైతు కూలీ సంఘం గౌరకల బాలకృష్ణ, రాపాక మాధవరావు, జడ్డే అప్పయ్య,ఐ.ఎఫ్.టి యూ సభ్యులు జుత్తు వీరాస్వామి లాంటి వాళ్ళకి అరెస్టు చేసిన నిర్బందించిన అది వాళ్ళకి చెయ్యలేదని ఇది ముమ్మాటికీ మా కార్గో ఎయిర్ పోర్ట్ బాధిత రైతులకి చేసారని రైతులు వాపోయారు.ప్రభుత్వం అధికారులు పోలీసులు ఎన్ని ఇబ్బందిలు పెట్టినా సరే బాధిత రైతులుగా మా ప్రాణ త్యాగాలకైనా సిద్ధంగా ఉన్నాము. కానీ మా బంగారు పంట భూమిలని ఇవ్వలేమని మరోసారి ఈ సభ ద్వారా ప్రభుత్వంకి గుర్తు చేస్తున్నామన్నారు. స్టానిక ఎమ్ ఏల్ ఏ గార్కి మరోసారి గుర్తు చేస్తూ ఈ 20 నెలలుగా చేస్తూన్నా మా ఈ నిస్వార్థమైన ప్రజా పోరాటంపై పూర్తి బాధ్యత వహించి మాకు న్యాయం చెయ్యాలని మరోసారి డిమాండ్ చేస్తున్నాము. ప్రశాంతంగా ఉన్న తీనెపట్టు లాంటి మన పచ్చని ఉద్దానం భూ ప్రాంతాన్ని కదిపించవద్దని మనవి చేస్తున్నాము.కార్గో ఎయిర్ పోర్ట్ నిర్మాణాన్ని ప్రభుత్వం వెంటనే వెనక్కి తీసికోవాలని రైతులుగా డిమాండ్ చేస్తున్నామన్నారు.లేని ఏడల ఈ ప్రజా ఉద్యమాన్ని మరింత ఉదృతం చేసి గ్రామ గ్రామాన రైతులని ఐక్యం చేసి భవిష్యత్తు కార్యాచరణతో త్వరలో ప్రభుత్వం ముందుకు వస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో కార్గో ఎయిర్ పోర్ట్ వ్యతిరేక పోరాట కమిటీ అధ్యక్షులు కొమర వాసు,మీడియా వింగ్ కన్వీనర్ బత్తిని లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి జోగి అప్పారావు, బాధిత రైతులు నల్ల పరుశురాం, చిత్త కూర్మారావు,గుంటూ లోకనాథం,చిత్త గున్నయ్య, చిత్త సంతోష్, మాజీ సర్పంచ్ బడి సాంబమూర్తి,రత్నాల చలపతి, జుత్తు భూపతి, దున్న సురేష్, పొట్టి యర్రయ్య,తదితర మహిళలు, రైతులు యువకులు పాల్గొన్నారు.

# ఎల్‌నినో నేపథ్యంలో ఆరుతడి పంటల సాగుపై దృష్టి సారించాలి

● సన్న వరి సాగుతో ప్రభుత్వ బోనస్ పొందండి: మండల వ్యవసాయ అధికారి గీతా



**నంగునూరు, ప్రజావాణి,జూన్ 6:**వాతావరణ శాఖ ఎల్‌నినో ప్రభావం ముప్పు పొంచి ఉందని సూచించిన నేపథ్యంలో రైతులు వర్షాధార పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ఆరుతడి పంటల సాగుపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని నంగునూరు మండల వ్యవసాయ అధికారి గీతా సూచించారు. నంగునూరు మండలంలోని మైసంపల్లి గ్రామంలో శనివారం నిర్వహించిన గ్రామసభలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని రైతులను ఉద్దేశించి మాట్లాడారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో వర్షపాతం పరిస్థితులు అనిశ్చితంగా ఉండే అవకాశం ఉన్నందున రైతులు నీటి లభ్యతకు అనుగుణంగా పంటల ఎంపిక చేసుకోవాలని సూచించారు. అధిక నీటి అవసరం ఉండే పంటల కంటే తక్కువ నీటితో సాగు చేయగల ఆరుతడి పంటలను ఎంచుకోవడం ద్వారా నష్టాలను నివారించవచ్చని తెలిపారు. అలాగే ప్రభుత్వం ప్రోత్సహిస్తున్న సన్న వరి సాగు చేపట్టి ప్రభుత్వ బోనస్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని రైతులకు పిలుపునిచ్చారు.వ్యవసాయ శాఖ సూచనలను పాటిస్తూ శాస్త్రీయ పద్ధతుల్లో సాగు చేపడితే దిగుబడులు పెరగడంతో పాటు ఆదాయం కూడా మెరుగుపడుతుందని ఆమె పేర్కొన్నారు. రైతులు ఎప్పటికప్పుడు వ్యవసాయ అధికారుల సలహాలు తీసుకుంటూ పంటల నిర్వహణ చేపట్టాలని సూచించారు.అనంతరం ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంపై పంచాయతీ కార్యదర్శి సుద్దాల శ్రీకాంత్ గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఓటరు జాబితాలో పేర్లు నమోదు, సవరణలు, మార్పులు, తొలగింపుల కోసం ప్రభుత్వం కల్పించిన అవకాశాలను ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకుని తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని వివరించారు.కార్యక్రమంలో మైసంపల్లి సర్పంచ్ సోమిరెడ్డి నరేష్ రెడ్డి, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, రైతులు, మహిళలు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# హార్టికల్చర్ పాలిటెక్నిక్ డిప్లొమా-2026 ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం

**గరిదేపల్లి ప్రజావాణి జూన్ 6:**శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం (SKLTHU) ఆధ్వర్యంలో 2026-27 విద్యా సంవత్సరానికి రెండేళ్ల హార్టికల్చర్ పాలిటెక్నిక్ డిప్లొమా కోర్సు ప్రవేశాలకు దరఖాస్తులు కోరుతున్నట్లు రిజిస్ట్రార్ డా. ఎ. భగవాన్ తెలిపారు.అర్హత: పాలీసెట్-2026/ SSC లేదా తత్సమాన పరీక్ష ఉత్తీర్ణులు, ఇంటర్ ఫెయిల్ అభ్యర్థులు కూడా అర్హులు.దరఖాస్తుల స్వీకరణ చివరి తేదీ: 05-07-2026 దరఖాస్తు, ప్రాస్పెక్టస్ మరియు పూర్తి వివరాలు విశ్వవిద్యాలయ వెబ్‌సైట్ www.skltghu.ac.in లో అందుబాటులో ఉన్నాయి.శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలోని నాలుగు డిప్లొమా కళాశాలల్లో ఒకటైన డా. గంటా గోపాల్ రెడ్డి హార్టికల్చర్ పాలిటెక్నిక్, కృషి విజ్ఞాన కేంద్రం (KVK), గడ్డిపల్లిలో అందుబాటులో ఉంది. ప్రవేశాలకు సంబంధించిన వివరాల కోసం: 9603268682, 9121557037 నంబర్లకు సంప్రదించవచ్చు.

# రైతులకు ఊరట.. 25 వేల క్వింటాళ్ల సామర్థ్యం గల గోదాం ప్రారంభం

● ఎమ్మెల్యే చొరవతో ధాన్యం నిల్వ సమస్యకు చెక్



**బెజ్జంకి, జూన్ 6(ప్రజావాణి ):** సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలంలోని వివిధ ధాన్యం కొనుగోలు కేంద్రాల నుంచి ధాన్యం తరలింపులో ఎదురవుతున్న ఇబ్బందులను మార్కెట్ కమిటీ చైర్మన్ పులి కృష్ణ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ దృష్టికి తీసుకెళ్లారు.సమస్య తీవ్రతను గుర్తించిన ఎమ్మెల్యే సంబంధిత అధికారులతో వెంటనే మాట్లాడి చర్యలు చేపట్టారు.ఈ మేరకు తోటపల్లి పరిధిలోని శ్రీలక్ష్మి మిల్ వద్ద ఉన్న 25,000 క్వింటాళ్ల సామర్థ్యం గల గోదాంను ధాన్యం నిల్వ కోసం అందుబాటులోకి తెప్పించారు. దీంతో కొనుగోలు కేంద్రాల వద్ద నిల్వ సమస్య కొంత మేరకు పరిష్కారమయ్యే అవకాశం ఉందని అధికారులు తెలిపారు.ఈ సదుపాయాన్ని బెజ్జంకి మండల రైతులు, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు సద్వినియోగం చేసుకోవాలని ప్రజాప్రతినిధులు కోరారు. ధాన్యం తరలింపు ప్రక్రియను వేగవంతం చేయడానికి అవసరమైన చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు.

# కళ్లేపల్లిలో ప్రజా పాలనా ప్రగతి ప్రణాళిక గ్రామ సభ నిర్వహణ



**బెజ్జంకి, జూన్ 6 (ప్రజావాణి):**ప్రజా పాలనా ప్రగతి ప్రణాళికలో భాగంగా సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండల పరిధిలోని కళ్లేపల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ బిగుల్లా మోహన్ ఆధ్వర్యంలో గ్రామ సభ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆర్‌డబ్ల్యూఎస్ ఏఏఈ అనిత హాజరై ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలు, గ్రామాభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం, తాగునీటి సదుపాయాల మెరుగుదల తదితర అంశాలపై అవగాహనకల్పించారు.గ్రామాభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై సభలో చర్చించి, ప్రజల సమస్యలను తెలుసుకుని పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ శశి వినీత్ గౌడ్, గ్రామ కార్యదర్శి రాకేష్, ఏఈఓ సాయి, వార్డు సభ్యులు పబ్బతి విజయ, నిషాని అనిల్, మంకాళి మిథున్, కోరుకొప్పుల పార్వతి, బుర్ర పద్మ పాల్గొన్నారు. అలాగే ఉపాధ్యాయులు నజీర్, శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

# టీఎస్ఆర్టీసీ తెలంగాణ మజ్దూర్ యూనియన్ మంథని డిపో నూతన కమిటీ ఎన్నిక



**మంథని నియోజకవర్గం, జూన్ 6, ప్రజావాణి:**టీఎస్ఆర్టీసీ తెలంగాణ మజ్దూర్ యూనియన్ (టీఎంయూ) మంథని డిపో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ముఖ్య సలహాదారుగా వి. ఐలయ్య (ఏడీసీ), చైర్మన్‌గా ఎ. రమేష్ (డ్రైవర్), అధ్యక్షుడిగా ఎస్. శేఖర్ (డ్రైవర్), వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బి. జనార్ధన్ (కండక్టర్), ప్రధాన కార్యదర్శిగా కేకే. రెడ్డి (కండక్టర్), జాయింట్ సెక్రటరీగా ఎండీ. మునీర్ (కండక్టర్), చీఫ్ వైస్ ప్రెసిడెంట్‌గా కేఆర్. రావు (డ్రైవర్), కోశాధికారిగా బి. తిరుపతి (కండక్టర్) ఎన్నికయ్యారు.గ్యారేజ్ విభాగం ప్రధాన కార్యదర్శిగా జి. కృష్ణ (టైర్ మెకానిక్), మహిళా విభాగం ప్రధాన కార్యదర్శిగా ఎండీ. ఇంతియాజ్ బేగం (కండక్టర్), వైస్ ప్రెసిడెంట్‌గా ఎ. గోపి (డ్రైవర్), అసిస్టెంట్ సెక్రటరీగా ఎస్. రాజయ్య (డ్రైవర్) ఎన్నికయ్యారు. మొత్తం 40 మంది సభ్యులతో కార్యవర్గాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం డిపో మేనేజర్ సమక్షంలో, రీజినల్ కమిటీ సభ్యుల పాల్గొనికతో నూతన కమిటీ సభ్యులకు పరిచయ కార్యక్రమం నిర్వహించారు.

# రోడ్డు ప్రమాద మృతురాలి కుటుంబానికి పరామర్శ

● గోపాల్ రెడ్డి, శైలేందర్ రెడ్డి లు ఆర్థిక సహాయం



**జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్, ఎండపల్లి జూన్ 6(ప్రజావాణి):**జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం రాజారాంపల్లి గ్రామ కూడలి వద్ద శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో చర్లపల్లి గ్రామానికి చెందిన పత్తిపాక మునిలత మృతి చెందడం బాధాకరమని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు పేర్కొన్నారు. ఈ ప్రమాదంలో మరణించిన మునిలత కుటుంబ సభ్యులను శనివారం వారు పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు, మాజీ సింగిల్ విండో చైర్మన్ మద్దుల గోపాల్ రెడ్డి మాట్లాడుతూ.... నిండు ప్రాణం బలికావడం దురదృష్టకరమని, బాధిత కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అనంతరం వారి ఆర్థిక పరిస్థితిని గమనించిన గోపాల్ రెడ్డి తక్షణ సహాయం కింద రూ. 5వేల నగదును అందజేశారు. అలాగే, వెల్గటూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాటిపర్తి శైలేందర్ రెడ్డి తన వంతు సహాయంగా రూ. 2వేల నగదును బాధిత కుటుంబానికి అందించి ఓదార్చారు. ఈ కార్యక్రమంలో వారివెంట ఎండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గెల్లు చంద్రశేఖర్ యాదవ్, జనరల్ సెక్రటరీ కందికట్ల రాజేశం, సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు సంగ రమేష్ యాదవ్, పాక్స్ చైర్మన్ గూడా రాంరెడ్డి, చర్లపల్లి సర్పంచ్ పడిదం లావణ్య మొగిలి, పడకల్ సర్పంచ్ బెడ్డల ప్రవీణ్, జితేందర్, గాజుల విజయ్, గెల్లు శ్రీను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## షాద్ నగర్ నియోజకవర్గంలో లింగారెడ్డిగూడ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం..



● ఇద్దరు మైనర్ బాలురు మృతి

**షాద్ నగర్ ప్రజావాణి జూన్ 06** :షాద్‌నగర్: రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ పట్టణ శివారులోని లింగారెడ్డిగూడ గ్రామం సమీపంలో శనివారం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మైనర్ బాలురు దుర్మరణం పాలయ్యారు. బైక్‌పై ప్రయాణిస్తున్న ఇద్దరు బాలురు ప్రమాదంలో అక్కడికక్కడే మృతి చెందినట్లు సమాచారం.ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం, అత్యంత వేగంగా వెళ్తున్న బైక్ ముందుగా ఓ జేసీబీని ఢీకొని, అనంతరం ఎంఎస్ఎన్ బస్సును ఢీకొట్టినట్లు తెలిపారు. ప్రమాదం తీవ్రతకు బైక్ పూర్తిగా ధ్వంసమై, బాలురు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు.మృతుల వయస్సు సుమారు 16 సంవత్సరాల వరకు ఉంటుందని స్థానికులు చెబుతున్నారు. అయితే వారి పూర్తి వివరాలు ఇంకా తెలియరాలేదు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని దర్యాప్తు ప్రారంభించారు..

## జహీరాబాద్‌లో హైస్పీడ్ రైల్ స్టేషన్ కొనసాగించాలి: నెమలికొండ వేణుమాధవ్



**సంగారెడ్డి,మన సమగ్ర ప్రజావాణి జూన్ 6:** ముంబై--హైదరాబాద్ హైస్పీడ్ రైల్ (బుల్లెట్ ట్రైన్) ప్రాజెక్టులో పాత ఇూ=లో ప్రతిపాదించిన జహీరాబాద్ హైస్పీడ్ రైల్ స్టేషన్‌ను యథాతథంగా కొనసాగించాలని సామాజిక కార్యకర్త నెమలికొండ వేణుమాధవ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు జిల్లా మంత్రి దామోదర రాజనర్సింహ, పార్లమెంట్ సభ్యులు సురేష్ షెట్కర్, రఘునందన్ రావు, TGIIC చైర్‌పర్సన్ నిర్మలారెడ్డి, ఎమ్మెల్యేలు మాణిక్‌రావు, చింతా ప్రభాకర్, మహిపాల్‌రెడ్డి, మాజీ ఎంపీ బీబీ పాటిల్లకు బహిరంగ లేఖ రాశారు.జహీరాబాద్ స్టేషన్ తొలగింపు వల్ల సంగారెడ్డి జిల్లా అభివృద్ధి అవకాశాలు దెబ్బతింటాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. జహీరాబాద్‌లో హైస్పీడ్ రైల్ స్టేషన్ ఏర్పాటు ద్వారా పరిశ్రమలు, పెట్టుబడులు, ఉపాధి అవకాశాలు పెరగడంతో పాటు రైతులు, విద్యార్థులు, యువతకు ప్రత్యక్ష ప్రయోజనం చేకూరుతుందని పేర్కొన్నారు. జిల్లాకు వ్యూహాత్మకంగా కీలకమైన ఈ ప్రాజెక్టులో జహీరాబాద్‌కు తగిన ప్రాధాన్యం కల్పించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు.ఇప్పటికే జహీరాబాద్ ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీ కోసం రైతులు సుమారు 13 వేల ఎకరాల భూములను కోల్పోయారని, అదనంగా ఫార్మా సిటీ కోసం మరో 5 వేల ఎకరాల భూసేకరణ ప్రతిపాదనలు ఉన్నాయని వేణుమాధవ్ తెలిపారు. ఇంతటి త్యాగాలు చేసిన ప్రాంతానికి హైస్పీడ్ రైల్ స్టేషన్ కల్పించడం న్యాయసమ్మతమని అన్నారు.జిల్లా ప్రజలు, రైతులు, యువత, ప్రజాప్రతినిధులు రాజకీయాలకు అతీతంగా ఒక్కటై "జహీరాబాద్ హైస్పీడ్ రైల్ స్టేషన్ సాధన" కోసం ఉద్యమించాలని ఆయన పిలుపునిచ్చారు. "ఇది కేవలం ఒక స్టేషన్ కోసం పోరాటం కాదు.. సంగారెడ్డి జిల్లా భవిష్యత్తు కోసం చేస్తున్న ఉద్యమం" అని వేణుమాధవ్ పేర్కొన్నారు

## సంగారెడ్డి 19వ వార్డు ఎల్‌బీ నగర్‌లో ఉచిత వైద్య శిబిరం





**సంగారెడ్డి మన సమగ్ర ప్రజావాణి జూన్ :06**సంగారెడ్డి పట్టణంలోని 19వ వార్డు కౌన్సిలర్ గుర్రం ఝాన్సీ రమేష్ వారి చే ఎల్‌బీ నగర్‌లో వెల్నెస్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో స్థానిక ప్రజలకు ఉచిత ఆరోగ్య పరీక్షలు నిర్వహించి వైద్య సలహాలు అందించారు. రక్తపోటు, మధుమేహం తదితర సాధారణ ఆరోగ్య సమస్యలకు సంబంధించిన పరీక్షలు చేసి, అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ, ప్రజలు తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని, క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకున్నారు. కార్యక్రమంలో వార్డు ప్రజాప్రతినిధులు, వెల్నెస్ హాస్పిటల్ సిబ్బంది మరియు స్థానికులు పాల్గొన్నారు

## ఇందిరమ్మ ఇంటి స్థలం 60 గజాల నుంచి 80 గజాల వరకు పేంచాలి అని ప్రజలు ప్రభుత్వానికి డిమాండ్ చేస్తున్నారు



**మన సమగ్ర ప్రజావాణి జూన్ 06 సంగారెడ్డి జిల్లా ప్రతినిధి** ఇందిరమ్మ ఇల్లు పథకం చిన్న కుటుంబాలకు కొంతవరకు సరిపోతున్నా, పెద్ద కుటుంబాల అవసరాలను మాత్రం పూర్తిగా తీర్చలేకపోతుందనే విమర్శలు వినిపిస్తున్నాయి. పేద, మధ్యతరగతి కుటుంబాలకు సొంత ఇల్లు కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం చేపట్టిన ఈ పథకం మంచి ఉద్దేశంతోనే ప్రారంభమైనప్పటికీ, ప్రస్తుత డిజైన్ ప్రకారం ఇళ్ల విస్తీర్ణం పరిమితంగా ఉండటంతో పెద్ద కుటుంబాలకు ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ఒకే ఇంట్లో ఎక్కువ మంది సభ్యులు నివసించే కుటుంబాలకు గది విస్తీర్ణం, వసతులు తక్కువగా ఉండటం వల్ల సౌకర్యం తగ్గిపోతుందని స్థానికులు చెబుతున్నారు.ఈ నేపథ్యంలో ప్రజలు ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారు --- "చిన్న కుటుంబాలకు సరిపోయేలా ఇల్లు నిర్మిస్తే సరే, కానీ పెద్ద కుటుంబాలు ఎలా జీవించాలి? వారి అవసరాలను పరిగణలోకి తీసుకుని విస్తీర్ణం పెంచే ఆలోచన ఎందుకు చేయకూడదు?" అని డిమాండ్ చేస్తున్నారు.ప్రస్తుతం ఈ అంశంపై సామాజిక వర్గాల్లో చర్చ కొనసాగుతోంది. పథకాన్ని మరింత సమగ్రంగా, కుటుంబ పరిమాణాన్ని బట్టి సవరించాలని ప్రజలు కోరుతున్నారు.

## సతీష్ కుటుంబానికి ఆర్థిక సాయం



**చెన్నారావుపేట జూన్ 6 ప్రజావాణి** :మండల పరిధిలోని పాపయ్యపేట గ్రామానికి చెందిన కల్లూరి సతీష్ ఇటీవల మరణించగా, వారి కుటుంబానికి శనివారం ఆర్థిక సాయం అందజేశారు. సతీష్ మృతిపై వాట్సాప్ గ్రూప్ సభ్యులు మానవత్వంతో స్పందించి, రూ. 5,000 నగదును సేకరించారు. శోకతప్త కుటుంబ సభ్యులను పరామర్శించి ఈ సహాయాన్ని అందజేశారు. ఈ విపత్కర పరిస్థితుల్లో అండగా నిలిచిన గ్రూప్ సభ్యులకు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాషా, తన్వేష్, దుర్గేశ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్దానం లో కార్గో ఎయిర్ పోర్టు ఏర్పాటు చేస్తే మరో కొత్త ఉద్యమము తప్పదు

- పోలీస్ నిర్బంధాలతో ప్రజా ఉద్యమాలను ఆపలేరు..
- బాధిత రైతులకు న్యాయము జరిగే వరకు పోరాటము ఆగదు
- పోలీసు ఆటంకాలు మధ్య మధ్య చలో ఉద్దానం సభ జరిగింది.
- వామ పక్ష, విప్లవ, పౌర హక్కుల సంఘాల ఆధ్వర్యములో కార్గో ఎయిర్ పోర్ట్ వ్యతిరేక ఉద్యమము సాగింది.











**పలాస ప్రజావాణి ప్రతినిధి** శ్రీకాకుళం జిల్లాలో నీమందస మండలం మీల గంగువాడ గ్రామంలో కార్గో ఎయిర్ పోర్ట్ ప్రతిపాదనను చెయ్యాలని, బలవంతపు భూ సేకరణ ఆపాలని, పోలీసులు నిర్భందాన్ని ఎత్తి వెయ్యాలని కోరుతూ శనివారం ఛలో ఉద్దానం పేరిట నిర్వహించిన సభ పోలీసు నిర్బందాలు మధ్య విజయవంతంగా ముగిసింది.. ఈ సభకి వచ్చిన వామపక్ష, ప్రజా సంఘాల నాయకులని ప్రభుత్వం,పోలీసులు నిర్భందాన్ని విధించి వాళ్ళని మాట్లాడే స్వేచ్చను లేకుండా చెయ్యడాన్ని కార్గో ఎయిర్ పోర్ట్ బాధిత రైతులు తీవ్రంగా ఖండించారు.... పోలీసులుకు వ్యతిరేఖంగా నినాదాలు చేస్తూ ముందుకు సాగారు.భారత ప్రజాస్వామ్య దేశంలో ఉన్నమా లేక మరి ఏ ఇతర దేశాల్లో ఉన్నామని రైతులు తీవ్ర ఆగ్రహముతో రగిలిపోయారు. సానుభూతి తెలపడానికి వచ్చిన సిపిఎం జిల్లా కార్యదర్శి డి. గోవింద్,,పిఓడబ్ల్యూ కార్యదర్శి కుసుమ, కోనేరు రమేష్, పౌర హక్కుల సంఘం సభ్యులు పత్తిరి దానేష్,రైతు కూలీ సంఘం గొరకల బాలకృష్ణ, రాపాక మాధవరావు, జడ్డే అప్పయ్య,ఐ.ఎఫ్.టి యూ సభ్యులు జుత్తు వీరాస్వామి లాంటి వాళ్ళకి అరెస్టు చేసిన నిర్భందించిన అది వాళ్ళకి చెయ్యలేదని ఇది ముమ్మాటికీ మా కార్గో ఎయిర్ పోర్ట్ బాధిత రైతులకి చేసారని రైతులు వాపోయారు.ప్రభుత్వం అధికారులు పోలీసులు ఎన్ని ఇబ్బందిలు పెట్టినా సరే బాధిత రైతులుగా మా ప్రాణ త్యాగాలకైనా సిద్ధంగా ఉన్నాము. కానీ మా బంగారు పంట భూమిలని ఇవ్వలేమని మరోసారి ఈ సభ ద్వారా ప్రభుత్వంకి గుర్తు చేస్తున్నామన్నారు. స్టానిక ఎమ్ ఏల్ ఏ గార్కి మరోసారి గుర్తు చేస్తూ ఈ 20 నెలలుగా చేస్తూన్నా మా ఈ నిస్వార్థమైన ప్రజా పోరాటంపై పూర్తి బాధ్యత వహించి మాకు న్యాయం చెయ్యాలని మరోసారి డిమాండ్ చేస్తున్నాము. ప్రశాంతంగా ఉన్న తీనెపట్టు లాంటి మన పచ్చని ఉద్దానం భూ ప్రాంతాన్ని కదిపించవద్దని మనవి చేస్తున్నాము.కార్గో ఎయిర్ పోర్ట్ నిర్మాణాన్ని ప్రభుత్వం వెంటనే వెనక్కి తీసికోవాలని రైతులుగా డిమాండ్ చేస్తున్నామన్నారు.లేని ఏడల ఈ ప్రజా ఉద్యమాన్ని మరింత ఉదృతం చేసి గ్రామ గ్రామాన రైతులని ఐక్యం చేసి భవిష్యత్తు కార్యాచరణతో త్వరలో ప్రభుత్వం ముందుకు వస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో కార్గో ఎయిర్ పోర్ట్ వ్యతిరేక పోరాట కమిటీ అధ్యక్షులు కొమర వాసు,మీడియా వింగ్ కన్వీనర్ బత్తిని లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి జోగి అప్పారావు, బాధిత రైతులు నల్ల పరుశురాం, చిత్త కూర్మారావు,గుంటూ లోకనాధం,చిత్త గున్నయ్య, చిత్త సంతోష్, మాజీ సర్పంచ్ బడి సాంబమూర్తి,రత్నాల చలపతి, జుత్తు భూపతి, దున్న సురేష్, పొట్టి యర్రయ్య,తదితర మహిళలు, రైతులు యువకులు పాల్గొన్నారు.

## మొక్కులు తీర్చుకున్న భక్తులు.. రాజనాలబండ మహిమగా భావన





**మన ప్రజావాణి చౌడేపల్లి, జూన్ 6**అన్నమయ్య జిల్లా చౌడేపల్లి మండలంలోని సత్యప్రమాణాలకు ప్రసిద్ధి చెందిన రాజనాలబండ శనివారం భక్తులతో కిక్కిరిసింది. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో తరలివచ్చిన భక్తులు శ్రీ ప్రసన్న ఆంజనేయస్వామి, లక్ష్మీనరసింహస్వాములను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ ప్రధాన అర్చకులు కృష్ణమూర్తి ఆధ్వర్యంలో అభిషేకాలు, ప్రత్యేక అర్చనలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ ప్రాంగణంలో భక్తులు కొబ్బరికాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు. పుంగనూరు మండలం నేకొంది గ్రామపంచాయతీ పరిధిలోని ఇటుకనెల్లూరుకు చెందిన వి. శ్రీరాములు (గుర్రప్ప కుమారుడు) బావి మోటార్ దొంగిలించబడటంతో రాజనాలబండ స్వామివారికి మొక్కుకున్నారు. అనంతరం దొంగిలించబడిన మోటార్ తిరిగి లభించడంతో శనివారం ఆలయానికి వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కు తీర్చుకున్నారు.అలాగే అన్నమయ్య జిల్లా కలకడ మండలం వేణుగొండ పంచాయతీ గొల్లపల్లి గ్రామానికి చెందిన రెడ్డప్ప (లక్ష్మన్న కుమారుడు) తన పొలంలో టమాటా నారు దొంగిలించబడిందని ఇటీవల రాజనాలబండకు వచ్చి రసీదు కట్టి గ్రామస్తులను సత్యప్రమాణానికి రావాలని కోరారు. అయితే సత్యప్రమాణానికి ముందురోజే టమాటా నారు తిరిగి తన పొలంలో లభ్యమైంది. దీంతో ఆయన కూడా రాజనాలబండ ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి కృతజ్ఞతలు తెలిపారు. దీనిని స్వామివారి మహిమగా భావిస్తున్నట్లు పేర్కొన్నారు.రాజనాలబండలో జరిగే సత్యప్రమాణాలకు ప్రత్యేక ప్రాధాన్యత ఉందని భక్తులు తెలిపారు. కుటుంబ, ఆస్తి వివాదాల పరిష్కారం కోసం పలువురు భక్తులు దేవుడి సాక్షిగా సత్యప్రమాణాలు చేశారు.భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఆలయ నిర్వాహకులు తాగునీరు, క్యూలైన్లు, పార్కింగ్ తదితర సదుపాయాలు కల్పించారు. పోలీసులు ప్రత్యేక భద్రతా చర్యలు చేపట్టి శాంతిభద్రతలను పర్యవేక్షించారు.

# ఉద్దాన ప్రజలకు గుర్తుండిపోయేలా నగరంపల్లి సంబరాలు సాగుతున్నాయి..

- తొమ్మిది రోజులు గా జరుగుతున్న అమ్మవారి సంబరాలు
- సంబరాలకు ముఖ్య అతిథిగా వచ్చిన ఎమ్మెల్యే గౌతు శిరీష







**పలాస ప్రజావాణి ప్రతినిధి** శ్రీకాకుళం జిల్లాలో నీ పలాస నియోజక వర్గంలో నీ వజ్రపు కొత్తూరు మండలం లోని నగరంపల్లి లో తొమ్మిది రోజులు సంబరాలు జరుగుతున్న సందర్భంగా ఎన్నో సాంస్కృతి కార్యక్రమాలు జరుపుతున్నారు.ఈ సంబరాల్లో భాగంగా నగరంపల్లి గ్రామ పెద్దలు,ప్రజలు, గ్రామ కమిటీ ఆశీర్వాదంతో యువజన సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈవెంట్ కి దాదాపు నలుమూల గ్రామాలు నుంచి పెద్ద ఎత్తున జనాలు తరలివచ్చారు. ఈ కార్యక్రమాన్ని నగరంపల్లి యువత అందరూ పార్టిసిపేట్ చేస్తూ అందర్నీ అలరించారు. కార్యక్రమంలో భాగంగా భూలోకం టు యమలోకం వయా నగరంపల్లి కామెడీ స్కిట్ తో బాలకృష్ణ తన డైలాగులతో,వికాస్ చిత్రగుప్తుడిగా, బాయ్యా క్యారెక్టర్ లో సుధీర్ నితిన్, ఆర్.నారాయణమూర్తిగా ముఖేష్, మగధీరగా రోహిత్, బాహుబలి 1 గా జైపాల్ చౌదరి, బాహుబలి 2 జితేంద్ర (పండు )తాగుబోతులు వేషధారణలో పురుషోత్తం,జగదీష్, బటూలు గా ఢిల్లీ, నీలాద్రి, నంద, కుమార్ లు,సాంఘిక అరాచక వ్యక్తులు గెటప్ లో హరికృష్ణ, దినేష్ లు అందర్నీ అలరించారు. డాన్సులు ఆటపాటలతో అందర్నీ అలరించారు.ఈ కార్యక్రమానికి ఆధ్యాంతం సిస్టు మనోజ్ కుమార్ యాంకర్ గా వ్యవహరించడం జరిగింది . డాన్స్ మాస్టర్ బిల్లా కి అందరూ కూడా కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ గ్రామ పెద్దలు, ప్రజలు,గ్రామ కమిటీ, నగరంపల్లి యువజన సంఘం సభ్యులు, చుట్టుపక్కల గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## టేక్ డైవర్షన్ బోర్డులు, భారీకేడ్లు ఏర్పాటు చేయాలి :భాజపా మండల అధ్యక్షులు పారెల్లి మహేష్





**చిలుకూరు జూన్06(ప్రజావాణి):**బేతవోలు చిలుకూరు రహదారిలో ఉన్న ముక్త్యాల సాగర్ కెనాల్ పై బ్రిడ్జి నిర్మాణంలో దారి మళ్లింపు సరైన సూచన బోర్డులు, భారీకేడ్లు లేకపోవడంతో అటువైపు కొత్తగా వచ్చేవారు అవగాహన లేకపోవడంతో ప్రమాదానికి గురవుతున్నారు. రాత్రి కట్టవారిగూడెం కు చెందిన వాహనదారులు ప్రమాదానికి గురై కాలువలో పడిపోయినారు అదృష్టవశాత్తు మెత్తటి మట్టి కుప్పలు పై పడటంతో ఎటువంటి ప్రమాదం జరగలేదు. ఇప్పటికీ నాలుగైదు ప్రమాదాలు జరిగాయి. ఇప్పటికైనా కాంట్రాక్టర్లు, ఆర్అండ్ బి , ఇరిగేషన్ అధికారులు సరైన దారి మళ్లింపు చర్యలు చేపట్టాలని ఇటువంటివి పునరావృతం కాకుండా చూడాలని బిజెపి మండల పార్టీ అధ్యక్షులు పారెల్లి మహేష్ ఒక ప్రకటనలో పత్రికా విలేకరుల ద్వారా అధికారులకు తెలిపారు.


Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com

# పందిళ్ళపల్లి మత్స్య సొసైటీ లో ప్రక్షాళన జరిగేనా...!

- నూతన మత్స్యశాఖ సహాయ సంచాలకులు దారి చూపేనా..
- సొసైటీలో పరిధిలో కుంటలు విలీనం ప్రకారం చర్యలు ఉంటాయా..?
- దళారి లేని వ్యవస్థకు దారి చూపుతారా
- హక్కుల సాధన కోసం సమిష్టిగా ఉద్యమిస్తున్న మత్స్యకారులు


నిబంధనలకు విరుద్ధంగా ఉన్నా సరే.. ఊరకుంట మాటే..?


అక్రమాలు వెలుగులోకి... జోరుగా చేపల వేట

**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి:**ఖమ్మం జిల్లా చింతకాని మండలం పందిళ్ళపల్లి మత్స్య సహకార సంఘంలో గత సంవత్సరం నుండి నేటి వరకు పలు సమస్యలతో సొసైటీ సభ్యులు సతమతమవుతున్న నేపథ్యం. ప్రభుత్వ నిబంధనల ప్రకారం మత్స్యకారులకు చెందాల్సిన హక్కులపై జిల్లా రాష్ట్ర స్థాయిలో వినతి పత్రాలు అందించి సమస్యలు పరిష్కరించుకునేందుకు ప్రధానంగా పందిళ్ళపల్లి సొసైటీ పరిధిలో పందిళ్ళపల్లి పెద్ద చెరువు తో పాటు మరో మూడు కుంటలు ఉన్నట్లు ప్రభుత్వ రికార్డులు స్పష్టం చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో కొందరు మత్స్యకారులు దళారులుగా అవతారమెత్తి కొన్ని సంవత్సరాలుగా మత్స్యకారులకు న్యాయపరంగా అందాల్సిన హక్కులను మత్స్య సంపదను కొల్లగొడుతున్నట్లు స్థానిక పందిళ్లపల్లి బొప్పారం మత్స్యకారులు బహిరంగంగా ఆరోపిస్తున్నారు. కాగా సంవత్సరం సంఘం కు చెందిన మాజీ అధ్యక్షుడు సుమారు 3 లక్షల అరవై వేల రూపాయలు అక్రమంగా వసూలు చేసి దుర్వినియోగం చేసినట్లు ఆరోపణలు నిజం కావడంతో నేటి వరకు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం విశేషం. ఇటీవల బదిలీలలో భాగంగా జిల్లా మత్స్య శాఖ సహాయ సంచాలకులు బదిలీపై వెళ్లినట్లు తెలిసింది. ఇటీవల నూతన మత్స్య శాఖ సంచాలకులు జిల్లా కేంద్రానికి బదిలీపై వచ్చినట్లు ఈ సందర్భంలో కొందరు మత్స్యకారులు కలిసి సమస్యలను ప్రస్తావించినట్లు తెలిసింది. మన ప్రజావాణి ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో ప్రతినిధి వీరభద్రం సేకరించిన సమాచారం మేరకు పందిళ్ళపల్లి మత్స్య సొసైటీ పరిధిలో పందిళ్ళపల్లి బొప్పారం గాంధీనగర్ కాలనీ అనంతసాగర్ గ్రామాలకు చెందిన మత్స్యకారులు సంఘంలో సభ్యులుగా ఉండి కార్యకలాపాలు నిర్వహిస్తున్న నేపథ్యం. కాగా కొందరు అధికారుల పనితీరుతో పాటు సంఘంలోని కొందరు మత్స్యకారులు ఆర్థిక బలం పలుకుబడితో చెరువును కుంటలను లీజుకు తీసుకొని మత్స్యకారులకు చందాల్సిన మత్స్య సంపద ను అందించకుండా అక్రమ ఆర్జనకు పాల్పడుతున్నట్లు సాక్షాత్తు నాటి జిల్లా కలెక్టర్ మత్స్యశాఖ సహాయ సంచాలకులు ధ్రువీకరించారు. అయినప్ప టికీ కొందరు యధావిధిగా పెద్ద చెరువుతోపాటు కుంటలలో ప్రధానంగా ఊరకుంటలో ఆధిపత్యం కొనసాగిస్తున్నట్లు మత్స్యకారులు ఆరోపిస్తున్నారు. గత నెల 20వ తేదీన స్థానిక పందిళ్లపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో మత్స్యకారుల సర్వసభ్య సమావేశం లో సంఘం కార్యదర్శి పై కొందరు మత్స్యకారులు దౌర్జన్యానికి దిగినట్లు తెలిసిందే. ఈ మేరకు జిల్లా పోలీస్ కమిషనర్ కు బాధితులు పత్రం సమర్పించారని తెలిసింది.

కాగా ప్రభుత్వ రికార్డులు ప్రకారం పరిశీలిస్తే 2020 2021 సంవత్సరంలో గత ప్రభుత్వ హయాంలో పందిళ్ళపల్లి మత్స్య సొసైటీ పరిధిలో పెద్ద చెరువు ఊరకుంట ఇతర కుంటలు ఉన్నట్లు రికార్డులు స్పష్టం చేస్తున్నట్లు మత్స్య శాఖజిల్లా అధికారులే అంగీకరిస్తున్నారు. అయినప్పటికీ ప్రభుత్వం ఇచ్చే ఉచిత చేప పిల్లలను కొందరు లీజుకు తీసుకొని యధావిధిగా మత్స్యకారులకు కొంత నగదు ఇచ్చేందుకు తీవ్రంగా ప్రయత్నం చేసి మత్స్యకారులు ప్రధానంగా పందిళ్ళపల్లి బొప్పారం గ్రామాలకు చెందిన మత్స్యకారుల నుండి మెజార్టీ సంఖ్యలో వ్యతిరేకత రావడంతో వెనక్కి తగ్గినట్లు తెలిసింది. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ నూతన మత్స్య శాఖ సహాయ సంచాలకులు స్పందించి చొరవ తీసుకొని ప్రభుత్వ నిబంధనల ప్రకారం పందిళ్ళపల్లి బొప్పారం గ్రామాలకు చెందిన మత్స్యకారులకు న్యాయం చేయాలని పలువురు జిల్లా మత్స్యకారులు స్థానిక మత్స్యకారులు కోరుతున్నారు.

అందిన బైలా రికార్డులు.. లెక్కలు తేలని విస్తీర్ణం.. ఇంతకీ రెవెన్యూ నీటిపారుదల శాఖ రికార్డులలో ఏముందో... లాంటి వివరాలతో రేపటి కథనంలో వేచి చూడండి..!

## అశ్వారావుపేట నియోజకవర్గంలో బూత్ స్థాయి శిక్షణా తరగతులను విజయవంతంగా నిర్వహించిన ఎమ్మెల్యే జారె



**మన సమగ్ర ప్రజావాణి 06.06.2026, దమ్మపేట మండల ప్రతినిధి :**గౌరవ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ సారథ్యం లో దమ్మపేట మండలం పట్వారి గూడెంలోని చెలికాని ఆదెమ్మ ఫంక్షన్ హాల్‌లో అశ్వారావుపేట నియోజకవర్గ స్థాయి బూత్ లెవెల్ ఏజెంట్లు (BLAs), బూత్ లెవెల్ ఆఫీసర్లకు, (దీూాం) ప్రత్యేక శిక్షణా తరగతులు నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న,జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చీకటి కార్తీక్,అశ్వారావుపేట ఆత్మ కమిటీ చైర్మన్ సుంకవల్లి వీరభద్రరావు,నియోజకవర్గ బూత్ లెవెల్ ఏజెంట్ల ఇంచార్జ్ రాణా ప్రతాప్ రాథోడ్,ఆదివాసీ స్టేట్ కోఆర్డినేటర్ భూక్య టోక్యో నాయక్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు గద్దల రమేష్, కళాబృందం జిల్లా అధ్యక్షులు కిన్నెర లక్ష్మణ్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారె ఆదినారాయణ మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో బూత్ స్థాయి కార్యకర్తల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు.ఎన్నికల నిర్వహణ ఓటరు జాబితాల పరిశీలన ఓటర్లకు అవగాహన కల్పించడం వంటి అంశాలపై బూత్ స్థాయి ఏజెంట్లకు సమగ్రంగా అవగాహన కల్పించారు.ప్రతి బూత్‌లో సమర్థవంతంగా పనిచేస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు శిక్షణా కార్యక్రమంలో ఎన్నికల నిబంధనలు బూత్ నిర్వహణ, ఓటరు నమోదు ప్రక్రియ క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సమస్యల పరిష్కార మార్గాలపై విస్తృతంగా చర్చించి దిశానిర్దేశం చేశారు.

## రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ కార్యవర్గ సభ్యుడిగా గాధంశెట్టి శ్రీనివాసరావు..



**కోదాడ, జూన్ 06/ ప్రజావాణి** తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ నూతన కమిటీ లో అసోసియేట్ కార్యవర్గ సభ్యుడిగా సూర్యాపేట జిల్లా కోదాడకు చెందిన ఆర్యవైశ్య నాయకుడు గాధంశెట్టి శ్రీనివాసరావు నియమితులయ్యారు. ఈ మేరకు హైదరాబాద్ వాసవి భవన్ లో రాష్ట్ర కమిటీ నియామకల్లో భాగంగా జరిగిన కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు అమరవాది లక్ష్మీనారాయణ ఆయనకు నియామక పత్రాన్ని అందజేసి అభినందనలు తెలిపారు.?ఈ సందర్భంగా గాధంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఇంతటి బాధ్యతాయుతమైన పదవిని అప్పగించిన రాష్ట్ర అధ్యక్షుడు అమరవాది లక్ష్మీనారాయణకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే తనకు ఈ నియామకంలో పూర్తి సహకారం అందించిన రాష్ట్ర మహాసభ సీనియర్ నాయకులు ఊరే లక్ష్మణ్, రాష్ట్ర రాజకీయ కమిటీ వైస్ చైర్మెన్ ఓరుగంటి ప్రభాకర్, జిల్లా మహాసభ అధ్యక్షులు వెంపటి వెంకటేశ్వరరావు,మాజి అధ్యక్షులు చల్లా రామమూర్తి, మాజి అధ్యక్షులు మాశెట్టి అనంతరములు,కోదాడ పట్టణ అధ్యక్షులు పైడిమరి నారాయణరావులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఆర్యవైశ్యులను రాజకీయంగా చైతన్యవంతులను చేసేందుకు, మహాసభ బలోపేతానికి తన శాయశక్తులా కృషి చేస్తానని ఆయన స్పష్టం చేశారు.

# పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరల పెంపుతో ప్రజలపై భారాలు మోపడం దారుణం

- సీపీఐ(యమ్ యల్) లిబరేషన్ రాష్ట్ర పార్టీ






**పలాస ప్రజావాణి ప్రతినిధి :**దేశంలో ఎన్నికలు ముగిసిన వెంటనే పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ ధరలను వరుసగా పెంచుతూ ప్రజలపై భారీ ఆర్థిక భారాలు మోపుతున్న కేంద్ర బీజేపీ ప్రభుత్వ విధానాలను సీపీఐ(యమ్ యల్) లిబరేషన్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని ఆ పార్టీ జాతీయ పొలిట్ బ్యూరో సభ్యులు కామ్రేడ్ శంకర్ అన్నారు. శనివారము సీపీఐ(యమ్ యల్) లిబరేషన్ పార్టీ రాష్ట్ర కమిటీ సమావేశాలు రెండు రోజుల పాటు జరుగుతున్న సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో ప్రజలకు అనేక హామీలు ఇచ్చే బీజేపీ ప్రభుత్వం ఎన్నికలు ముగిసిన వెంటనే ప్రజా వ్యతిరేక విధానాలను అమలు చేయడం తన ఆనవాయితీగా మార్చుకుందని విమర్శించారు. ఇరాన్--ఇజ్రాయిల్ యుద్ధాన్ని సాకుగా చూపుతూ కేవలం నెల రోజుల వ్యవధిలోనే పలుమార్లు ఇంధన ధరలను పెంచడం ద్వారా సామాన్య ప్రజల జీవన వ్యయాన్ని మరింత పెంచిందన్నారు.

ఇంధన ధరల పెంపు ప్రభావం కేవలం వాహనదారులపైనే కాకుండా రవాణా ఖర్చులు పెరగడం ద్వారా నిత్యావసర వస్తువుల ధరలు కూడా పెరిగి పేద, మధ్యతరగతి ప్రజలపై అదనపు భారం పడుతుందని అన్నారు. మరోవైపు కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాల్లో అమలు అవుతున్న సంక్షేమ పథకాలకు నిధులు తగ్గించడం, ప్రజా సంక్షేమంపై కోతలు విధించడం ఆందోళనకరమని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చే ప్రతి ప్రజా వ్యతిరేక నిర్ణయాన్ని ప్రశ్నించకుండా అమలు చేయడంలో ముందుంటోందని విమర్శించారు. ప్రజలు నిరుద్యోగం, ధరల పెరుగుదల, వ్యవసాయ సంక్షోభం వంటి అనేక సమస్యలతో సతమతమవుతుంటే ప్రభుత్వాలు మాత్రం “పొదుపు” పేరుతో ప్రజలనే ఇబ్బందులకు గురిచేస్తున్నాయని అన్నారు. పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరల పెంపులను వెంటనే వెనక్కి తీసుకోవాలని, ప్రజలపై భారాలు మోపే విధానాలను నిలిపివేయాలని, సంక్షేమ పథకాలకు కోతలు విధించకుండా ప్రజల జీవనోపాధిని కాపాడే చర్యలు చేపట్టాలని సీపీఐ(యమ్ యల్) లిబరేషన్ పార్టీ డిమాండ్ చేస్తోందని ఆయన తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం పార్టీ ఆధ్వర్యంలో పోరాటాలను మరింత ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ (యమ్ యల్) లిబరేషన్ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ బుగత బంగారావు, కార్యవర్గ సభ్యులు నాగమణి, డీ హరినాథ్, రాష్ట్ర కమిటీ సభ్యులు ఉదయ్ కిరణ్, వాసుదేవ్ రావు, అరుణ, సన్యాసి రావు, జనార్ధన్, గొడుగు సత్యనారాయణ, లోకం భాస్కర్ రావు, ఒబయ్యా, వేమన, రామారావు, మరియు తదితరులు పాల్గొన్నారు

## ఉద్యమకారులకు న్యాయం జరిగే వరకూ పోరాటం ఆగదు.



**మన ప్రజావాణి. మంతిని ప్రతినిధి.** మంతని లో ఈరోజు తెలంగాణ ఉద్యమంలో ఫోరం రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు పోతూ జ్యోతి రెడ్డి మాట్లాడుతూ ఉద్యమకారులకు న్యాయం జరిగే వరకూ పోరాటం కొనసాగుతుందని తెలిపారు రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ చీమ శ్రీనివాస్ ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమకారులను ఏకంచేస్తూ అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పొ న్నం ప్రభాకర్ శ్రీధర్ బాబు ఉద్యమకారుల కమిటీ ఏర్పాటు చేసిన తర్వాత దానికి రాజకీయ కుట్రలు మొదలయ్యాయని అన్నారు ఉద్యమకారుల హక్కుల కోసం ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించని వారు ఇప్పుడు తెరపైకి వస్తున్నారని అన్నారు కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ఉద్యమకారుల అంశాలుచేర్చేందుకు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం కీలకపాత్ర పోషించిందని తెలిపారు జేఏసీపై తమకు గౌరవం ఉందని కానీ ఉద్యమకారుల కమిటీలో కొందరు ఆధిపత్యం చేస్తే సహించమని హెచ్చరించారు రాష్ట్ర ప్రభుత్వం నిజమైన ఉద్యోగాలను గుర్తించి వారికి న్యాయం చేయాలని అన్నారు.

# అభివృద్ధి పథకంలో పుల్కల్ మండలాన్ని ప్రథమ స్థానంలో నిలుపుతాం

- పుల్కల్ గ్రామ అభివృద్ధి కోసం మంత్రి దామోదర్ రాజనర్సింహ ఏ నలేని కృషి
- తమ మంత్రి దామోదర్ పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదు
- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దుర్గారెడ్డి





**ప్రజావాణి జూన్ 6. పుల్కల్ ప్రతినిధి:**సంగారెడ్డి జిల్లా పుల్కల్ మండలంలో ఉన్న ప్రతి ఒక్క గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు తమ మంత్రివర్యులైన వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ పుల్కల్ మండలాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు సిద్ధంగా ఉన్నారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దుర్గారెడ్డి అన్నారు ఈ సందర్భంగా వారు స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఉల్కల్ మండలంలో ఉన్న ప్రతి గ్రామానికి ప్రత్యేక నిధులు కేటాయించి అన్ని గ్రామా లను అభివృద్ధి పథంలో నడిపేందుకు మంత్రివర్యులు సిద్ధంగా ఉన్నారన్నారు ఇప్పటికే పలు గ్రామాలలో మంత్రివర్యులు కేటాయించిన ప్రత్యేక నిధులతో పలు గ్రామాలలో మంచినీటి బోర్లు వేయించారు మరికొన్ని గ్రామాలలో ఇతర పనులు చేయడం జరిగిందన్నారు కొన్ని గ్రామాలలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు సర్పంచ్ పదవులు చేపట్టిన వారు గెలిచి ఆరు నెలలు గడుస్తున్న గ్రామాల పట్ల ఏ మాత్రం శ్రద్ధ చూపకపోవడం దురదృష్టకరమన్నారు బి ఆర్ ఎస్ పార్టీ సర్పంచులు చేసింది ఏమీ లేదన్నారు పల్లెల్లో సర్పంచులు పట్టణాల్లో మొఖం వేయడం ఏంటని వారు ప్రశ్నించారు గత స్థానిక సంస్థల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో బి. ఆర్. ఎస్ సర్పంచులు పూర్తిగా విఫలం చెందారని ఆయన దుయ్యబట్టారు ప్రజల అభివృద్ధి కోసం అనునిత్యం పాటుపడే వ్యక్తి కేవలం దామోదర్ రాజనర్సింహ అని వారన్నారు అట్టి తమ నాయకుని పై అసత్య ఆరోపణలు ఎవరైనా చేస్తే వారు ఎంతటి వారైనా సహించేది లేదన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## రఘు కుటుంబానికి ఎమ్మెల్యే గండ్ర పరామర్శ



**ప్రజావాణి శాయంపేట:** మండల కేంద్రానికి చెందిన సామల రఘు అనారోగ్యంతో మృతి చెందారు. ఈ క్రమంలో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు శనివారం రఘు నివాసానికి వెళ్లి పరామర్శించారు. రఘు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. రఘు ముగ్గురు కూతుళ్లు ,భార్య రమాదేవిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. రఘు కుమార్తెలకు తన వంతు సహకారం అందిస్తానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే పేర్కొన్నారు. ధైర్యంగా ఉండాలని ధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మారేపల్లి రవీందర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి, మాజీ జెడ్పిటిసి చల్లా చక్రపాణి, మత్స్యగిరి స్వామి ఆలయ చైర్మన్ సామల బిక్షపతి, పోలీస్ రాజిరెడ్డి, చిందం రవి, తదితరులు పాల్గొన్నారు

## ఈరోజు అందోల్ జోగిపేట మున్సిపల్ ఆధ్వర్యంలో 99 రోజుల కార్యక్రమం లో భాగంగా గ్రామ సభ కార్యక్రమం



**మన సమగ్ర ప్రజావాణి జూన్ 06సంగారెడ్డి జిల్లా ప్రతినిధి** 10,11,12,16 వార్డులకు సంబదించిన ప్రజల సమస్యలు పరిష్కారం దిశగా ఈ కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమం లో మున్సిపల్ చైర్మన్ కృష్ణ రెడ్డి వైస్ చైర్మన్ ఆకుల సత్యనారాయణ (చిట్టిబాబు ) మున్సిపల్ కమీషనర్ తిరుపతి వార్డ్ కౌన్సిలర్లు రేఖ ప్రవీణ్, కల్పన నాగరాజు ,సరస్వతి నాగరాజు పట్లోళ్ల శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్లు సీనియర్ నాయకులు మున్సిపల్ సిబ్బంది పట్టణ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

# చదువే పిల్లల భవిష్యత్తుకు బాట

- బడిబాట కార్యక్రమంలో ఉపాధ్యాయులు పిలుపు





**బూర్గంపహాడ్/మన ప్రజావాణి (జూన్ 06):** ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా శని వారం రోజు గిరిజన ఆశ్రమ పాఠశాల (బాలురు) బూర్గంపహాడ్ ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో ఉప్పుసాక గ్రామపంచాయతీ పరిధిలోని రాజీవ్ నగర్ గ్రామంలో బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాల్లో విద్యార్థులకు అందిస్తున్న విద్యా, వసతి, ఆరోగ్య, పౌష్టికాహార సౌకర్యాల గురించి ఉపాధ్యాయులు గ్రామస్తులకు వివరించారు. గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించి, ప్రతి చిన్నారి విద్యను పొందేలా తల్లిదండ్రులను చైతన్యపరిచారు. ప్రభుత్వ పాఠశాలల్లో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే నాణ్యమైన విద్యాబోధన జరుగుతుందని తెలిపారు. అలాగే విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ, అనారోగ్యానికి గురైన వెంటనే వైద్యసేవలు అందించడం, ప్రతి పాఠశాలలో హెల్త్ కోఆర్డినేటర్ ద్వారా ఆరోగ్య పరిస్థితులను పర్యవేక్షించడం జరుగుతుందని వివరించారు. పౌష్టికాహారంతో పాటు సెమినార్ తరగతుల ద్వారా విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని బడిబాట కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రూప్లా, ప్రసాద్, గ్రామ పెద్దలు భద్రయ్య , దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

# చెరువును పరిశీలించిన ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి..



ప్రజా వాణి,వికారాబాద్ జిల్లా పరిగి,జూన్06: పట్టణంలోని కొత్తకుంట చెరువును ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి,పరిగి మున్సిపల్ నూతన కమిషనర్ కే.మల్లేష్,స్థానిక నాయకులు మరియు అధికారులతో కలిసి పరిశీలించారు.చెరువు ప్రస్తుత పరిస్థితి,అభివృద్ధి అవకాశాలు,పరిసర ప్రాంతాల పరిశుభ్రత,ప్రజలకు కలిగే ప్రయోజనాలపై ఎమ్మెల్యే అధికారులతో సమీక్ష నిర్వహించారు.చెరువు అభివృద్ధికి అవసరమైన చర్యలను వేగవంతంగా చేపట్టాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సమీక్షా సమావేశం





నంద్యాల జిల్లా శ్రీశైలం జూన్ 6 (ప్రజావాణి )పరిపాలనాంశాల పరిశీలనలో భాగంగా కార్యనిర్వహణాధికారి శ్రీ యం. శ్రీనివాసరావు ఈ రోజు ( 06.06.2026) సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.కార్యాలయ భవనములోని సమావేశమందిరంలో జరిగిన ఈ సమీక్షలో అన్ని విభాగాల యూనిట్ అధికారులు మరియు పర్యవేక్షకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యోగాంధ్ర కార్యక్రమాన్ని దేవస్థానం పరిధిలో పకడ్బందీగా నిర్వహించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించినట్లుగా ఈ నెల 8వ తేదీన గంగాధర మండపం వద్ద జరిగే యోగాంధ్ర కార్యక్రమానికి ఎటువంటి లోటుపాట్లు లేకుండా అన్నీ ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. అదేవిధంగా అంతర్జాతీయ యోగాదినోత్సవం సందర్భంగా జూన్ 21వ తేదీన జరగనున్న అంతర్జాతీయ యోగాదినోత్సవానికి సంబంధించిన ఏర్పాట్లన్నీ సమగ్రంగా ఉండాలన్నారు.యోగా శిక్షణా కార్యక్రమాన్ని 20వ తేదీ వరకు కూడా ప్రతీరోజు నిర్వహించాలన్నారు. యోగా కార్యక్రమాన్ని ప్రణాళికబద్ధంగా, సమర్థవంతంగా నిర్వహించి విజయవంతం చేయాలన్నారు.ఈ యోగా కార్యక్రమాలలో స్థానికులతో పాటు యాత్రికులను కూడా భాగస్వాములను చేయాలన్నారు. అనంతరం రానున్న వర్షాకాలం సందర్భంగా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి దిశానిర్దేశం చేశారు.ముఖ్యంగా డార్మిటరీలు, అన్ని భవనాలలోనూ ఎలక్ట్రికల్ వైరింగ్ పనులను క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. షార్టు సర్క్యూట్ జరగకుండా ఉండేందుకు తరుచుగా ఎలక్ట్రికల్ వైరింగ్ పనులను తనిఖీ చేస్తుండాలన్నారు. అన్నీ డార్మిటరీలలో కూడా విద్యుద్దీపాలు మరియు ఫ్యాన్లు సజావుగా పనిచేసేలా తగు చర్యలు చేపట్టాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. డార్మిటరీ పరిసరాలలో పారిశుద్ధ్య నిర్వహణ సజావుగా ఉండాలన్నారు. పరిసరాలలో చెత్తాచెదారం లేకుండా ఎప్పటికప్పుడు శుభ్రతాచర్యలు చేపట్టాలన్నారు. ముఖ్యంగా పిచ్చిమొక్కలు తొలగించేందుకు జంగిల్ క్లియరెన్స్ పనులు చేపట్టాలన్నారు.అదేవిధంగా అన్ని డార్మిటరీలలో కూడా అన్నీ మరమ్మతులు చేపట్టాలన్నారు. శౌచాలయాల శుభ్రతపట్ల నిరంతరం శ్రద్ధవహిస్తుండాలన్నారు.

# ధాన్యం అన్‌లోడ్‌లో జాప్యం..

- రాజీవ్ రహదారిపై రైతుల బైఠాయింపు



బెజ్జంకి, జూన్ 6(ప్రజావాణి):సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలం తోటపల్లి శివారులోని రాజీవ్ రహదారిపై శనివారం రైతులు బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు.మూడు రోజులుగా ధాన్యం అన్‌లోడ్ కాకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.రైతుల కథనం ప్రకారం, బెజ్జంకి ఐకేపీ కొనుగోలు కేంద్రంలో ధాన్యాన్ని లోడ్ చేసి మండల కేంద్రంలోని గోదాంకు తరలించినప్పటికీ అక్కడ నిల్వ సామర్థ్యం లేకపోవడంతో ట్రాక్టర్ల బారులు తీరాయి.అనంతరం ధాన్యాన్ని తోటపల్లి శివారులోని ఓ ప్రైవేట్ గోదాంకు మళ్లించినట్లు తెలిపారు.అయితే అక్కడికి చేరుకున్న తర్వాత కూడా ధాన్యాన్ని అన్‌లోడ్ చేయకపోవడంతో మూడు రోజులుగా ట్రాక్టర్లలోనే ధాన్యం ఉంచాల్సి వస్తోందని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అకాల వర్షాల భయం ఒకవైపు, ట్రాక్టర్ల అద్దె ఖర్చులు మరోవైపు తమపై అదనపు భారం మోపుతున్నాయని వాపోయారు.ధాన్యం అన్‌లోడ్ ప్రక్రియలో ఏర్పడిన జాప్యంతో రైతులు తీవ్ర నష్టాలు చవిచూడాల్సిన పరిస్థితి నెలకొందని పేర్కొన్నారు.సమస్యను వెంటనే పరిష్కరించి గోదాంల వద్ద అన్‌లోడ్ ప్రక్రియను వేగవంతం చేయాలని, రైతులు మరింత నష్టపోకుండా చర్యలు తీసుకోవాలని నిరసనలో పాల్గొన్న రైతులు అధికారులను డిమాండ్ చేశారు.

# మద్దిశెట్టి సామేలు దాఖలు చేసిన ఆర్టీఐ ఫిర్యాదుపై తెలంగాణ సమాచార కమిషన్ స్పందన

- సంబంధిత అధికారులకు నోటీసులు జారీ


GOVERNMENT OF TELANGANA
Please treat this as "MOST URGENT"

భద్రాద్రి జిల్లా బ్యూరో/మన ప్రజావాణి (జూన్ 06): తెలంగాణ రాష్ట్ర భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం సరోజనపురం గ్రామానికి చెందిన ఎన్సీపీ పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యులు, తెలంగాణ -- ఆంధ్రప్రదేశ్ -- ఒడిశా రాష్ట్రాల ఇన్‌చార్జ్ మద్దిశెట్టి సామేలు దాఖలు చేసిన ఆర్టీఐ ఫిర్యాదుపై తెలంగాణ రాష్ట్ర సమాచార కమిషన్ స్పందించారు. ఫిర్యాదు నెం. 4490/ఎస్ఐసి-ఏఆర్/2025 కు సంబంధించి తెలంగాణ రాష్ట్ర సమాచార కమిషన్, హైదరాబాద్ ఆదేశాల మేరకు ఖమ్మం జిల్లా కలెక్టర్ కార్యాలయం ద్వారా సంబంధిత అధికారులకు నోటీసులు జారీ చేయబడినట్లు అధికారిక పత్రాల ద్వారా వెల్లడైంది. ఈ వ్యవహారంలో సత్తుపల్లి తహసీల్దార్ కార్యాలయానికి చెందిన ప్రజా సమాచార అధికారిని (పిఐఓ) పూర్తి వివరాలతో కూడిన అఫిడవిట్, సంబంధిత రికార్డులతో సమాచార కమిషన్ విచారణకు హాజరు కావాలని ఆదేశాలు జారీ చేసినట్లు సమాచారం. ప్రజలకు సమాచారం హక్కు చట్టం కింద సమాచారం అందించడం ప్రతి ప్రభుత్వ శాఖ బాధ్యత అని, ప్రజల హక్కుల పరిరక్షణ కోసం తాను చట్టబద్ధంగా పోరాటం కొనసాగిస్తున్నట్లు మద్దిశెట్టి సామేలు తెలిపారు. ప్రభుత్వ శాఖల్లో పారదర్శకత, జవాబుదారీతనం పెరగడానికి ఆర్టీఐ చట్టం ఎంతో ఉపయోగపడుతుందని, ప్రజలు తమ హక్కుల కోసం చట్టబద్ధ మార్గాల్లో ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు.

# దళితబంధు సాధన సమితి సభ్యులకు న్యాయం చేస్తాను ఎస్సీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ వినతి పత్రం

- దళితబందు నిధులు విడుదలకు సహకరిస్తా
- దళితబంధు సాధన సమితి నాయకులు







జమ్మికుంట జూన్ 06 (ప్రజావాణి)నిన్న కరీంనగర్ ఆర్ అండ్ బీ గెస్ట్ హౌసులో ఎస్సీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ని కలిసిన దళితబంధు సాధన సమితి నాయకులు హుజురాబాద్ నియోజకవర్గంలో పెండింగ్ లో ఉన్న రెండవ విడత దళితబంధు నిధులు మంజూరు వేగవంతం చేయాలని మంత్రిని కోరడం జరిగిందిఅడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ దళితబంధు పథకం ద్వారా అర్హులైన వారికి తప్పకుండా మిగులు మొత్తాన్ని మంజూరు చేయడానికి ఎస్సీ కార్పొరేషన్ అధికారులతో మాట్లాడి వెంటనే మంజూరు ప్రక్రియ మొదలుపెట్టే విధంగా కృషి చేస్తానని తెలిపారుదళితబంధు సాధన సమితి నాయకులు కొలుగూరి నరేష్ మాట్లాడుతూ దళితబంధు రెండవ విడత నిధులు మంజూరు కోసం మంత్రికి వినతి పత్రం అందజేశారు 22 నెలలు దళితబంధు కోసం పోరాటం చేసిన కొంత మందికి వెంటనే మంజూరు చేయాలని కోరగా మంత్రి సానుకూలంగా స్పందించి కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు వారికి దళితబంధు సాధన సమితి పక్షాన కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం అలాగే హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ ఒడితేలా ప్రణవ్ బాబు కి ధన్యవాదాలు తెలిపారు జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ కి కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో దళితబంధు సాధన సమితి నాయకులు కొలుగూరి నరేష్ కోడెపాక రక్షిత్ అకినపల్లి జయ జీడి అరుణ గూడెపు వంశీకృష్ణ పాత రాజేష్ గడ్డం సతీష్ రాజేష్ శ్రీనివాస్ బన్నీ రంజిత్ శ్రీలత తదితరులు పాల్గొన్నారు

# సంగారెడ్డి లో మరో 210 మంది చిన్నారులకు సైకిళ్ళు అందజేసిన జగ్గారెడ్డి









సంగారెడ్డి మన సమగ్ర ప్రజావాణి జూన్ :06:టీపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ఆధ్వర్యం లో చిన్నారులకు విడతలవారీగా సైకిళ్ళ పంపిణీ కార్యక్రమం కొనసాగుతోంది. ఇప్పటి వరకు 400 మంది చిన్నారులకు సైకిళ్ళు పంపిణీ చేసిన జగ్గారెడ్డి శనివారం మరో 210 మంది చిన్నారులకు సైకిళ్ళు పంపిణీ చేశారు. చిన్నారుల్లో ఉత్సాహం, ఆరోగ్యం, చదువు పట్ల ఆసక్తి పెంచడమే లక్ష్యంగా జగ్గారెడ్డి ఈ కార్యక్రమం చేపడుతున్నారు. స్థానిక పిఎస్సార్ గార్డెన్ లో ఈ సైకిళ్ళ పంపిణీ కార్యక్రమం జరిగింది. ప్రతీ ఒక్క చిన్నారికి జగ్గారెడ్డి స్వయంగా సైకిల్ అందజేశారు. ఐదు సంవత్సరాలు మొదలుకుని 15 సంవత్సరాల వరకు ఉన్న పిల్లలకు సైకిళ్ళు అందజేశారు. చిన్నారులకు,బాలురకు, బాలికలకు ప్రత్యేకంగా సైకిళ్ళు అందజేశారు.గత వారం టోకెన్ లు ఇచ్చిన వారికి శనివారం సైకిళ్ళు పంపిణీ చేశారు. టోకెన్ లు లేని చిన్నారుల కు మరోసారి సైకిల్ లు పంపిణీ చేసేందుకు వీలుగా అందరి చిన్నారుల ఆధార్ కార్డు, పేరెంట్స్ ఫోన్ నెంబర్స్ తో కూడిన వివరాలు తీసుకోవాలని జగ్గారెడ్డి నిర్వాహకులకు సూచించారు.సైకిళ్ళు రాని చిన్నారులు ఎవరు ఆందోళన పడవద్దని, పేర్లు నమోదు చేసుకున్న వారందరికీ సైకిళ్ళు పంపిణీ చేస్తానని జగ్గారెడ్డి హామీ ఇచ్చారు ఈ కార్యక్రమం లో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జార్జ్,టౌన్ ప్రెసిడెంట్ కిరణ్ గౌడ్, నాయకులు కూన సంతోష్, మహేష్ , సుదీప్ తదితరులు పాల్గొన్నారు

# యువత శివాజీని ఆదర్శంగా తీసుకోవాలి

- నియోజకవర్గంలోని సాగునీటి సమస్యలు పరిష్కరిస్తా..
- మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్






జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్, ఎండపల్లి జూన్ 6 (ప్రజావాణి):ఛత్రపతి శివాజీ మహారాజ్ గొప్ప వీర యోధులని, నేటి తరం యువత ఆయనను ఆదర్శంగా తీసుకొని పట్టుదలతో లక్ష్యాలను సాధించాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పిలుపునిచ్చారు. జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం కొత్తపేట గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఛత్రపతి శివాజీ విగ్రహాన్ని శనివారం ఆయన ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జరిగిన సభలో మంత్రి మాట్లాడుతూ... శివాజీ చేసిన వీరోచిత పోరాటం వల్లే నేడు మనం స్వేచ్ఛగా జీవించగలుగుతున్నామని కొనియాడారు. విగ్రహ ఏర్పాటుకు సహకరించిన ప్రతి ఒక్కరికీ మంత్రి ధన్యవాదాలు తెలిపారు. నియోజకవర్గంలో సాగునీటి కష్టాలను తీర్చేందుకు ప్రాజెక్టుల నిర్మాణాన్ని వేగవంతం చేస్తున్నట్లు మంత్రి వెల్లడించారు. మేడారం రిజర్వాయర్ నుండి కొత్తపేట వరకు 11 గ్రామాలకు మేలు చేసే సాగునీటి పనులను త్వరలోనే పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. అలాగే ముంజంపల్లి, మారేడుపల్లి గ్రామాలకు నీరందించే 11ఎల్ కాలువ పనులను పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. నియోజకవర్గంలోని పత్తిపాక రిజర్వాయర్, అక్కపల్లి ఎత్తిపోతల పథకం మరియు రోళ్ళవాగు ప్రాజెక్టులను పూర్తి చేసి ప్రతి గ్రామానికి సాగునీరు అందించాలని ఇటీవలే రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని కలిసి విన్నవించినట్లు పేర్కొన్నారు. కొత్తపేట గ్రామంలోని ఇతర సమస్యలను కూడా దశలవారీగా పరిష్కరిస్తామని మంత్రి స్థానికులకు భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జీ రెడ్డి మహేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మద్దుల గోపాల్ రెడ్డి, కొమ్ము రాంబాబు, రావు హనుమంతరావు, ఎండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గెల్లు చంద్రశేఖర్ యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి కందికట్ల రాజేశం, వెల్గటూర్ మండల అధ్యక్షుడు తాటిపర్తి శైలేందర్ రెడ్డి, ఎలుక రాజు యాదవ్, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు సంఘ రమేష్ యాదవ్, పడకల్ సర్పంచ్ బెద్దల ప్రవీణ్, పోలోజు శ్రీనివాస్, సుగ్రీవ రావు పార్టీ కార్యకర్తలు, మాజీ ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# మీసేవ దరఖాస్తుల పరిశీలన పూర్తిగా ఆన్‌లైన్‌లోనే

- జీపీఓలు, ఆర్ఐలకు అవగాహన కల్పించిన ఈ-డిస్ట్రిక్ట్ మేనేజర్ సైదేశ్వరరావు





భద్రాద్రి జిల్లా బ్యూరో/మన ప్రజావాణి (జూన్ 06): మీసేవ ద్వారా అందిస్తున్న వివిధ ధృవపత్రాల జారీ ప్రక్రియను మరింత పారదర్శకంగా, వేగవంతంగా నిర్వహించేందుకు ప్రభుత్వం అమలు చేస్తున్న డిజిటల్ విధానాలపై ఈ-డిస్ట్రిక్ట్ మేనేజర్ సైదేశ్వరరావు అవగాహన కల్పించారు. చంద్రుగొండ తహసీల్దార్ జగదీశ్వర ప్రసాద్, అన్నపురెడ్డిపల్లి తహసీల్దార్ స్వర్ణ ఆధ్వర్యంలో ఆయా మండలాల జీపీఓలు, ఆర్ఐలు, మీసేవ వీఎల్ఈలు, సెక్షన్ అధికారులతో సమావేశం నిర్వహించి మీసేవ దరఖాస్తుల పరిశీలన, ధృవపత్రాల జారీ ప్రక్రియపై సమీక్షించారు. ఈ సందర్భంగా సైదేశ్వరరావు మాట్లాడుతూ మీసేవ ద్వారా దరఖాస్తు చేసుకునే ఆదాయ, కుల, నివాస, కుటుంబ సభ్యుల ధృవపత్రాలు, ఈబీసీ, ఓబీసీ తదితర సేవల దరఖాస్తుల పరిశీలన పూర్తిగా ఆన్‌లైన్‌లోనే నిర్వహించబడుతుందని తెలిపారు. దరఖాస్తుదారులు అప్లోడ్ చేసిన పత్రాలను మాత్రమే జీపీఓలు, ఆర్ఐలు పరిశీలించి, అర్హత మేరకు ఆమోదం లేదా తిరస్కరణ నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు. భౌతిక పత్రాలను స్వీకరించాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. ప్రభుత్వం అందుబాటులోకి తీసుకొచ్చిన జిపిఓలు GPOs & ఏంఆర్ఐ వెరిఫికేషన్ మొబైల్ అప్లికేషన్ వినియోగంపై అధికారులకు ప్రత్యేకంగా అవగాహన కల్పించారు. యాప్ ద్వారా దరఖాస్తుల పరిశీలనను వేగవంతంగా, పారదర్శకంగా నిర్వహించవచ్చని వివరించారు. ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని సూచించారు. మీసేవ కేంద్రాల నిర్వాహకులు ప్రభుత్వం నిర్ణయించిన రుసుములను మాత్రమే వసూలు చేయాలని, అదనపు రుసుములు వసూలు చేయరాదని తెలిపారు. దరఖాస్తుల నమోదు సమయంలో వివరాలు సక్రమంగా నమోదు చేయాలని, డేటా ఎంట్రీలో పొరపాట్లు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అలాగే ధృవపత్రాల జారీ అనంతరం సంబంధిత రికార్డులను సక్రమంగా నిర్వహించాలని పేర్కొన్నారు. మీసేవ సేవలకు సంబంధించిన సాంకేతిక లేదా పరిపాలనా సమస్యలు ఎదురైనప్పుడు మండల స్థాయి జీపీఓ, ఆర్ఐ లేదా తహసీల్దార్‌ను సంప్రదించాలని తెలిపారు. ప్రజలకు నాణ్యమైన సేవలు అందించేందుకు అధికారులు, మీసేవ కేంద్రాల నిర్వాహకులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ సమావేశంలో చంద్రుగొండ, అన్నపురెడ్డిపల్లి మండలాల జీపీఓలు, ఆర్ఐలు, మీసేవ వీఎల్ఈలు, సెక్షన్ అధికారులు పాల్గొన్నారు.

# ఎస్.ఐ.ఆర్. కార్యక్రమాన్ని పారదర్శకంగా, నిష్పాక్షికంగా నిర్వహించాలి

- జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్
- ఎస్.ఐ.ఆర్ కార్యక్రమం ప్రక్రియను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్





**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి :**ప్రతి అర్హుడి పేరు ఓటరు జాబితాలో ఉండేలా చూసే ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియే స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ అని సరైన ఓటరు జాబితా బలమైన ప్రజాస్వామ్యానికి పునాదిగా నిలుస్తుందని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు. శనివారం మధిర నియోజకవర్గం లో జిల్లా కలెక్టర్ పర్యటించారు. మధిర మండలంలోని జాలిముడి గ్రామంలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్(ఎస్ఐఆర్) మ్యాపింగ్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. అదనపు కలెక్టర్ పి.శ్రీనివాసరెడ్డి తో కలిసి కలెక్టర్ గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ ఓటర్లను కలిసి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం ద్వారా ప్రతి ఓటరు వివరాలను క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలిస్తూ, మ్యాపింగ్ ప్రక్రియ మరింత వేగవంతంగా చేయాలని అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం ఎలాంటి పొరపాట్లు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని, ఎస్ఐఆర్ మ్యాపింగ్ ప్రక్రియలో బీఎల్ఓల పని తీరును నిరంతరం పర్యవేక్షిస్తూ, లక్ష్యాలకు అనుగుణంగా వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. క్షేత్రస్థాయిలో ఖచ్చితమైన ధృవీకరణ, సరైన డేటా నమోదు, పారదర్శకత తో పని చేయాలన్నారు. ఎస్ఐఆర్ లో భాగమైన మండలాలు, కార్పోరేషన్, మున్సిపాలిటీ సంబంధించి ప్రతి ఓటర్లను మ్యాపింగ్ చేసే విధంగా టార్గెట్ పెట్టుకొని వంద శాతానికి చేరుకోవాలన్నారు.ప్రత్యేక సమగ్ర ఓటరు సవరణ ప్రక్రియను జూన్ 24 నుంచి జులై 25 వరకు చేపట్టనున్నా రన్నారు. డబుల్ ఓట్లు, మరణించిన ఓటర్ల వివరాలను ధృవీకరించి, తొలగింపు ప్రక్రియ చేపట్టాలని సూచించారు. బదిలీ ఓటర్లు, మరణించిన ఓటర్ల వివరాలను సక్రమంగా పరిశీలించి, రికార్డులను నవీకరించాలని తెలిపారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రధాన లక్ష్యం, ఎన్నికల సిబ్బంది విధులు, పౌరుల భాగస్వామ్యం, ఓటర్ల జాబితాలో పేర్ల నమోదు, మార్పులు, తొలగింపులు వంటి అంశాలపై అవగాహన పెంచడం ద్వారా ప్రతి అర్హ పౌరుడు ఎన్నికల ప్రక్రియలో భాగస్వామి కావడానికి సహకరించాలని అధికారులు కృషి చేయాలన్నారు. ఓటర్లు అందరూ ఈ ప్రత్యేక సవరణ కార్యక్రమంలో పాల్గొని సరైన వివరాలు అందించేలా తద్వారా ఖచ్చితమైన ఓటరు జాబితా తయారీలో రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోరారు. బీఎల్‌వోలు ఇంటింటికి వెళ్లి ఎన్యూమరేషన్ ఫారమ్‌ల పంపిణీ, సేకరణ కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. అర్హులైన ప్రతి ఓటరును జాబితాలో చేర్చి, అనర్హులైన ఓటర్ల వివరాలను తొలగించే ప్రక్రియను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. ఎస్ఐఆర్ కార్యక్రమం ద్వారా శాశ్వతంగా వలస వెళ్లిన ఓటర్లు, మరణించిన ఓటర్ల వివరాల తొలగింపు, డబుల్ ఎంట్రీల తొలగింపు జరుగుతుందని తెలిపారు. జూన్ 25 నుండి జూలై 24 వరకు బూత్ లెవల్ అధికారులు ప్రతి ఇంటిని సందర్శించి ఓటర్ల వివరాలను పూర్తి స్థాయిలో ధృవీకరించాలని ఆదేశించారు. ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని అత్యంత పకడ్బందీగా నిర్వహించాలని, ప్రతి అర్హమైన ఓటరుని గుర్తించి జాబితాలో చేర్చాలని తెలిపారు. డ్రాఫ్ట్ ఓటరు జాబితా సిద్ధం చేసే ముందు ప్రతి వివరాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. ప్రతి బీఎల్‌వోకు ఎస్ఐఆర్ నిబంధనలు, విధి విధానాలు, ఫీల్డ్ వెరిఫికేషన్ విధానం, ఫారాల నిర్వహణపై పూర్తి అవగాహన, పట్టు ఉండేలా శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. శిక్షణ కోసం అవసరమైన అన్ని ఏర్పాట్లు సమయానికి పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాస్, తహసీల్దార్ రాంబాబు, అన్సరీ, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎర్రుపాలెంలో గేదెల దొంగల ముఠా అరెస్ట్

- గంపలగూడెం, బోనకల్లు, చింతకాని లో వరుస గేదెల చోరీలు మోటార్ల దొంగతనాలు ముఠా పట్టివేత



**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి :**ఖమ్మం జిల్లాలోని బోనకల్ చింతకాని మండలాలలో వరుస గేదెల చోరీలకు మోటర్ల దొంగతనాలకు పాల్పడుతున్న ముఠాతో పాటురెండు అశోక్ లేలాండ్ వాహనాలు స్వాధీనం చేసుకొని నలుగురిని అదుపులోకి తీసుకొని రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన ఎన్టీఆర్ జిల్లా పెనుగంచిప్రోలు ప్రాంతానికి చెందిన కంభం సాయి, పెనుగొండ సాయి, ఓర్సు గోపాలకృష్ణ, ముద్రకోల గోపీచంద్‌లను పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. కాగా నిందితులపై గంపలగూడెం, బోనకల్లు, చింతకాని తదితర ప్రాంతాల్లో గేదెలు, మోటార్ల దొంగతనాలకు సంబంధించిన పలు కేసులు నమోదైనట్లు సీఐ మధు తెలిపారు.

# గద్దలపల్లిలో గ్రామసభ నిర్వహణ



**మంథని నియోజకవర్గం, జూన్ 6, ప్రజావాణి:** మంథని మండలంలోని గద్దలపల్లి గ్రామంలో సర్పంచ్ తోంబురపు సుజాత అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. గ్రామ కార్యదర్శి, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. గ్రామ సమస్యలను సత్వరమే పరిష్కరిస్తామని ఉపసర్పంచ్ తెలిపారు. విద్యుత్ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని సర్పంచ్ పేర్కొన్నారు. వర్షాకాలంలో కాచి చల్లార్చిన నీరు మాత్రమే తాగాలని వైద్య సిబ్బంది సూచించారు. ఓటర్ల జాబితా సవరణపై రెవెన్యూ అధికారులు అవగాహన కల్పించగా, విద్యుత్ లీకేజీలపై ఫిర్యాదులు అందితే వెంటనే పరిష్కరిస్తామని విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు. గ్రామస్థులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# నిద్రిస్తున్న మహిళపై దూసుకెళ్లిన కారు

- చికిత్స పొందుతూ మహిళ మృతి



**నంగనూరు, జూన్ 06 :**సిద్ధిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రంలో శుక్రవారం అర్ధరాత్రి నిద్రిస్తున్న మహిళ పైకి కారు దూసుకెళ్లడంతో ఆ మహిళ మృతి చెందింది. గ్రామానికి చెందిన బడే భూలక్ష్మి (54) తన ఇంటి ముందు సీసీ రహదారిపై శుక్రవారం రాత్రి నిద్రించింది. భూలక్ష్మి గాఢ నిద్రలో ఉన్న సమయంలో అర్ధరాత్రి వేగంగా వచ్చిన టీఎస్ 35 జీ 2240 నెంబరు గల షిఫ్ట్ కారు ఆమె పైకి దూసుకెళ్లింది. దీంతో భూలక్ష్మికి తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే నంగునూరులోని ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లగా చికిత్స పొందుతూ చనిపోయింది. భూలక్ష్మి అల్లుడు గజ్వేల్ అనిల్ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని ఈ ఘటనకు కారణమైన మద్దూరు గ్రామానికి చెందిన కారు యజమాని సలాధి హరికృష్ణపై కేసు నమోదు చేసినట్లు రాజగోపాలపేట ఎస్సై వివేక్ తెలిపారు.

# గిరిజన సంక్షేమశాఖలో టెండర్ లు విడుదల

- టెండర్ దారులు విద్యార్థులకు నాణ్యమైన వస్తువులు, కూరగాయలు, ఇతర వస్తువులు అందించాలి.
- నాణ్యమైన వస్తువులు పంపిణీ చెయ్యని టెండర్ దారుల టెండర్ రద్దు





**భద్రాచలం/మన ప్రజావాణి (జూన్ 06):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడపబడుతున్న ఆశ్రమ పాఠశాల, వసతి గృహాలు, పోస్ట్ మెట్రిక్ హాస్టల్, గురుకులాలు, ఈఎంఆర్ఎస్ పాఠశాలల్లో చదువుతున్న గిరిజన విద్యార్థిని విద్యార్థులకు చదువుతో పాటు ప్రభుత్వం ప్రవేశపెట్టిన కొత్త మెనూ ప్రకారము నాణ్యమైన భోజనంతో అన్ని సౌకర్యాలు కల్పించడం జరుగుతుందనీ ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి బి. రాహుల్ అన్నారు. శనివారం రోజు ఐటీడీఏ సమావేశం మందిరంలో ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాలు, పిఎంహెచ్ హాస్టల్స్ కలిపి 115 కు అలాగే 32 గురుకుల విద్యాలయాలలో తాజా కూరగాయలు, ఇతర రకాల పండ్లు, స్కిన్లెస్ చికెన్, మటన్ సరఫరా చేయుటకు, క్యాటరింగ్, స్వీపింగ్ శానిటేషన్ కొరకు కమిటీ సభ్యులు, సరకులు సరఫరా చేసే ఏజెన్సీ దారుల సమక్షంలో టెండర్ బాక్స్ తెరిచి టెండర్ ప్రక్రియ ప్రారంభించడం జరిగిందని అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాలోని ఆశ్రమ పాఠశాలలకు, వసతి గృహాలకు, పిఎంహెచ్ హాస్టల్స్, గురుకుల విద్యాలయాలు, ఈఎంఆర్ఎస్ పాఠశాలలకు తాజా కూరగాయలు, ఇతర రకాల పండ్లు, మటన్, స్కిన్లెస్ చికెన్ సరఫరా చేయడానికి ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ఏజెన్సీదారులు దాదాపు 278 మంది టెండర్లు దాఖలు చేశారని, టెండర్లలో చూపిన రేట్లు కాక అతి తక్కువ ధర కోడ్ చేసిన ఏజెన్సీలకు కూరగాయలు, స్కిన్ లెస్ చికెన్, ఇతర రకాల పండ్లు సరఫరా చేయడానికి, స్వీపింగ్ శానిటేషన్, క్యాటరింగ్ చేయుటకు కమిటీ సభ్యుల సమక్షంలో ఆమోదించిన అనంతరం టెండర్దారులకు పలు సూచనలు ఇస్తూ తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన మెనూ ప్రకారం తాజాగా ఉన్న కూరగాయలు, ఇతర రకాల పండ్లు, స్కిన్లెస్ చికెన్, మటన్ ఒకేసారి కాకుండా వారానికి మూడుసార్లు సరఫరా చేయాలని, వారానికి ఐదు రోజులు అరటి పండ్లు, రెండు రోజులు ఇతర రకాల పండ్లు తప్పనిసరిగా సరఫరా చేయాలని అన్నారు. ఈ సంవత్సరం ప్రతి ఇన్స్టిట్యూషన్ కు మినిస్టర్లు కాని, శాసనసభ్యులు కానీ, ఇతర ప్రముఖులు ఇన్స్టిట్యూషన్లో తనిఖీకి వెళ్ళినప్పుడు హెచ్ఎంల నుండి గాని, వార్డెన్ల నుండి గాని, ప్రిన్సిపాల్, విద్యార్థిని విద్యార్థుల నుండి గాని నాసిరకమైన సరుకులు సరఫరా అయినట్లు ఫిర్యాదులు మా దృష్టికి వస్తే శాఖా పరమైన చర్యలతో పాటు మూడు సంవత్సరాలపాటు ట్రైబల్ ఇన్స్టిట్యూషన్లలో ఎక్కడ టెండర్లు వేయకుండా బ్లాక్ చేయించడం జరుగుతుందని, అనుకోకుండా నేను ఆకస్మిక తనిఖీకి వెళ్ళినప్పుడు తాజా సరుకులు కాకుండా నాసిరకంగా ఉంటే వెంటనే సంబంధిత ఏజెన్సీ దారులకు అక్కడి కక్కడే బ్లాక్ చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని చందన, ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ మధుకర్, ఆర్సిఓ గురుకులం అరుణకుమారి, డిఎం జిసిసి సమ్మయ్య, ఏసిఎంఓ రమేష్, భద్రాచలం ఏటిడిఓ అశోక్ కుమార్, చంద్రమోహన్, సత్యవతి, భారతీదేవి, వివిధ కళాశాలల ప్రిన్సిపాల్, హెచ్ఎంలు సిబ్బంది నరేందర్, నారాయణ, రంగయ్య, శ్రీధర్, మణికుమార్, వీరభద్రం, పాండు, చంటి, ఏజెన్సీల యజమానులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సేవకుడు బీర్ల....

- ఘనంగా ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య జన్మదిన వేడుకలు
- పాల్గొన్న బోడుప్పల్ మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆసర్ల బీరప్ప




**మేడిపల్లి జూన్ 6(మన ప్రజావాణి)** నిరంతర ప్రజా సేవకుడు బీర్ల ఐయిలయ్య అని బోడుప్పల్ మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆసర్ల బీరప్ప అన్నారు. ఈ మేరకు శనివారం నాడు యాదగిరి గుట్టలో ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య జన్మదిన వేడుకలు పరస్కరించుకోని ఆయన నివాసంలో బోడుప్పల్ మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆసర్ల బీరప్ప ఆధ్వర్యంలో యూత్ కాంగ్రెస్ నాయకులు,పార్టీ శ్రేణులు, నాయకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున్న పాల్గొని పుష్పగుచ్ఛాలు అందిచి, శాలువాతో సన్మానించి,కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. జన్మదిన వేడుకల్లో ప్రజాప్రతినిధులు నియోజకవర్గం నాయకులు, అభిమానులు,కార్యకర్తలు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆలేరు నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో ఆదర్శవంతమైన అభివృద్ధిని సాధిస్తుందని ఆశాభావాన్ని వ్యక్తం చేస్తూ, భవిష్యత్తులో బీర్ల ఐయిలయ్య ఇలాగే ప్రజలకు సేవ చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో మంత్రి పదవి చేపట్టాలని ఆకాంక్షిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మరాటి మత్స్యగిరి,గవ్వల రవి కుమార్,రెడ్డి రాజుల క్రాంతి కుమార్, కంచర్ల ప్రశాంత్,కంచర్ల భాను,ఆసర్ల మిథున్,మంజిత్ తదితరులు పాల్గొన్నారు.

# దొంగ సెలవులు పెడితే.. బుక్కయిపోతారు...

- ఇక డిజిటల్ సర్వీస్ బుక్
- ప్రతి ఉద్యోగికి యూజర్ ఐడీ, పాస్ వర్డ్
- సెలవులు, లోన్లు, ఇంక్రిమెంట్లలో పారదర్శకత
- సంఘాల లీడర్లు. ట్రెజరీ ఆఫీసర్ల దందాలకు ఫుల్ స్టాప్
- రెండు మూడు నెలల్లో అమల్లోకి...

**హైదరాబాద్/మన ప్రజావాణి (జూన్ 06):** ఇంతకాలం ప్రభుత్వ ఉద్యోగుల సర్వీసు బుక్స్ నిర్వ హణలో జరుగుతోన్న అక్రమాలకు చెక్ పెట్టేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. అందుకోసం డిజిటల్ సర్వీసు బుక్ ను అమల్లోకి తెచ్చేందుకు కసరత్తును స్పీడప్ చేసింది. దీంతో ఎన్ని రోజులు సెలవులు తీసుకున్నారు ? ఎన్ని ఎర్నెడ్ లీవ్స్ ఉపయోగించుకున్నారు ? చైల్డ్ కేర్ లీవ్స్ ఉపయోగించుకున్నారా ? లేదా ? ప్రభుత్వం నుంచి తీసుకున్న కారు లోన్ వాయిదాలను చెల్లిస్తు న్నారా ? లేదా? అనే అంశాలపై పారదర్శకత వస్తుందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఇప్పటి నుంచి ఉద్యోగుల స్వల్పకాలిక, దీర్ఘకాలిక సెలవులు అన్ని ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకునే వెసులుబాటును ప్రభుత్వం కల్పిస్తున్నది.

**ట్రెజరీ ఆఫీసర్ల దందాకు చెక్**

ప్రస్తుతం ఉద్యోగుల సర్వీసు బుక్స్ ఫిజికల్ గా నిర్వ హిస్తున్నారు. ప్రతి ఉద్యోగి ఉద్యోగంలో చేరినప్పటి నుంచి రిటైర్ అయ్యే వరకు అతని సెలవులు, ఇంక్రిమెం ట్స్, స్పెషల్ ఇంక్రిమెంట్స్, ఎర్న్ డ్ లీవ్స్, సర్వీసులోని ఇతర అంశాలు సంబంధిత బుక్స్ లో ఎంటర్ చేస్తున్నా రు. ఈ బాధ్యతలను సంబంధిత శాఖ విభాగాధికారి, డ్రాయింగ్ ఆఫీసర్(ట్రెజరీ ఆఫీసరు) పర్యవేక్షణలో కొన సాగుతున్నాయి. దీనితో ఆ ఇద్దరు కుమ్మక్కై ఉద్యోగి నుంచి మామూళ్లు తీసుకుని, అతనికి అనుకూలంగా సర్వీసు బుక్ ను రాస్తున్నట్టు ఫిర్యాదులు ఉన్నాయి. ఉదాహరణకు ఏ అనే జూనియర్ లెక్చరర్ 2023-24 సంవత్సరంలో 20 రోజుల ఎర్నెడ్ లీవ్స్ ఉపయోగించుకు న్నారు. ఆ విషయాన్ని కాలేజీ ప్రిన్సిపాల్ జూనియర్ లెక్చరర్ సర్వీసు బుక్ లో ఎంటర్ చేయాలి. దాన్ని ట్రెజర్ ఆఫీసర్ కు సమాచారం ఇవ్వాలి. కానీ జూనియర్ లెక్చరర్ ఇచ్చే మామూళ్లు తీసుకుని ప్రిన్సిపాల్, ట్రెజరీ ఆఫీసరు కుమ్మక్కై సర్వీసు బుక్స్ లో ఎంటర్ చేయడం లేదు. ఇలా ఒక్కో నెల ట్రెజరీ ఆఫీసరు లక్షల్లో వసూళ్లు చేస్తున్నట్టు ఫిర్యాదులు ప్రభుత్వానికి అందినట్టు తెలిసింది. అన్ని శాఖల్లో ఇదే తరహాలో దందాలు జరుగుతున్నట్టు గుర్తించిన ప్రభుత్వం ఆన్ లైన్ సర్వీసు బుక్ ను అమల్లోకి తెచ్చేందుకు సిద్ధమైంది.

**అడిగినంత ముట్టచెప్తోన్న ఉద్యోగులు**

సర్వీసు బుక్స్ ను తమకు అనుకూలంగా రాసేందుకు తమ బాస్ లు, ట్రేజరీ ఆఫీసర్లు ఇంట్రస్ట్ చూపుతుండటంతో ఉద్యోగులు పెద్ద ఎత్తున డబ్బులు ముట్టచెప్తున్నారు. దీంతో ఉప యోగించుకున్న ఎర్నెడ్ లీవ్స్ ఉపయోగించుకోలేదని సర్వీసు బుక్ లో ఎంటర్ చేయడంతో రిటైర్డ్ సమయంలో ఆ సెలవులను సొమ్ము చేసుకుని వెసులుబాటు ఉంటుంది. కొన్ని జిల్లాల్లో ట్రేజరీ ఆఫీసర్ల సహకారంతో ఒక ఉద్యోగి రెండు మూడు సార్లు చైల్డ్ కేర్ లీవ్స్ ఉపయోగించు కుంటున్నట్టు ప్రభుత్వం గుర్తించినట్టు తెలిసింది. అలాగే కొన్ని జిల్లాల్లో ఉద్యోగులు విదేశీ పర్య టనకు వెళ్లేందుకు పెట్టిన దీర్ఘ కాలిక సెలవులను సైతం సర్వీసు బుక్స్ లో ఎంటర్ చేయలేదని ఫిర్యాదులు అందినట్టు సమాచారం. కొందరు సీనియర్ అధికారులు కార్లు కొనుక్కునేందుకు ప్రభుత్వం నుంచి తీసుకున్న వెహికల్ లోన్ లను ట్రెజరీ ఆఫీసర్ల సహకారంతో తిరిగి చెల్లించకుండానే రిటైర్డ్ అయినట్టు ఆరోఫణలు ఉన్నాయి.

**త్వరలోనే ఆన్ లైన్ లోకి...**

రెండు మూడు నెలల్లో ఆన్ లైన్ సర్వీసు బుక్ ను అమల్లోకి తెచ్చేందుకు ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన పనిచేస్తున్నది. ఇప్పటి వరకు సుమారు 85 శాతం మంది ఉద్యోగులు తమ సర్వీసు బుక్స్ ను ఆన్ లైన్ లో అప్ లోడ్ చేసినట్టు తెలిసింది. వాటన్నింటినీ స్క్రూటీనింగ్ చేసిన తరువాత ఒక్కో ఉద్యోగికి ప్రత్యేకంగా యూజర్ ఐడీ, పాస్ వర్డ్ ను జారీ చేయనున్నారు. అందుకోసం ఆర్థిక శాఖ ప్రత్యేకంగా ఓ ఐటీ విభాగాన్ని ఏర్పాటు చేసింది. ఆన్ లైన్ సర్వీసు బుక్ అమల్లోకి వచ్చిన తరవాత ప్రతి ఉద్యోగి సెలవుల కోసం ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలి. సెలవుల మంజూరు కూడా ఆన్ లైన్ లోనే సంబంధిత విభాగానికి చెందిన అధికారి అనుమతించాల్సి ఉంటుంది. అలాగే అతనికి సంబంధించిన ప్రమోషన్లు, ఇంక్రిమెంట్స్ తోపాటు ఇతర అంశాలు అన్ని కూడా ఆన్ లైన్ లోనే అందుబాటులో ఉంటాయి.

# మంత్రి దామోదర్ రాజనర్సింహా బంధువు భూ కబ్జా ఘటనపై సీపీఎం పర్యటన

- అధికార అండతో భూకబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్
- సింగూర్ బ్యాక్ వాటర్ కొరివికుంట భూములపై సమగ్ర విచారణ జరపాలి
- కొండనుతవ్వి ఎలుకను పట్టినట్లు అధికారుల తీరు
- సీపీఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు



**ప్రజావాణి, అందోలు ప్రతినిధిం:**సంగారెడ్డి జిల్లా వట్టిపల్లి మండలం ఖాదిరాబాద్ గ్రామ పరిధిలో అధికారుల అండతో ప్రభుత్వ భూమిని కబ్జా చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, సింగూర్ ప్రాజెక్టు బ్యాక్ వాటర్ కోరివికుంట భూములపై సమగ్ర విచారణ చేపట్టాలని సీపీఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు డిమాండ్ చేశారు. శనివారం సిపిఎం ఆధ్వర్యంలో వట్ పల్లి మండలం ఖాదిరాబాద్ గ్రామంలో ఆయన పర్యటన చేయటం జరిగింది. ఈ సందర్భంగా గొల్లపల్లి జయరాజు మాట్లాడుతూ ఖాదిరాబాద్ కొరివి కుంట భూ కబ్జాకు పాల్పడిన వారిపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. ఖాదిరాబాద్ గ్రామంలో సింగూర్ బ్యాక్ వాటర్‌లో కొరివి కుంట భూముల కబ్జా పై సమగ్ర విచారణ చేయాలని డిమాడ్ చేశారు. రాష్ట్ర మంత్రి దామోదర్ రాజనర్సింహ బంధువు కొరివి కుంటతో పాటు చుట్టూ వందల ఎకరాల భూ కబ్జాకు పాల్పడుతున్న అధికారులు నామ మాత్రపు చర్యలు తీసుకోవటం ఏమిటని ఆయన ప్రశ్నించారు. రెవిన్యూ, ఇరిగేషన్ అధికారులు కొండనుతవ్వి ఎలుకను పట్టినట్లు ఉందని చమత్కరించారు. వందల ఎకరాల భూములు కబ్జాకు ప్రయత్నం చేసిన ఎలాంటి చర్యలు తీసుకోవటం ఇంతవరకు సమంజసమని ఆరోపించారు. భూ కబ్జాలకు పాల్పడిన వారిపై తక్షణమే క్రిమినల్ కేసులు నమోదు చేయాలన్నారు. ఫార్మ్ హౌస్ కు పరిమితం అయినా అధికారులపై చర్యలు తీసుకోవాలన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం అందోల్ ఏరియా కార్యదర్శి విద్యా సాగర్,జిల్లా కమిటీ సభ్యులు కృష్ణ, నాయకులు మల్లారెడ్డి,విట్టల్,రమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఆదివారం, జూన్ 07, 2026
మన ప్రజావాణి తెలుగు డైలీ


# పెద్దికి ఊహించని విజయం

## దర్శక,నిర్మాతల ఆనందం




'మేం నమ్మిన విషయాన్ని ప్రేక్షకులు నిజం చేశారు. స్ఫూర్తిదాయకమైన 'పెద్ది' సినిమాని తమ పిల్లలతో కలిసి కుటుంబాలు ఆస్వాదిస్తున్నాయి. రానున్న పది రోజుల్లో 'పెద్ది' మరింత పెద్ద విజయంగా నిలుస్తుంది' అన్నారు బుచ్చిబాబు సానా. ఆయన దర్శకత్వంలో... రామ్‌చరణ్ కథానాయకుడిగా తెరకెక్కిన చిత్రం 'పెద్ది'. వృద్ధి సినిమాస్ పతాకంపై వెంకట సతీశ్ కిలారు నిర్మించారు. మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సంస్థలు సమర్పించాయి. ఇటీవలే ప్రేక్షకుల ముందుకొచ్చిన ఈ సినిమా విజయవంతంగా ప్రదర్శితమవుతోంది. ఈ సందర్భంగా బాక్సాఫీస్ ఛాంపియన్ పేరుతో శుక్రవారం విలేకర్ల సమావేశం నిర్వహించింది చిత్రబృందం. దర్శకుడు మాట్లాడుతూ 'చాలా పెద్ద విజయం ఇది. ముందస్తు ప్రదర్శనల నుంచే నా ఫోన్ ఆగకుండా మోగుతోంది. నా తొలి చిత్రం 'ఉప్పెన' కంటే పది రెట్లు మించిన స్పందన వచ్చింది. సినిమా చూసినవాళ్లంతా ఎంతో స్ఫూర్తి పొందామని చెబుతున్నారు. రామ్‌చరణ్ పడిన కష్టాన్ని అందరూ గుర్తించారు. ఆయన లేకపోతే ఈ సినిమా లేదు' అన్నారు. నిర్మాత మాట్లాడుతూ 'ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రేక్షకుల ఆదరణతో అద్భుతంగా దూసుకుపోతోంది 'పెద్ది' చిత్రం. తొలి రోజే రూ.135 కోట్లకుపైగా వసూళ్లు సాధించింది. రామ్‌చరణ్ కెరీర్‌లోనే అత్యుత్తమైన సినిమాగా నిలుస్తూ, రికార్డ్ స్థాయిలో వసూళ్లు సాధిస్తోంది. నిర్మాత రవిశంకర్ యలమంచిలి మాట్లాడుతూ 'తెలుగులో ఇప్పటివరకూ చూడని ఓ కొత్త రకమైన క్రీడా నేపథ్యంలోని సినిమా ఇది. పిల్లలకు ఎంతగానో ఉపయోగపడే చిత్రం. అందుకే ఇంటిల్లిపాదీ వెళ్లి చూడాలని కోరుతున్నాం. దర్శకుడు బుచ్చిబాబు రాసిన కథ, అద్భుతమైన రామ్‌చరణ్ నటన కారణంగా ఈ సినిమా రికార్డు స్థాయిలో వసూళ్లు సాధిస్తోంది' అన్నారు.



# కాక్‌టెయిల్-2 లో నటించడానికి భయపడ్డా: రష్మిక

కొద్ది రోజుల్లో 'కాక్‌టెయిల్ 2'తో ప్రేక్షకుల్ని అలరించడానికి ముస్తాబవుతోంది అందాల తార రష్మిక. ఆమె, షాహిద్ కపూర్, కృతి సనన్ ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రమిది. ఇటీవలే విడుదలైన ట్రైలర్‌కు ప్రేక్షకుల నుంచి మంచి స్పందన వచ్చింది. ఇందులో దియా పాత్రలో కనిపించనుంది రష్మిక. ఈ నేపథ్యంలోనే ఓ కార్యక్రమంలో పాల్గొన్న రష్మిక.. ఈ సినిమా గురించి మాట్లాడుతూ.. 'ఈ ప్రాజెక్టులో నటించడం గురించి నేను అంత సులభంగా నిర్ణయం తీసుకోలేదు. ముఖ్యంగా ఇందులో నటించడానికి నిజంగా భయపడ్డాను. ఎందుకంటే ఇప్పటి వరకు నేను భాగమైన చిత్రాల్లో ఇంత మోడ్రన్‌గా కనిపించలేదు. అందుకే ప్రారంభంలో ఈ చిత్రంలో నటించడం గురించి నేను తీసుకున్న నిర్ణయం సరైందా? కాదా? అనే సందేహం ఉండేది. కానీ అదే సమయంలో ఇంతకు ముందెప్పుడూ ఇలాంటి పాత్రలో చేయలేదు కాబట్టి.. ఇందులో నటించాను' అని చెప్పింది.

# ఫ్యాన్‌కు కుకీస్ పంపిన జూనియర్ ఎన్టీఆర్!






గ్లోబల్ స్టార్ జూనియర్ ఎన్టీఆర్ కేవలం వెండితెరపైనే కాదు, వంటింట్లో కూడా తన ప్రతిభను చాటుకుంటున్నాడు. ఆయన వండే బిర్యానీ, నాటు కోడి కూర గురించి ఇప్పటికే ఇండస్ట్రీలో పెద్ద టాక్ ఉంది. అయితే, తాజాగా తారక్ తన కుకింగ్ స్కిల్స్‌ను మరో లెవల్‌కు తీసుకెళ్లి.. మొదటిసారి కుకీస్ బేక్ చేసి అందరినీ ఆశ్చర్యపరిచాడు.ఎన్టీఆర్ తాను స్వయంగా చేసిన కుకీస్ ఫొటోను సోషల్ మీడియాలో షేర్ చేయగా, అది చూసిన సాయి తేజ అనే అభిమాని సరదాగా ఇలా కామెంట్ చేశాడు. "అన్నా, మా ఇంట్లో ఇద్దరు పిల్లలు ఉన్నారు. మాకు కూడా రెండు కుకీస్ పంపిస్తావా?" అని అడిగాడు. దీనికి తారక్ ఏమాత్రం ఆలస్యం చేయకుండా, 'కింగ్' సినిమాలోని బ్రహ్మానందం పాపులర్ మీమ్ డైలాగ్‌తో రిప్లై ఇచ్చాడు. "అడ్రస్ పెట్టు.. ఫాస్ట్ గా అడ్రస్ పెట్టు" అని సమాధానమిచ్చాడు. ఎన్టీఆర్ నుండి ఊహించని రిప్లై రావడంతో ఆ అభిమాని షాక్ అయ్యాడు. "అన్నా.. నీ రిప్లై చూసి నా చేతులు, కాళ్లు వణుకుతున్నాయి, కళ్లలో నీళ్లు ఆగడం లేదు. నా జీవితంలో ఇది మర్చిపోలేని క్షణం" అంటూ ఎమోషనల్ అయ్యాడు. అయితే, తారక్ కేవలం రిప్లైతోనే ఆగిపోకుండా, అన్న మాట ప్రకారం ఆ అభిమాని ఇంటికి నిజంగానే కుకీస్ పంపించి తన మనసును చాటుకున్నాడు.ఇక మరో నెటిజన్.. "బిర్యానీ, చికెన్ వండే టైగర్ ఇప్పుడు కుకీస్ కూడా చేస్తున్నారా?" అని జోక్ చేయగా... దానికి కూడా తారక్ అంతే ఫన్నీగా మరో బ్రహ్మానందం మీమ్ డైలాగ్ "మారాయ్.. అన్నీ మారాయ్!" అంటూ రిప్లై ఇచ్చారు. అభిమానులతో ఎన్టీఆర్ చేస్తున్న ఈ సరదా సంభాషణలు ప్రస్తుతం సోషల్ మీడియాలో విపరీతంగా ట్రెండ్ అవుతున్నాయి.

# విమర్శలు కూడా సృజనాత్మకతగానే చూడాలి

సినిమా అంటేనే కేవలం కల్పిత కథ అని.. అందులోని తప్పొప్పులు నిర్ణయించుకునే పూర్తి విచక్షణ మనపైనే ఉంటుందని నటి అనసూయ భరద్వాజ్ అన్నారు. సమాజంలో జరిగే విషయాలకు సినిమాలతో ముడిపెట్టొద్దని అన్నారు. చిత్రరంగంపై బాధ్యత, సృజనాత్మక స్వేచ్ఛ గురించి ఆమె సుదీర్ఘ పోస్ట్ పెట్టారు. 'ఒకప్పటి కథలలో నైతికత కనిపించేది. హీరో పాత్రలు స్ఫూర్తిదాయకంగా ఉండేవి. విలన్ పాత్రలు మనం అనుకరించకూడదు అనిపించేలా ఉండేవి. ఈ రోజుల్లో తెరకెక్కే కథల్లో ఈ స్పష్టత లోపిస్తోంది. పాత్రను గొప్పగా చూపించడం కోసం దర్శకులు ఈ గందరగోళాన్ని సృష్టిస్తున్నారు. ఒక కథను తెరకెక్కిస్తు న్నామంటే.. దాని ప్రభావం ఎలా ఉంటుందనే దానిలో టెక్నికల్ టీమ్ నుంచి దర్శక నిర్మాతలు, నటీనటులు, చివరకు ప్రేక్షకులు కూడా కీలక పాత్రధారులే. అందుకే సినిమా ఎప్పుడూ బాధ్యతాయుతంగా ఉండాలి. సృజనాత్మకత విషయంలో వచ్చిన భేదాభిప్రాయాల వల్ల నేను కొన్ని షోల నుంచి వైదొలిగిన సందర్భాలూ ఉన్నాయి. దానివల్ల నా ప్రతిభకు తగిన అవకాశాలు రావడంలో ఇబ్బందులూ ఎదుర్కొన్నా. అంత కష్టంలోనూ నా సిద్ధాంతాల కోసమే నిలబడ్డాను అని అనసూయ చెప్పారు. సృజనాత్మక స్వేచ్ఛ అనేది చాలా అవసరం. అదే సమయంలో సామాజిక స్పృహ ఉండటం కూడా అంతే ముఖ్యం. సినిమాలు సమాజాన్ని మంచి మార్గంలో ముందుకు నడిపించాలని ఆశించకూడదు. అలాగని సమాజంపై ఎలాంటి ప్రభావం చూపవని కూడా అనుకోకూడదు. సమాజంలో జరిగే ప్రతి విషయానికి సినిమాను నిందించలేం. సోషల్ మీడియాలో చాలామంది ముందుకువచ్చి ఇలాంటి విషయాలపై చర్చలు పెట్టడం, కథల్లో పాత్రలను చూపించే విధానాలను ప్రశ్నించడం, విమర్శనాత్మకంగా ఆలోచించడాన్ని చూస్తుంటే నాకు నిజంగా సంతోషంగా ఉంది. అవసరమైనప్పుడు తప్పులను ప్రశ్నించడం అంటే సృజనాత్మకతపై దాడి చేయడం కాదు, అది సమాజంలో అవగాహన పెంచడం మాత్రమే' అని అనసూయ వివరించారు.



# 80 కేజీల డెడ్‌లిఫ్ట్ ఎత్తడంతో గాయమైంది...

## ఆ సమయంలో మంచానికే పరిమితమయ్యాను: రకుల్ ప్రీత్ సింగ్



ప్రముఖ నటి రకుల్ ప్రీత్ సింగ్ తాను గతంలో ఎదుర్కొన్న తీవ్రమైన ఆరోగ్య సమస్య గురించి తాజాగా స్పందించారు. జిమ్‌లో శిక్షణ పొందుతున్న సమయంలో 80 కిలోల డెడ్‌లిఫ్ట్‌ను ఎటువంటి సేఫ్టీ బెల్ట్ లేకుండా ప్రయత్నించడం వల్ల స్లిప్ డిస్క్ బారినపడ్డానని, ఆ గాయం కారణంగా సుమారు 40 రోజుల పాటు మంచానికే పరిమితం కావాల్సి వచ్చిందని ఆమె తెలిపారు.
నేహా ధూపియా, అంగద్ బేడీలు నిర్వహిస్తున్న 'డబుల్ డేట్' టాక్ షోలో తన భర్త జాకీ భగ్నానీతో కలిసి పాల్గొన్న రకుల్, ఆనాటి చేదు అనుభవాన్ని గుర్తు చేసుకున్నారు. "మీ ట్రైనర్‌లు ఏం చెప్పినా సరే, డెడ్‌లిఫ్ట్ చేయడం అనేది అత్యంత ప్రమాదకరమైన వ్యాయామం. అది కేవలం ఒక ఇగో లిఫ్ట్ మాత్రమే. ఆనాడు నేను చేసిన చిన్న పొరపాటు స్లిప్ డిస్క్‌కు దారితీసింది" అని ఆమె పేర్కొన్నారు. ఆ గాయం కారణంగా కనీసం కదలలేని స్థితికి చేరుకున్నానని, నరాల సంబంధిత సమస్యలు కూడా తలెత్తాయని ఆమె వివరించారు.ఎంతో చురుకుగా ఉండే తాను, రోజువారీ పనుల కోసం కూడా ఇతరులపై ఆధారపడాల్సి రావడం తనను మానసిక వేదనకు గురిచేసిందని రకుల్ తెలిపారు. "ఇది కేవలం శారీరక గాయమే కాదు, నన్ను మానసికంగానూ ఎంతో కృంగదీసింది" అని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. అయితే, ఆ క్లిష్ట పరిస్థితుల్లో తన భర్త జాకీ భగ్నానీ తనకు అండగా నిలిచి ఎంతో ధైర్యాన్ని అందించారని ఆమె పేర్కొన్నారు.2024 ఫిబ్రవరిలో గోవా వేదికగా వివాహం చేసుకున్న ఈ జంట, తమ వైవాహిక బంధానికి సంబంధించిన పలు ఆసక్తికర విషయాలను ఈ షోలో పంచుకున్నారు.




# జూలై నుంచి కల్కి-2 రెగ్యులర్ షూటింగ్

ప్రపంచవ్యాప్తంగా బాక్సాఫీస్ రికార్డులను తిరగరాసిన 'కల్కి 2898 ఏడీ' చిత్రానికి సీక్వెల్‌గా రాబోతున్న 'కల్కి 2' అప్‌డేట్ గురించి నాగ్ అశ్విన్ క్లారిటీ ఇచ్చారు. సినిమా పనుల గురించి వివరణ చేస్తూ.. కల్కి 2 షూటింగ్ ఇప్పటికే ప్రారంభమైంది. వచ్చే జూలై నుండి కంటిన్యూగా షూటింగ్ ప్లాన్ చేశాం. చాలా శరవేగంగా షూటింగ్ పూర్తి చేసేలా అన్ని సన్నాహాలు జరుగుతున్నాయని నాగ్ అశ్విన్ వెల్లడించారు. ఈ అప్‌డేట్‌తో ప్రభాస్ అభిమానుల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి.

# రామ్ సినిమాకు జాతీయ అవార్డు గ్రహీత..

## విజువల్స్‌పై భారీ అంచనాలు



ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని దర్శకుడిగా మారి రూపొందిస్తున్న తొలి చిత్రం #RAPO23కి సంబంధించి ఓ ఆసక్తికరమైన అప్‌డేట్ వెలువడింది. ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టులో జాతీయ అవార్డు గ్రహీత, ప్రముఖ సినిమాటోగ్రాఫర్ తిరునవుక్కరసు (తిరు) భాగమయ్యారు. ఆయన చేరికతో సినిమా సాంకేతిక బృందం మరింత బలోపేతమైంది.తన పుట్టినరోజు సందర్భంగా మే 15న రామ్ ఈ చిత్రాన్ని అధికారికంగా ప్రకటించి అందరినీ ఆశ్చర్యపరిచిన విషయం తెలిసిందే. ఈ చిత్రానికి ఆయనే కథ, దర్శకత్వం అందిస్తూ, 'వీర' అనే ముఖ్య పాత్రలో నటిస్తున్నారు. ఇది ఒక సైకలాజికల్ యాక్షన్ థ్రిల్లర్ అని చిత్ర వర్గాలు చెబుతున్నాయి. రామ్ సోదరుడు కృష్ణ పోతినేని 'రాపో సినిమాటిక్స్' అనే కొత్త బ్యానర్‌పై ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.ప్రస్తుతం శరవేగంగా ప్రీ-ప్రొడక్షన్ పనులు జరుపుకుంటున్న ఈ చిత్రానికి తిరు కెమెరామెన్‌గా వ్యవహరించనుండటంతో అంచనాలు పెరిగాయి. '24', 'జనతా గ్యారేజ్', 'భరత్ అనే నేను', 'పేట' వంటి బ్లాక్‌బస్టర్ చిత్రాలకు అద్భుతమైన విజువల్స్ అందించిన తిరు, రామ్ తొలి దర్శకత్వ చిత్రానికి ఎలాంటి దృశ్యమాన అనుభూతినిస్తారోనని ఇండస్ట్రీలో ఆసక్తి నెలకొంది.
గతంలో 'ఆంధ్రా కింగ్ తాలుకా' (2025) చిత్రానికి గీత రచయితగా పనిచేసిన రామ్, ఇప్పుడు ఏకంగా రైటర్, డైరెక్టర్, హీరోగా బహుముఖ బాధ్యతలు చేపట్టడం విశేషం. తిరు చేరికతో #RAPO23 విజువల్స్ అత్యున్నత స్థాయిలో ఉంటాయని సోషల్ మీడియాలో చర్చ జరుగుతోంది. త్వరలోనే ఈ సినిమా చిత్రీకరణ ప్రారంభం కానుండగా, ఇతర నటీనటులు, సాంకేతిక నిపుణుల వివరాలు వెల్లడికావాల్సి ఉంది.

Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com